ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 336 పేజీలు: 14 వెల: 6.50

ఎంఎస్‌ఎంఇ రంగానికి వెన్నెముక ఒఎన్‌డిసి: పిఎం

బీహార్, కేరళ గవర్నర్ల బాధ్యతల స్వీకారం

5లో

# జోరుగా అమరావతి నిర్మాణం

## రూ. 2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం

ఎస్ఐపిబి ఆమోదించిన రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులు, 2,63,411 మందికి ఉద్యోగాల కల్పన అంశాలకు గ్రీన్ సిగ్నల్

సిఆర్‌డిఎ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులను ఆమోదించిన కేబినెట్

మునిసిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు పచ్చజెండా

రైతులకు కేంద్రం ఇస్తున్న రూ. 10 వేలకు మరో 10 వేలు ఇవ్వాలని నిర్ణయం


గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు, పాల్గొన్న మంత్రులు

**విజయవాడ.జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పరంగా తీసుకునే ప్రతి నిర్ణయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ విషయంలో మంత్రి తమ శాఖల యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు నెలల వ్యవధిలో మనం కీలక అడుగులు వేస్తున్నామన్నారు. అమరావతి నిర్మాణ పనుల జోరు పెంచామన్నారు. ఈ విషయంలో ఎక్కడా అడ్డంకులు లేకుండా మనం స్పందించాలన్నారు. కేబినెట్ సమావేశం గురువారం ఎపి సచివాలయం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 14 అజెండా అంశాలపై ఎపి కేబినెట్ సమావేశమవగా.. సుదీర్ఘంగా చర్చల అనంతరం వీటికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
ఎపి రాజధాని అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఇఎస్ఐ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు పెంపు ప్రతిపాదనకు కేబినెట్ అనుమతినిచ్చింది. అలాగే పిఠాపురం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి >>2


ప్రపంచ చెస్ విజేత గుకేష్


ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్



దీప్తి జీవాంజి



జ్యోతి ఎర్రాజీ

# మనుబాకర్ సహా నలుగురికి ఖేల్‌రత్న

## ఇద్దరు తెలుగు అథ్లెట్లు దీప్తి జీవాంజి, జ్యోతి యర్రాజీ సహా 32 మందికి అర్జున అవార్డులు

ఐదుగురికి ద్రోణాచార్య

అత్యున్నత క్రీడా పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ:** భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డులకు మనుభాకర్‌తో సహా మొత్తం 4గురిని ఎంపిక చేసింది. వీటితోపాటు, అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులను వెల్లడించింది. షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేత గుకేష్, హాకీ క్రీడాకారుడు హర్మన్ ప్రీత్ సింగ్, పారా ఒలింపిక్స్ స్వర్ణ పతకం విజేత ప్రవీణ్ కుమార్‌కు ఖేల్‌రత్న అవార్డులు వరించాయి. అలాగే ఈ ఏడాది అర్జున అవార్డులు కూడా కేంద్రం ప్రకటించింది. వీరిలో 17 మంది పారా అథ్లెట్లు సహా, 32 మందికి అర్జున అవార్డులకు ఎంపికయ్యారు. అర్జున అవార్డు >>2

# మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టుల భర్తీ

## వచ్చే విద్యా సంవత్సరానికల్లా ప్రక్రియ పూర్తి: సమాచార మంత్రి పార్థసారథి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరానికల్లా మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.. గత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధ్వంస విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతో ఘోరంగా మారింది ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి దాదాపు రూ.40 వేలకోట్ల మేర పెండింగ్ బిల్లులు మరియు ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి ఈ ఆరు మాసాలకాలంలో వీటన్నింటినీ చెల్లించుకుంటూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నది. ఫించన్లను పెంచుతూ ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేయడం జరిగింది సామాజిక భద్రతా ఫించనును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచడం జరిగింది. వికలాంగుల ఫించన్లను కూడా పెంచడం జరిగింది కొన్ని లక్షల పేదవారి కడుపును మూడు పూట్లా నింపే విధంగా అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు చేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించడం



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పార్థసారధి

జరిగింది కేంద్రం ఎప్పుడైతే రైతు భరోసాను విడుదల చేస్తుందో అప్పుడే రాష్ట్ర ప్రభుత్వ కూడా తన వాటాను రైతు భరోసా పథకం క్రింద ఇవ్వడం జరుగుతుంది. మత్స్యకారులకు గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు మాత్రమే ఇవ్వడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.20 వేలను ఏప్రిల్ మాసంలో మత్స్యకారులకు అందజేయాల నిర్ణయం తీసుకోవడం జరిగింది. మెగా డిఎస్సీ ద్వారా 16,500 పోస్టులను ప్రకటించడం జరిగింది.
వచ్చే విద్యా సంవత్సరానికల్లా ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేయనున్నాము ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన దిగ్విజయానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 8 వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ జిల్లాలో ప్రర్యటించనున్న నేపథ్యంలో ఆ పర్యటనను విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.
కూటమి పార్టీల సమన్వయంతో ఒక పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేసి జన సమీకరణతో పాటు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించడం జరిగింది ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్‌లో ప్రధాన మంత్రి బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుంది సంపత్ వినాయక దేవాలయం నుండి మీటింగ్ జరిగే ఎయు వేదికవరకూ రోడ్‌షో నిర్వహించడం జరుగుతుంది పూడిమడకలో >>2

# విశాఖ, విజయవాడలో డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో: సిఎం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్‌లు ఆమోదించారన్నారు. ఈ ప్రాజెక్టులకు నిధులఅంశంపై గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సమావేశంలో మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానంలేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలోకూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోకూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా...లేకపోతే 2017 >>2

# రూ. 185 లక్షల కోట్లకు పెరిగిన భారత్ రుణం

## జిడిపిలో 58.2%కి చేరిన భారం

**న్యూఢిల్లీ, జనవరి 2:** భారత్ రుణభారం పరిమితులు దాటిపోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 185 లక్షలకోట్ల రూపాయలమేర భారత్ రుణభారం ఉన్నట్లు అంచనాలున్నాయి. 2024 మార్చి నాటికి ప్రభుత్వరుణం 171.78 లక్షలకోట్లు ఉండగా జిడిపిలో 58.2శాతానికి చేరింది. అదే ఈ ఏడాది మార్చి మాసాంతానికి ఈరుణం 185.27 లక్షలకోట్లకుచేరుతుందన్న అంచనాలున్నాయి. ప్రభుత్వ రుణం అంటే బాహ్యరుణపరపతి, ప్రభుత్వ ఖాతా, ఇతర రుణాలు, విదేశీ రుణపరపతి ద్వారా చేకూరిన మొత్తం,నగదు నిల్వలు వంటివి కూడా ఈ పరిధిలోకి వస్తాయి. అయితే ప్రభుత్వం తీసుకున్న రుణాన్ని రీఫైనాన్సింగ్ తిరిగి చెల్లించుకునే వెసులుబాటు ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదికప్రకారంచూస్తే భారత స్థూల దేశీయోత్పత్తి ప్రస్తుత ధరవరల ప్రకారంచూస్తే 3.57 లక్షలకోట్ల డాలర్లుగాఉంది. కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి చట్టసభలోనే ఈ >>2

# ఎస్సీ ఉపకులాల వివరాలివ్వండి

## -రాజీవ్ రంజన్ మిశ్రా

**కర్నూలు, జనవరి 2, ప్రభాతవార్త :** షెడ్యూల్ కులాల్లోని ఉప కులాల వారీగా ఆయా శాఖల వారీగా సమగ్రమైన వివరాలను ఇవ్వాలని ఏక సభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో షెడ్యూల్ కులాల్లోని ఉప వర్గీకరణ అంశానికి సంబంధించి ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా తొలుత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.. అనంతరం ఈ అంశంపై వ్యక్తులు, వివిధ సంస్థల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఆగస్ట్ 1, 2024న వెలువరించిన సుప్రీంకోర్టు ఉత్తర్వుల ననుసరించి, ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై విచారణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషనన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని పూర్వపు జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు ఈఅంశంపై వ్యక్తులు, సంస్థల నుండి వినతి పత్రాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. ఉప కులాల వారీగా ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా సమగ్రమైన వివరాలను సేకరించి వాటి ఆధారంగా ఏక సభ్య కమిషన్ సిఫార్సులను చేయడం జరుగుతుందని రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. ఉప కులాల వారీగా కీలకమైన రంగలైన ఉపాధి, విద్యకు సంబంధించిన ప్రాతినిధ్యంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య అంశాలకు సంబంధించిన వివరాలను అన్ని ప్రభుత్వ శాఖలు సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ప్రొఫార్మా ఇవ్వడం జరిగిందని తెలిపారు.. డేటాలో కచ్చితత్వం ఉండాలని, ఎలాంటి పొరపాట్లు ఉండకూడదని ఆయనస్పష్టం చేశారు.. చాలా జాగ్రత్తతో వివరాలను >>2



గురువారం విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# మాతృభాషతోనే సృజనాత్మకత

## నాకు ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే

## విజయవాడ పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, జనవరి2, ప్రభాతవార్తప్రతినిధి:** తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పారు.. విజయవాడ ఇందిరాగాంధీ మైదానంలో పుస్తక మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. పుస్తక మహోత్సవాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభించారు. విజయవాడ పుస్తక మహోత్సవ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెరుకూరి రామోజీరావు సాహిత్య వేదికపై ఏర్పాటుచేసిన సభలో పవన్ మాట్లాడారు. పుస్తకం ఇవ్వాలంటే తన >>2

# రిజర్వాయర్లలో 75% నీటినిల్వలు: సిఎం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షపాతం వలన వచ్చిన నీటిని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారుల కృషి వలన 85 శాతం రిజర్వాయర్లు నిండాయని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపి కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో పలు కీలకఅంశాలపై సిఎం చర్చించారు. ఇందులో భాగంగా జలవనరుల శాఖపై సిఎం సమీక్ష జరిపారు. రిజర్వాయర్లలో 75% నీటి నిల్వలు ఇంకా ఉన్నాయని తెలిపారు. మంత్రి, అధికారులు దృష్టి పెడితే ఫలితాలు బాగుంటాయని అనేదానికి ఇదే ఉదాహరణ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 85 శాతం రిజర్వాయర్లు నింపామని సిఎం అన్నారు. అలాగే రాష్ట్రంలో డిఎస్సీ పోస్టుల భర్తీ.. వచ్చే విద్యాసంవత్సరంలోపు పూర్తి చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు తగినఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో మాట్లాడి కొత్త విద్యాసంవత్సరం ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ చెల్లింపులు చేయాలన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఇప్పటికే అమల్లోకి తెచ్చిన ఫించన్ పెంపు, దీపం పథకం వంటి వాటిపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు.



# వెంకన్నకు ప్రతినెలా 100 కోట్లు పైనే

## గతేడాది రికార్డుస్థాయి హుండీ ఆదాయం రూ.1,365 కోట్లు

**తిరుమల, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిచెందినట్లే కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా రికార్డు సృష్టిస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఏటా ఏటా వడ్డీకాసులవాని హుండీ ఆదాయం రెట్టింపవుతోంది. ప్రతినెలా 120-130 కోట్ల రూపాయలు మధ్య హుండీ ఆదాయంతో 2024జనవరి నెలనుండి 2024 డిసెంబర్‌నెల వరకు వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి అత్యధిక సంపన్నవంతమైన దేవుడేనని రుజువుచేస్తున్నాడు. దేవదేవుని దర్శనానికి వస్తున్న శ్రీవారి భక్తులు తమ కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయమే 1,365కోట్ల రూపాయలు పైమాటగానే నమోదైంది.తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌కూడా 2024-25కి 5,142కోట్ల రూపాయలు అంచనా కాగా ఇందులో హుండీ ఆదాయమే 1,611కోట్లు రూపాయలుగా అంచనా వేశారు. ఇప్పుడు గత ఏడాది జనవరి నుండి డిసెంబర్ నెల వరకు 2.55కోట్లమంది భక్తులు ఏడుకొండలస్వామిని దర్శించుకోగా హుండీ ఆదాయం అదేస్థాయిలో భారీగా రికార్డయ్యింది. సగటున ఒక్కోనెలలో హుండీ ఆదాయం 125 కోట్లురూపాయలు కూడా నమోదైంది. ఒక్కోరోజు 4.60కోట్ల రూపాయలు కూడా హుండీకి ఆదాయం వచ్చింది. గత ఏడాది జులైలో 125కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. 2021వ సంవత్సరంనుండి ప్రతినెలా వందకోట్ల రూపాయలుపైగానే కానుకల రూపంలో హుండీకి చేరుతుండటం ప్రత్యేకత.
సామాన్యుడి నుండి సంపన్నులు(లక్షలు,కోట్లు ఆదాయం గడించే)వరకు దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా ప్రతిరోజూ 80వేలమంది వరకు దర్శించుకొంటున్నారు. ప్రతి నెలలో సరాసరి 22లక్షలమంది వరకు భక్తులు దర్శనాలు చేసుకుంటున్నట్లు గణాంకాలు తెలుస్తున్నాయి.నెలనెలా ,ప్రతి ఏటా తిరుమలేశుని దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది.ప్రతిరోజూ తమతమ మొక్కుబడుల్లో భాగంగా తిరుమలకు చేరుకొంటున్న భక్తులు తమ కష్టాలు తీరాయని, ఆపదలు తొలగిపోయాయని కానుకల రూపంలో హుండీకి నగదు, బంగారు ఆభరణాలు, నిలువుదోపిడీలు సమర్పించుకోవడం ఆనవాయితీ. గత మూడేళ్లనుండి ఆదాయం రూపంలో టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం >>2

3-1pg2exHMNWJQE.qxd:3-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1





కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్రపతి ముర్ముకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# మాతృభాషతోనే సృజనాత్మకత

>> సంపద ఇచ్చినంత మదనపడతానని పవన్ కల్యాణ్ అన్నారు. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని వ్యాఖ్యానించారు. మా అమ్మ, నాన్న వల్ల పుస్తక పఠనం అలవాటు అయ్యిందని గుర్తుచేశారు. పుస్తక ప్రదర్శనకు మున్సిపల్ స్టేడియం ఇవ్వడం లేదని తనకు చెప్పారన్నారు. వెంటనే మంత్రి నారాయణ, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లానని చెప్పారు. పుస్తకాలు మన మైండ్‌కు శిక్షణ ఇస్తాయని.. అందుకే స్టేడియంలో శారీరక ధారుఢ్య తరహాలో.. మెదడు ధారుఢ్యం కోసం స్టేడియం ఇవ్వాలని చెప్పానని అన్నారు. మన తెలుగు భాష ఎన్నో ప్రేరణలు కలిగిస్తుంది. నా లాంటివాళ్లు ప్రాచుర్యం కలిగి ఉండవచ్చు, కానీ జ్ఞానం ఉన్న వాళ్లు ఎక్కువుగా మాట్లాడరు. నాలాంటివాళ్లు అలాంటి జ్ఞానుల గురించి చెప్పాలి. పాపులారిటీ ఉన్న వారంతా మేధావులు కాదు..నాతో సహా. ఒకకథ, స్క్రీన్ ప్లే, ఒక స్పీచ్ రాయాలంటే ఎంతో వేదన పడాలి. నేను తెలుగును సరిగ్గా నేర్చుకోనందుకు చాలా బాధ పడుతున్నాను. విద్యార్థులు తెలుగు వ్యాకరణంపై దృష్టి పెట్టాలి. ఇంగ్లీషు నేర్చుకోండి, మాతృభాష ద్వారానే పట్టు సాధ్యం. ఇంగ్లీషు వల్లే అంతా జరిగిపోదు, ఉద్యోగాలు వచ్చేయవు. మనలో సృజనాత్మకత ఉండాలంటే మాతృభాషపై పట్టు ఉండాలి.నేను రచయిత కాదు.. వారి కష్టాన్ని అర్థం చేసుకున్నా. ఇలాంటి వేదికలు లేకుంటే సాహితీ వేత్తలను కలిసే అవకాశం ఉండేది కాదు. గ్రంథాలయాలు ఏర్పాటుపై ఉద్యమంగా పోరాటం చేయాలి. పుస్తకం రాయాలి అంటే ఎంత కష్ట పడాలో తెలుసుకోండి. ఇది అర్థం చేసుకుంటే మనకు రచయితలపై గౌరవం పెరుగుతుంద్ధి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్వతీ పురం మన్యంలో తాను పర్యటించేందుకు కేశవరెడ్డి రచించిన అతడు అడవిని జయించాడనే పుస్తకం ప్రోత్సహించిందన్నారు. పుస్తక పఠనం అలవాటుగా మారడం ద్వారా మన సంస్కృతి పట్ల అవగాహన కలుగుతుందన్నారు. అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ఆలోచనలకు పుస్తక పఠనమే ప్రేరణనన్నారు. చదవడం ప్రారంభమైతే గెలవడం ప్రారంభమవుతుందని పత్రికా సంపాదకులు ఎం. నాగేశ్వరరావు అన్నారు. రామోజీరావు 50 ఏళ్లపాటు అక్షర తపస్సు చేశారని, ఆయన స్మృతిలో వేదికకు నామకరణం చేయడం అభినందనీయమన్నారు.

**విజయవాడలో ఆవిష్కృతమైన పుస్తక ప్రపంచం**

విజయవాడ నగరంలో పుస్తక ప్రపంచం ఆవిష్కృతమైంది.అధ్యయన అభిరుచి దండిగా ఉన్న పుస్తకప్రియులను ఈ ప్రపంచం వినమ్రంగా ఆహ్వానిస్తోంది.ఎన్నో వింతలు,విచిత్రాలు,విజ్ఞాన విశేషాలు. సశేషాలు సమగ్రంగా మీ అరచేతిలో పెడతానంటుంది. 11 రోజులపాటు 270కిపైగా స్టాళ్లలో వేలాది పుస్తకాలు అందు బాటులో ఉండనున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తోన్న 35వ పుస్తక మహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రేపటి నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో పుస్తక మహోత్సవాన్ని ఉచితంగా సందర్శించి, సదస్సులు, సమావేశాలు, పుస్తక ఆవిష్కరణల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. పుస్తక ప్రదర్శనలో ఉండే స్టాళ్లలో ప్రతి పుస్తకంపై తప్పనిసరిగా 10శాతం రాయితీ ఇస్తారు.

# ఉపకులాల వివరాలివ్వండి

>> సేకరించా లని, అలాగే త్వరితగతిన పంపాలని సూచించారు.. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు ఎన్ని ఉన్నాయి? ఉపకులాల వారీగా వారి వివరాలు ఇవ్వాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు..అలాగే అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ది పొందిన వారి వివరాలను కూడా సమగ్రంగా ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా సంస్థలు,వ్యక్తుల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన ప్రొఫార్మా లో పూర్తి వివరాలతో పొందుపరచి పూర్తి స్థాయి విశ్లేషణతో పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. వినతుల స్వీకరణ.... షెడ్యూల్డ్ కులాల్లోని ఉపకులాల వర్గీకరణ కు సంబంధించి వ్యక్తులు, వివిధ సంస్థల నుంచి వినతులను ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి తులసీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# నలుగురికి ఖేల్‌రత్న

>> గ్రహీతల్లో తెలంగాణ పారా అథ్లెట్ దీప్తి జివాంజి కూడా ఉంది. వీటితో పాటు, మరో 5 గురికి ద్రోణాచార్య అవార్డులు దక్కాయి. ఈ అత్యున్నత అవార్డులను ఈ నెల 17వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక అర్జున అవార్డుకు ఎంపికైన అథ్లెట్లలో జ్యోతి యర్రాజీ (అథ్లెటిక్స్), అన్నూ రాణి (అథ్లెటిక్స్), నీతూ (బాక్సింగ్), సావీటీ (బాక్సింగ్) వంటికా అగర్వాల్ (చెస్), సలీమా టెటే (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), సుఖజీత్ సింగ్ (హాకీ), రాకేష్ కుమార్ (పారా ఆర్చరీ), ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్), జీవన్‌జీ దీప్తి (పారా అథ్లెటిక్స్), అజీత్ సింగ్ (పారా అథ్లెటిక్స్), సచిన్ సర్జేరావు ఖిలారీ (పారా అథ్లెటిక్స్), ధరంబీర్ పారా (అథ్లెటిక్స్), ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్), హెచ్ హోకాటో సెమా (పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవదీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసిమతి మురుగేషన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్), మనీషా రామదాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జూడో), మోనా అగర్వాల్ ( పారా షూటింగ్), రుబీనా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), స్వప్నిల్ సురేష్ కుసలే (షూటింగ్), సరబ్జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాష్ జ (స్విమ్మింగ్), అమన్ (రెజ్లింగ్) ఉన్నారు.

## ఖేల్ రత్న, అర్జున అవార్డుల పట్ల సిఎం చంద్రబాబు హర్షం

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడాకారులకు ప్రతిష్టాత్మక మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున అవార్డులను భారత ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ అవార్డుల ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌వేదికగా హర్షం వ్యక్తంచేశారు. ఎయిర్ గన్ షూటింగ్‌లో ఒలింపిక్స్ పతక విజేత మను భాకర్, భారతీయ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేష్, హాకీలో ఒలింపిక్ పతక విజేత టీమ్ సభ్యుడు హాకీ క్రీడాకారుడు హర్మన్ ప్రీత్ సింగ్, పారా అథ్లెటిక్స్‌లో ఒలింపిక్ పతక విజేత ప్రవీణ్ కుమార్, అర్జున అవార్డు గ్రహీతలు విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజీ, వరంగల్‌కు చెందిన పారా అథ్లెట్ జీవాంజి దీప్తిలను ఈ సందర్భంగా అభినందిచారు.

# ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలి!

## మోరగుడి సభలో కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్



గురువారం జమ్మలమడుగులో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలిస్తున్న మంత్రి జితేంద్రసింగ్

**కడప, జనవరి 2 :** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రతి మహిళా ఒక పారిశ్రామిక వేత్తగా ఎదగాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.ఆకాంక్ష జిల్లా, బ్లాకుల అభివృద్ధి పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చిన కేంద్ర శాస్త్ర సాంకేతిక, భౌగోళిక శాస్త్ర శాఖమంత్రి డా. జితేంద్ర సింగ్.. గురువారం సాయంత్రం జమ్మలమడుగు మండలం మోరగుడి ఎస్.ఆర్. ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. దేశంలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత, పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందని.. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత సాధనకు కృషి చేస్తోందన్నారు.

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు..... ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణ కూడా ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే.. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్నో మహిళా సంఘాలు వివిధ రకాలుగా స్వయం ఉపాధి అవకాశాలు పొందుతున్నారన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనలో జమ్మలమడుగు మండలం వంద శాతం పురోగతిని సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించడంలో జమ్మలమడుగు ముందంజలో వుందన్నారు. అనంతరం.. మోరగుడి ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలతో.. ఎస్బీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రల్ కిచెన్ నిర్మాణం కోసం శిలా ఫలకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించారు.



మహాకుంభ్ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో ఒంటెలపై ఎక్కివస్తున్న సాధువులు

# ప్రతినెలా100 కోట్లు పైనే

>> గడచిన ఏడాదిలో అత్యధికంగా రెట్టింపయ్యింది. రానున్న టిటిడి వార్షిక బడ్జెట్‌లో కూడా బడ్జెట్ అంచనాలకు మించి భక్తుల మొక్కుబడుల రూపంలో కానుకల ద్వారానే దాదాపు 1,700కోట్ల రూపాయలు ఆదాయం దాటే సూచనలు కనిపిస్తున్నాయి. బడ్జెట్ అంచనాలకు తగ్గట్లు భక్తుల కానుకల ద్వారా హుండీ ఆదాయం కూడా రికార్డుస్థాయిలోనే లభిస్తోంది. ఇప్పుడు గత ఏడాదికి 1,365కోట్లు రూపాయలు పైమాటే చేకూరడం ప్రత్యేకత. ఇక వెంకన్న లడ్డూ ప్రసాదాలు కూడా నెలవారీగా కోటివరకు లడ్డూలు విక్రయించగా ఏడాదిలో 12.14కోట్లు లడ్డూలు భక్తులు కొనుగోలుచేశారు.

**భక్తుల కానుకలద్వారానే ఆదాయం!:**

దేశవిదేశాల్లోఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు నమ్మికొలిచే ఏడుకొండల వేంకటేశ్వరునికి ముడుపుకట్టి సమర్పించుకునే హుండీ కానుకల ద్వారానే వడ్డీకాసులవాని ఆదాయం గణనీయంగా రెట్టింపవుతుంది. టిటిడి ఉద్యోగుల వేతనాలు, భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించడం,ఇతరత్రా అభివృద్ధిపనులు వంటివి చేపట్టడం హుండీ ఆదాయం ద్వారానే. అలాంటిది గత ఏడాది నుంచి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించే కానుకలు భారీగా చేకూరాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి జూన్,జులై,ఆగస్టు నెలల్లో ఎప్పుడు వీలైతే అప్పుడు హుండీలో కొంత భారీ మొత్తంలో దాతలు, ధనవంతులు, సామాన్యభక్తులు కానుకలు నగదు పెద్ద మొత్తంలో సమర్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. భక్తుల కానుకల హుండీ ఆదాయం 2024 జనవరిలో 116.46కోట్ల రూపాయలు, ఫిబ్రవరిలో 111.71కోట్లు, మార్చిలో 118.49కోట్లు, ఏప్రిల్‌లో 101.63కోట్లు, మేనెలలో 108.28కోట్లు, జూన్‌లో 113.64కోట్లు రూపాయలు,జులైలో 125.35కోట్లు రూపాయలు, ఆగస్టులో 125.67కోట్లు, సెప్టెంబర్‌లో 114.11కోట్లు రూపాయలు, అక్టోబర్‌లో (వార్షిక బ్రహ్మోత్సవాలసయమయం)107.30కోట్లు, నవంబర్‌నెల్లో 111.30కోట్లు, డిసెంబర్‌లో 111.27కోట్లు ఇలా వరుసగా వందకోట్లుపైగానే ఆదా యం రావడం విశేషం.

# పెరిగిన భారత్ రుణం

>> వివరాలను వెల్లడించారు. ఇక ప్రైవేటు వినియోగ వ్యయం చూస్తే స్థిరమైన ధరలప్రకారం 6.8శాతం గాను, 2023-24లో నాలుగుశాతంగాను ఉన్నాయి. ఇక ప్రైవేటు తుదివిడత వినియోగదారుల వ్యయ అంచనాలనుచూస్తే జిడిపిలో 60.3శాతంగా ఉంది. ఇక సాధారణ నికర రుణపరపతి పరిమితి జిడిపిలో 4శాతానికి మించకూడదని 15వ ఆర్థిక సంఘం ప్రకటించింది. 2021-22 ఆర్థికసంవత్సరంలో రాష్ట్రాల స్థూల దేశీయోత్పత్తిఇలో రుణాలు నాలుగుశాతంగానే ఉన్నాయి. అంచనావేసిన జిడిపికి 0.50శాతం అటూ ఇటూగా కూడా రాష్ట్రాలు రుణసమీకరణలుచేస్తాయి. ఇక రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం మొత్తం 2100 కోట్ల ఆర్థికసాయాన్ని నడు వెనుకబడిన జిల్లాలకు అందించాలని సిఫారసుచేసింది. ఒక్కోజిల్లాకు 300 కోట్లుచొప్పున మొత్తం 2100 కోట్లు ఇవ్వాలని 15వార్థికసంఘం సూచించింది. అలాగే నీతి ఆయోగ్‌కూడా ఈప్రతిపాదనలను సమర్థించింది. ఈచట్టంపరిధిలోనే నీతి ఆయోగ్ సిఫారసులను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌కు 1750 కోట్లు విడుదల చేసారని ఏడు వెనుకబడిన జిల్లాలకు ఈ నిధులు వినియోగించాలని నిర్దేశించినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు.

# డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో

>> మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు రెండు చోట్లా డబుల్ డెక్కర్: విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోస్టుల భర్తీ

>> ఎన్.టి.పి.సి. ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కు దేశ ప్రధాని శంకుస్థాపన చేయడం జరుగుతుంది ఈ ప్రాజక్టు ద్వారా రూ.65,370 కోట్ల పెట్టుబడులను మూడు దశల్లో పెట్టడం జరుగుతుంది. కృష్ణపట్నం ఇండస్ట్రీయల్ హబ్‌ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభిస్తారు రూ.1518 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును తొలి దశలో 2,500 ఎకరాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి అదేవిధంగా నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్ల విలువైన బల్కు డ్రగ్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుచున్నది ఈ పార్కులో రూ.11,542 కోట్ల మేర పెట్టుబడులు వస్తాయని, తద్వారా 54 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఆశించడం జరుగుచున్నది విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చవితి రా.11.40
ధనిష్ఠ రా.10.21
వర్జ్యం : తె.5.15-6.48
దు.ఉ.8.59-9.43, 2) మ.12.42-1.26
శుభసమయం : ఉ.7.00-07.40,
సా.4.35-5.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేయండి. శ్రమ అధికం.

**వృషభం :** కుటుంబంలోని వారి కోసం చేసే కొనుగోలు అంచనాలకు మించి ధనవ్యయం సూచిస్తోంది.

**మిథునం:** మీ వినయ విధేయతలు, స్నేహితులను భాగస్వాములను, ఆత్మీయులను ఆకట్టుకుంటాయి.

**కర్కాటకం :** అధిక శ్రమ, త్రిప్పట ఎదురు కావచ్చు. ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**సింహం:** అంతర్గత శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** శుభాశుభ మిశ్రితంగా ఉంది. కుటుంబసభ్యులతో సఖ్యత ఏర్పడుతుంది.

**తుల :** స్థిరాస్తుల అమ్మకమునకు సరియైన సమయం కాదు. గోప్యతకు ప్రాధాన్యత ఇవ్వండి.

**వృశ్చికం:** పెద్దగా పరిచయం లేని వారి వలన పనుల పూర్తికావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సంఘసేవ కార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**మకరం:** ఎంతో కాలంగా మీరు మానసికంగా ఆలోచిస్తున్న ఒకానొక కార్యక్రమం ఈ రోజు సానుకూలమవుతుంది.

**కుంభం:** ఇంటా బయటా ఈ రోజు ఆరంభంలో మంచి వాతావరణంలో ఆనందాన్ని పొందుతారు.

**మీనం :** మీ నిర్వహణ, ప్రతిభాపాటవాలు తెలివితేటలు అనుభవానికి తగిన అవకాశాలు వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొలి, హైదరాబాద్

# జోరుగా అమరావతి నిర్మాణం

>> మంజూరు చేస్తూ మంత్రి మండలిలో ఆమోదం తెలిపారు. గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, నదింపాలెం గ్రామంలో ఆరున్నర ఎకరాలు స్థలాన్ని 100 బెడ్ల ఇఎస్ఐసి ఆసుపత్రి నిర్మాణానికి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు ఎజెండా పూర్తయ్యాక పలు కీలక అంశాలపై మంత్రులతో సిఎం చర్చించారు. ఎస్ఐపిబి ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2,63,411 మందికి ఉద్యోగాలు కల్పించే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపిబి ఆమోదించిన పెట్టుబడులకు మంత్రివర్గ బేటీ అమోదం తెలిపింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలోని 106 ఎకరాల్లో పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,174 కోట్ల పెట్టుబడులకు ఆమోదించింది. రైతులకు కేంద్రం ఇస్తున్న రూ.10 వేలతో పాటు.. ఏపీ ప్రభుత్వం మరో రూ.10 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో.. రూ.20 వేలు ఇవ్వాలని ఎపి కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా 5 సంస్థలు క్లీన్ ఎనర్జీలో 83 వేల కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం అమోదం తెలిపింది. పలు కీలకమైన ప్రాజెక్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. ముఖ్యంగా నెల్లూరుజిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బిపిసిఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేలకోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడింది.సూపర్ సిక్స్ పథకాలకు ఎపి కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2025-26 విద్యా సంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలి అని ఆర్థికశాఖకు ఆదేశాలు జారీచేసింది. మంత్రివర్గ సమావేశం ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. పాఠశాలలు పునప్రారంభంలోపు తల్లికి వందనం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు కేంద్రం నిధులు మంజూరు చేసిన వెంటనే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ అమల్లోకి తీసుకురావాలన్నారు. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివిధ సమస్యల ఉదాహరణలు మంత్రులు, సిఎం చర్చించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ, ఫైనాన్స్, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రులతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయించారు. రెవిన్యూ, ఆర్థిక,మున్సిపల్, శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తూ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. గోదావరి బనకచర్ల అనుసంధానంపై మంత్రులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రాజెక్టుకు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరు ఇచ్చేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధుల ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని సీఎం తెలిపారు. పట్టిసీమ వల్ల రాయలసీమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన లబ్దిపై మంత్రి పయ్యావుల వివరించారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులపై ఫైనాన్స్ శాఖ ప్రెజెంటేషన్ ఇచ్చింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేసి తీరుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బకాయిలు ఎన్ని ఉన్నాయని ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీయగా.. లక్ష 30 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

చిత్తూరు జిల్లాలో హోంశాఖ ఐఆర్ బెటాలియన్ ఏర్పాటుకు కేటాయించాల్సిన స్థలంపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. క్లీన్‌ఎనర్జీలో పెట్టుబడులపై చర్చించారు. విశాఖలో టీసీఎస్ ఏర్పాటుపై చర్చించారు.. జనవరి 8న వైజాగ్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రానున్నారు.

ప్రధాని రాష్ట్ర పర్యటనపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేయాల్సిన అంశాలపై కూడా చర్చ జరిగింది. ప్రధాని పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పలు పరిశ్రమలకు భూ కేటాయింపులు చేస్తూ ఆమోదం తెలిపింది క్యాబినెట్. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుపై మంత్రివర్గానికి సీఎం ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమయంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించకపోతే నిర్మాణ అంచనా వ్యయం ఏడాదికి 40 వేలకోట్లు పెరుగుతుందని తెలిపారు. కేంద్రాన్ని మెప్పించి, ఒప్పించేందుకు సలహాలు ఇవ్వాలని కోరారు. సీఆర్‌డీఏ 44వ సమావేశంలో తీసుకున్న రెండు పనులకు మంత్రివర్గం ఆమోదం. మున్సిపల్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్, భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల జారీ అధికారం మున్సిపాలిటీలకు బదలాయించేలా చట్ట సవరణకు ఆమోదం, పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీలో కొత్తగా 19 పోస్టుల ఏర్పాటుకు పచ్చజెండా,నంద్యాలతోపాటు వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అంగీకారం, రైతులకు కేంద్రం ఇస్తున్న 10 వేలతో పాటు రాష్ట్ర కూడా అదే సమయంలో మరో 10 వేలు ఇవ్వాలని నిర్ణయం, మత్స్యకారులకు ఫిషింగ్ హాలిడే సమయంలో రూ.20 వేలు ఇవ్వాలని నిర్ణయం, అమరావతిలో రెండు ఇంజనీరింగ్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేబినెట్, లే అవుట్ల విషయంపై కీలకనిర్ణయం తీసుకుంది. మున్సిపాలిటీల పరిధిలోని లేఅవుట్ల అనుమతు లను ఇప్పటినుండి మున్సిపాలిటీలకే అప్పగిస్తూ ఆర్డినేట్ చట్టంను సవరణ చేసే దిశగా కేబినెట్ భేటీలో ప్రతిపాదన జరిగింది. కొత్త ఏడాదిలో తొలి సారిగా జరిగిన కేబినెట్ భేటీకి హాజరైన మంత్రులు ఒకరినొకరు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్‌లకు సైతం శుభాకాంక్షలు తెలిపారు.

**పవన్ కల్యాణ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎం**

కేబినేట్ సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఎంతో హుషారుగా కన్పించారు.నూతన సంవత్సరంలో జరిగిన ఈ తొలి మంత్రి మండలి సమావేశానికి హాజరైన మంత్రులు అధికారులకు ఆయన హ్యాపీ న్యూ ఇయర్ తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను ఆయన ప్రేమ పూర్వకంగా ఆలింగనం చేసుకుని మరి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన శాఖల నిర్వాహణలోను,ఇతర బాధ్యతలు అభివృద్ధి పనుల పట్ల చూపుతున్న శ్రద్ధకు అభినందించారు.మీ అనుభవం,అనుసరిస్తున్న విధానాల స్ఫూర్తితోనే తాను అడుగులు ముందుకు వేస్తున్ననంటూ డిపూటీ సిఎం పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పలు అంశాల విషయంలో పవన్ ముందుగా సమాచారం తెలుసుకుంటూ ఆ దిశలో నిర్ణయాలు తీసుకుంటున్నాకని,ఇది మంచి లక్షణమని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**మంత్రులతో విడివిడిగా చర్చించిన సిఎం చంద్రబాబు**

కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సిఎం విడిగా సమావేశం అయ్యారు. జనవరి 8న ప్రధాని మోడీ వైజాగ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చించనట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 8వ తేదీన వైజాగ్ రానున్న విషయంపై సైతం కేబినెట్ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. ప్రధాని పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కూటమి నేతలందరూ కృషి చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు.

గతంలో ప్రధాని పర్య టన ఖరారై రద్దయిన విషయం తెలిసిందే. మరల జనవరి 8వ తేదీన ప్రధాని మోడీ వైజాగ్‌కు రానున్న సందర్భంగా, భారీ భద్రతా చర్యలు చేపట్టాలని సైతం సిఎం సూచించారు.ఇక మంత్రులకు సిఎం చంద్రబాబు పలు మార్గ దర్శకాలు జారీ చేసారు.శాఖా పరంగా అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

03-01Pg3exHMNWJQETK.qxd:03-01Pg3exHMNWJQETK.qxd 1/1/02 6:48 AM Page 1



# నేరాల నియంత్రణే ప్రభుత్వ లక్ష్యం: సిఎం చంద్రబాబు



ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీల సమావేశంలో సీఎం చంద్రబాబు

## గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా ఉండాలి

## ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలతో ముఖ్యమంత్రి సమావేశం

**విజయవాడ,జనవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** నేరాల నియంత్రణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.గత ఐదేళ్లు రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.మళ్లీ శాంతి భద్రతలను గాడిలో పెట్టాలని శిక్షణ పూర్తిచేసుకున్న ప్రొబెషనరీ ఏఎస్పీలు, డీఎస్పీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించారు. శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరేందుకు సిద్ధంగా వున్న ఎస్పీలు, డీఎస్పీలు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. వారితో సమావేశంలో ముఖ్యమంత్రి పలు ఆదేశాలు ఇచ్చారు."గతంలో రౌడీలు రాజకీయ పార్టీల్లోకి వచ్చినా పార్టీలు మద్దతు తెలిపేవి కావు. కానీ నేడు నేరస్తులే రాజకీయ ముసుగు వేసుకున్నారు. మొన్నటివరకు సోషల్ మీడియాలో ప్రత్యర్థులనువారి కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇప్పుడు నియంత్రిస్తున్నాం. గత ఐదేళ్లలో కొందరు కళంకిత పోలీసు అధికారులు కూడా ఇష్టారీతిన వ్యవహరించి వ్యవస్థకు చెడ్డపేరు తెచ్చారు. పోలీసులను శాంతి భద్రతల కోసం కాకుండా రాజకీయ నేతలపై కక్ష తీర్చుకోవడానికి గత ప్రభుత్వం ఉపయోగించుకుంది. గంజాయి, డ్రగ్స్ రాష్ట్రాన్ని హబ్‌గా మార్చేసింది. రాష్ట్రం నుంచే అన్ని చోట్లకు పంపిణీ జరిగేది. దీంతో నేరాల సంఖ్య పెరిగిపోయింది. గంజాయి, డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట వేయడంపైనా దృష్టిపెట్టాం. మీరు కూడా ఎక్కడా విధుల్లో రాజీ పడొద్దు. గంజాయి రవాణా, బెల్ట్ షాపులు నిర్వహణ, ఇసుక అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోండి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సైబర్ నేరగాళ్లు కూడా రానున్న రోజుల్లో మీకు ఒక సవాల్ గా మారతారు. వారికంటే మెరుగ్గా ఆలోచించినప్పుడే నేరాలను అరికట్టగలుగుతారు. నేరస్తులకు మీరు ఎక్కడా అవకాశం ఇవ్వొద్దు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. నా అంచనాలకు అనుగుణంగా మీరు పని చేయాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం ఉండాలి. గతంలో పోలీసులకు టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాం. బాడీ ఓన్ కెమెరాలు, సీసీ కెమెరాలు, వంటి పరికరాలు తెచ్చాం. తద్వారా నేరస్తులను గుర్తించడంతో నేరాల సంఖ్య తగ్గింది. కానీ గత ఐదేళ్లు వాటిని నిర్వీర్యం చేశారు. మహిళలు, చిన్నారులపై కొందరు మానవత్వం మరిచి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలి. అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలి అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఉప్పుమిల్లిలో ఏడు కుటుంబాలను వెలివేసిన గ్రామ పెద్దలు

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2(ప్రభాతవార్త):** కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో తు ట్టా దుర్గాప్రసాద్, కొన్ని కుటుంబాలను గ్రామంలో పెద్దలు దైవ కార్యక్రమాలకు పిలువకుండా వెలివేశారు. అనంతరం బాధితులు కాకినాడ జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గొల్లపాలెం ఎస్ఐ ఎం మోహన్, కాజులూరు మండలం ఎమ్మార్వో ఎల్ శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామ పెద్దలతో కలిసి చర్చలు జరిపి ఇరువర్గాల మధ్య రాజీ చేశారు. గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా తామంతా కలిసి ఉంటామని పోలీసులు సమక్షంలో హామీ ఇచ్చారు.

# నైరుతిలో రైలు మార్గం పనులు

## - అమరావతి ఎక్స్‌ప్రెస్ హుబ్లీ-వాస్కోల వరకు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే,జనవరి 2,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా వారానికి నాలుగురోజుల పాటు షాలిమార్-వాస్కోడగామా-షాలిమార్ మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను 52రోజుల పాటు హుబ్లీ-వాస్కోడగామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్,క్యాజల్ రాక్-కూలెం స్టేషన్ల మధ్య 26కి.మీ రైలుమార్గం మార్పిడికి సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున షాలిమార్-వాస్కోడిగామ-షాలిమార్ మధ్య తిరిగే నెంబర్ 18047/48అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను హుబ్లీ-వాస్కోడిగామాల మధ్య రైల్వే శాఖ పాక్షికంగా రద్దు చేసింది. షాలిమార్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 18047అమరావతి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16నుంచి ఏప్రిల్ 15వరకు హుబ్లీ-వాస్కోడగామాల మధ్య పాక్షికంగా రద్దు చేయగా,వాస్కోడగామా నుంచి షాలిమార్ వెళ్లేనెంబర్ 18048అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 19నుంచి ఏప్రిల్ 18వరకు వాస్కోడగామా- హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైలు సర్వీసులు షాలిమార్-హుబ్లీ-షాలిమార్ మాత్రమే తిరుగుతాయి.

# తిరుమల సమాచారం

## ప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతుగా విరాళాలందించి పేదలకు వైద్యసేవలు అందించేందుకు సహకరిస్తున్నారు. గురువారం తిరుపతికి చెందిన రైల్వేవిభాగం మాజీ సిటిటిఐ కుప్పాల గిరిధర్‌కుమార్ 10లక్షలు రూపాయలు విరాళాలను టిటిడి ఎస్వీ ప్రాణ దానట్రస్ట్‌కు అందించారు. ఈ విరాళాల డిడిని ఆయన టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. టిటిడి ఎందరికో విశిష్ట వైద్యసేవలు,ఆరోగ్యప్రసాదినిగా ఉన్న స్విమ్స్‌కు ఈ విరాళాలు వ్యయం చేయడానికి వినియోగించనుంది.

## 15నుండి 'కౌసల్యాసుప్రజా రామా' సుప్రభాతం పునఃప్రారంభం

### - వేకువజామున శ్రీనివాసుడిని మేల్కొలపనున్న అర్చకులు

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారు జామున 2.30గంటలకు దేవదేవుడిని నిద్ర నుండి మేల్కొలిపేందుకు వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ తిరిగి ఈనెల 15వతేదీ బుధవారం నుండి పున: ప్రారంభం కానుంది. ధనుర్మాసం ఘడియలు 14వతేదీతో అర్ధరాత్రితో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో 15వతేదీ కనుమపర్వదినంనుండి ఏడుకొండలస్వామికి "కౌసల్యా సుప్రజారామా పూర్వాసంధ్యాప్రవర్తితే"అనే నామం వినిపించనుంది. ప్రతి ఏడాది డిసెంబర్ 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభంతో వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ రద్దయి ఆ స్థానంలో గోదాదేవి తిరుప్పావై పాశురాలు పారాయణం జరుగుతుంది. జనవరి 14వ తేదీతో ధనుర్మాసం ముగిస్తే యధాప్రకారం ఏడాదంతా సుప్రభాతసేవతోనే స్వామివారిని మేల్కొలుపుతారు. ఈ సేవను గృహస్థ భక్తులను అనుమతినిస్తారు. అలాగే 15వతేదీ బుధవారం తిరుమలలోని పార్వేటమండపంలో పార్వేట ఉత్సవం జరుగుతుంది. కనుమపండుగ రోజు శ్రీనివాసుడు వేటకు వెళ్ళడం పరిపాటి. ఈ సాంప్రదాయాన్ని తిరుమల ఆలయ అర్చకులు కొనసాగిస్తారు.

## గోవిందరాజస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం నిర్వహించారు. 10వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి అనంతరం ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి అన్నిటినీ పవిత్ర జలంతో శుద్ధిచేశారు,. ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 9.30గంటలనుండి సర్వదర్శనంలో స్వామివారి దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఏపి శ్రీనివాసదీక్షితులు, ఆలయ ఎఇఒ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## మళ్లీ వెంకన్న ఆలయంపై విమానం - భక్తుల ఆగ్రహం

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయంపై విమానాలు ప్రయాణించరాదని నిబంధనలు ఉన్నా ఇవేమీ పట్టవన్నట్లు విమానయానశాఖ చూస్తూ ఉండటంతో ఇటీవల కాలంలో రోజూ విమానాలు ఆలయం మీదుగా ప్రయాణిస్తున్నాయి. గురువారం మధ్యాహ్నం ఓ విమానం శ్రీవారి ఆలయం మీదుగా ప్రయాణించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఖానస ఆగమం ప్రకారం తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా, నిబంధనల ఏరకు విమానాలు ఆలయంమీదుగా వెళ్ళరాదు. గతంలో విమానయానశాఖ కూడా ఈ నిబంధనలు పాటించేది. గత ఐదేళ్ళగా ఇప్పుడు కూడా తిరుమల ఆలయంపై విమానాలు వెళ్ళడంభద్రత కారణాలు లేకపోలేదని చెబుతున్నారు. గురువారం విమానం వెళ్లడాన్ని ఆలయ అర్చకులు, పండితులు, భక్తులు తప్పుపట్టారు.రాష్ట్రానికి చెందిన కేంద్ర విమానయానశాఖా మంత్రి కింజరపు రామ్మోహన్‌నాయుడు ఈ విషయంపై అధికారులతో చర్చించి ఆలయం మీదుగా విమానాలు వెళ్ళకుండా చూడాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

# కోటి మంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం



## - యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేష్ ఎంఒయు

## - జనవరి 1నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా అగ్రిమెంట్

**మంగళగిరి,జనవరి 2,ప్రభాతవార్త :** మరికొద్దిరోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద భీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు మంత్రి లోకేష్,యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్,ప్రాగ్మాటెక్ ఇన్సురెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఒయు పై సంతకాలు చేశారు.కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం,ఒప్పందం ప్రకారం జనవరి 1,2025 నుంచి డిసెంబర్ 31,2025 వరకు కోటిమంది కార్యకర్తల భీమాకోసం తొలివిడతలో రూ.42కోట్లు పార్టీ చెల్లించింది.వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తం ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది.ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటివరకు రూ.138కోట్లు ఖర్చుచేశారు.గత అరాచక ప్రభుత్వం కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాని్న ఏర్పాటుచేశారు.వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేశారు.మృతి చెందిన కార్యకర్తల పిల్లలకోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణాజిల్లా చల్లిపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటుచేసి ఉచితంగా విద్య నందిస్తున్నారు.కుటుంబ సభ్యుల మాదిరి పార్టీ కేడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేష్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి,

## ఒక్క రోజే రూ.200కోట్లు లిక్కరు లాగించేసిన మద్యం ప్రియులు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం ఏరులై పారింది. డిసెంబర్ 31వ తేదీ ఒక్క రోజే మందుబాబులు దాదాపు రూ.200 కోట్ల రూపాయల విలువైన మద్యాన్ని తాగేశారు. 60 లక్షల మద్యం క్వార్టర్లు, 18 లక్షల బీర్లు ఖాళీ చేసేశారు. మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బుల్లో నిర్దేశిత సమయం కంటే అదనంగా మరో 2 గంటలపాటు విక్రయాలకు ఈ సారి ప్రభుత్వం అనుమతిచ్చింది. మొత్తంగా 14 గంటలపాటు మద్యం అమ్మకాలు జరిగాయి. ఈ లెక్కన గంటకు సగటున దాదాపు రూ.14.28 కోట్ల విలువైన మద్యం అమ్మారు. నూతన సంవత్సర వేడుకల కోసం సాధారణంగా మూడు రోజుల ముందు నుంచే డిపోల నుంచి మద్యాన్ని దుకాణాలకు చేరవేస్తుంటారు. అందులో భాగంగా ఈ సారి డిసెంబర్ 30, 31వ తేదీల్లో రూ.331.85 కోట్ల విలువైన మద్యం దుకాణాలకు చేరింది. 4,10,192 కేసుల ఐఎంఎల్, 1,61,241 కేసుల బీర్లు చేరాయి. అందులో 2.50 లక్షల ఐఎంఎల్ కేసులు, 75,000ల బీరు కేసులు 31వ తేదీ ఒక్క రోజు అమ్ముడైనట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దాని విలువ దాదాపు రూ.200 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సాధారణంగా రోజుకు రూ.80 కోట్ల రూపాయల విలువైన మద్యంను డిపోల నుంచి దుకాణాలకు తరలిస్తారు. కానీ నూతన సంవత్సరం సందర్భంగా అందుకు రెండు రెట్లు అధికంగా మద్యాన్ని తరలించారు. జిల్లాల్లో మద్యం దుకాణాలు, బార్లు, స్టార్ హోటళ్లు 236 ఉన్నాయి. నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకుని నిబంధనలను సడలించి డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు అనుమతి ఇవ్వడంతో మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. రోజూ జరిగే విక్రయాల కంటే రెట్టింపు స్థాయిలో నమోదయ్యాయి. రెండు జిల్లాల్లోని మద్యం దుకాణాల్లో 39,481 ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) కేసులు విక్రయించారు. 10,006 బీరు కేసులు లాగించేశారు. వీటి విలువ రూ.36.74 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

## పోలీస్ ఫిజికల్ టెస్టులో తీవ్ర విషాదం

### పరుగు పందెంలో యువకుడు మృతి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధిం** కృష్ణా జిల్లాలో కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించిన పోలీస్ ఫిజికల్ టెస్టులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మచిలీపట్నంలో నిర్వహించిన పరుగు పందెంలో ఓ యువకుడు మృతి ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరుకు చెందిన దారావత్తు చంద్రశేఖర్(25) 1600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్నారు. అనంతరం తీవ్ర అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# అసౌకర్యం లేకుండా భక్తులకు దర్శనాలు

## - పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణపై పరిశీలన

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను భక్తులకు సౌకర్యవంతంగా కల్పించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, అదనపు సౌకర్యాలు కల్పించడంలో టిటిడి విజిలెన్స్,టిటిడి ఉద్యోగులు పోలీసులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ఈ ఏడాది భక్తులకు అదనంగా వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా స్థలాలను సిద్ధంచేయడం, టిక్కెట్, టోకెన్ కలిగిన భక్తులను క్యూలైన్లలోనికి నిర్దేశిత సమయం ప్రకారం అనుమతించడం అంశాలపై గురువారం ఉదయం తిరుమలలో టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, టిటిడి విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్ ,అల్లం సురేంద్ర, సిఐలు విజయకుమార్, రాముడు సిబ్బందితో కలసి పరిశీలించారు. పదిరోజులు ముక్తిద్వారం కోసం తరలివచ్చే భక్తులకు సురక్షిత దర్శనం, ప్రశాంత వాతావరణం కల్పించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వాహనాల పార్కింగ్, చిన్న వాహనాల ప్రవేశానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, దర్శనం కోసం వచ్చిన భక్తులకు సాఫీగా క్యూలైన్ల నిర్వహణ, రద్దీ ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది నియామకం, భక్తుల రద్దీ చేరినా తగినట్లు సామర స్యంగా వ్యవహ రించి నియం త్రించడం, టోకెన్, టిక్కెట్ లేని భక్తులను తిరు మలపైకి మాత్రమే అనుమతించడం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ పదిరోజులు ప్రతి అధికారి, ఉద్యోగి, సిబ్బంది అంకిత భావంతో నిబద్ధతో పనిచేయాలని, వైకుంఠద్వార దర్శనాలను ప్రశాంతంగా ముగించేలా చూడాలని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కోరారు.ఆలయంలో భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, అందుకు తగ్గట్లు పనిచేయాలన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార



దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను పదిరోజులకు 16,500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడం జరిగిందన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే జనవరి 10నుండి 19వరకు పదిరోజులు పాటు సిఫార్సులేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయం లోపలకు అనుమతించరు.

# జమ్మూ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్

## - భారతీయ రైల్వే చిత్రపటంలో మరో డివిజన్

## - డిపిఆర్ సమర్పించమని ఆదేశించిన కేంద్రం

**గుంతకల్లు రైల్వే,జనవరి 2,ప్రభాతవార్త** భారతీయ రైల్వే రికార్డు పుట్టల్లో మరో కొత్త డివిజన్ ఎక్కనుంది. ఇందుకు సంబంధించిన రైల్వే మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు సమగ్ర నివేదికను(డిపిఆర్)ను సిద్ధం చేసి పంపమని నార్థన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు ఆదేశించింది. వివరాల్లోకి వెళితే ప్రస్తుతం భారతీయ రైల్వే 17జోన్లు ఉండగా వీటిలో మొత్తం 68డివిజన్లు ఉన్నాయి. నార్థన్ రైల్వే జోన్ పరిధిలో అంబలా,ఢిల్లీ, ఫిరోజ్‌పూర్,లక్నో,మురాదాబాద్ డివిజన్‌లు పనిచేస్తున్నాయి. వీటిలో పంజాబ్, జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు కలిపి మొత్తం 1,849.95రూట్ కి.మీ ఫిరోజ్‌పూర్ డివిజన్ పనిచేస్తోంది. కొత్తగా జమ్మూడివిజన్‌ను ఏర్పాటు చేయాలని రైల్వే నిర్ణయించడంతో రైల్వే బోర్డు సమర్థత,పరిశోధన విభాగం ప్రత్యేక సంచాలకులు సంజీవ్ కుమార్ ఈమేరకు నార్థన్ రైల్వే జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత జమ్మూ రైల్వే డివిజన్‌లో,ఫిరోజ్ పూర్ డివిజన్ పరిధిలోని 742.1కి.మీను విడదీసి జమ్మూకేంద్రంగా కొత్తగా రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పునర్ వ్యవస్థీకరణలో ప్రస్తుతం ఫిరోజ్ డివిజన్ పరిధిలో 21సెక్షన్‌లు ఉండగా వాటిలో నుంచి పఠాన్ కోట్-జమ్ము-ఉద్ధంపూర్-శ్రీనగర్- బారాముల సెక్షన్‌లోని 423రూట్ కి.మీతో పాటు భోగ్‌పూర్-సర్వాల్-పఠాన్ కోట్ సెక్షన్‌లోని 87.21రూట్ కిలోమీటర్లు, బటలా-పఠాన్ కోట్ సెక్షన్‌లోని 68.17రూట్ కి.మీలు,పఠాన్ కోట్-జోగింధర్ నగర్(నారోగేజ్)సెక్షన్‌లోని 163.72రూట్ కి.మీలు వెరసి మొత్తం 742.1కి.మీతో జమ్మూ కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు. నార్థన్ రైల్వే జోనన్ పరిధిలో ప్రస్తుతం ఐదు డివిజన్‌లు ఉండగా కొత్తగా ఏర్పడనున్న జమ్మూ డివిజన్‌తో వీటి సంఖ్య ఆరుకు చేరనుంది. ఇందుకుగాను భౌగోళిక సరిహద్దులతో సమగ్ర సమాచారం వివరాలతో కూడిన నివేదికను(డిపిఆర్)ను సమర్పించమని ఆయన నార్థన్ రైల్వే జీఎంను ఆదేశించారు. ఇదిలా ఉండగా కొత్త డివిజన్ ఏర్పాటుతో గ్రూప్-సి,గ్రూప్-డి క్యాడర్ ఉద్యోగుల సంఖ్యలో ఆప్షన్స్,బదిలీలు తప్ప పెద్దగా మార్పు ఉండదు. అయితే అధికారుల సంఖ్య మాత్రం పెరుగుతుంది. డిఆర్ఎం,అదనపు డిఆర్ఎం, కమర్షియల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ నిర్వహణ, ఎలక్ట్రికల్ టిఆర్‌డి,ఎలక్ట్రికల్ టిఆర్ఎస్ఓ,విద్యుత్ లోకో, మెకానికల్ సిఅండ్‌డబ్ల్యు,మెడికల్, ఆపరేటింగ్, పర్సనల్,అకౌంట్స్,భద్రతా, స్టోర్స్ ,సెక్యూరిటీ, ఎస్అండ్‌టీ,నిర్మాణాలు వంటి వాటితో కలిపి దాదాపుగా 17విభాగాలకు సంబంధించిన జేఏగ్రేడ్,సీనియర్ స్కేల్, గ్రూప్-బి అధికారుల పోస్టుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

# ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ఆవిష్కరించిన క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## - ఢిల్లీలో అట్టహాసంగా మొట్ట మొదటి ఖోఖో ప్రపంచ కప్ వేడుక



మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న ఖోఖో అసోషియేషన్ సభ్యులు

**విజయవాడ, జనవరి,02,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత్ వేదికగా జనవరి 13-19వ తేదీల మధ్య ఖో ఖో ప్రపంచ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలోని రవాణా, యువజన, క్రీడాలశాఖ మంత్రి వారి కార్యాలయంలో అద్దంకి మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఖో ఖో అసోసి ఛైర్మన్ బీ.సీహెచ్ గరటయ్య అధ్వర్యంలో ఖో ఖో ప్రపంచ కప్ పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. దేశ రాజధానిలో ప్రపంచ కప్ ఖోఖో నిర్వహిస్తుండటాన్ని మంత్రి ప్రశంసించారు. ఈ ఆట ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుండటం చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు విశేష ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.క్రీడాకారులకు ఉద్యోగ,విద్యావకాశాలు ప్రత్యేకతలను కల్పించినట్లు తెలిపారు.ఖోఖో శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు,మానసిక వికాసాన్ని అందిస్తోందన్నారు.ఆటగాళ్ళ సమయ స్ఫూర్తికి ఈ ఆట ఒక నిదర్శనమన్నారు.అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే జాతీయ జట్టులో మన వాళ్ళు పాల్గొనడం జరిగిందన్నారు.ఈ ఆటలో రాష్ట్ర క్రీడాకారులు మంచి ప్రతిభ కలిగిన వారున్నారన్నారు. వారం రోజుల పాటు జరిగే ఖో ఖో ప్రపంచ కప్‌లో టోర్నమెంట్‌లో 21 పురుషుల, 20 మహిళల జట్లు పోటీపడతాయి. మొత్తం 24 దేశాల జట్లు టోర్నమెంట్ కోసం భారత్‌కు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖో ఖో అభిమానులకు ఈ ఆటలోని అనుభవాన్ని ఈ టోర్నమెంట్ అందించనుందని, ఆటగాళ్లందరికీ సమాన అవకాశాలను అందించడంపై దృష్టి సారిస్తోందని అందుకే, పురుషులు, మహిళలు ఇద్దరికీ సమాన వేదికను ఏర్పాటు చేశామని ఛైర్మన్ తెలిపారు.అనంతరం మంత్రిని ఖోఖో అసోషియేషన్ బాధ్యులు సన్మానించారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్య పథకం అమలుకు రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామ స్థాయిల్లో కమిటీలు:సూర్యకుమారి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మిషన్ వాత్సల్య పథకం అమలు కోసం రాష్ట్ర, జిల్లా, పట్టణ,గ్రామ స్థాయిల్లో పలు కమిటీలను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ఎ సూర్యకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ అధ్యక్షతన మరో 13 మంది సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ ఉంటుందని, ఈ కమిటీ పథకం అమలు, ఇతర అంశాలను ప్రతి 6 నెలలకోసారి సమావేశమై పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన మరో 13 మంది సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర శిశుసంక్షేమ, రక్షణ కమిటీ ఉంటుందన్నారు. ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై పథకం అమలుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయడంతోపాటు, ఆర్థిక, వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన 15 మంది సంబంధిత శాఖల అధికారులతో జిల్లా శిశు సంక్షేమ, రక్షణ కమిటీని ఏర్పాటవుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఆయా స్థానిక సంస్థల పరిధిలో ఉంటే స్టాండింగ్ కమిటీ/సబ్ కమిటీలు ఈ పథకం అమలును పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ అధ్యక్షతన అధికారులు, వార్డు స్థాయిలో పర్యవేక్షించాలి.

వార్త

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కిరావు.

న-ప్లినీ

# రైతు నామ సంవత్సరమేనా?

ఆలస్యంగానైనా కర్షకుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేయడం హర్షించదగ్గ పరిణామం. ఆంగ్లసంవత్సరాది ఆరంభం నుంచే కేంద్రం అన్నదాతలను ఆదుకునేందుకు కొత్త నిర్ణయాలు ప్రకటించింది. ఒకపక్క ఢిల్లీ, పంజాబ్ సరిహద్దుల్లో రైతులు ఆందోళన చేస్తున్న సమయంలో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు రైతులకు ఊరటనిచ్చేవిగా కన్పిస్తున్నాయి. కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ కేబినెట్ వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. వ్యవసాయానికి కీలకమైన డై అమోనియా ఫాస్పేట్ ఎరువుపై అదనపు రాయితీ కింద మూడు వేల ఎనిమిదివందల యాభై కోట్ల రూపాయలు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ అన్నదాతలకు ఎంతో ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా రైతులకు బాగా అవసరమయ్యే డిఎపి ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతున్న దశలో కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం కారణంగా బస్తా పదమూడువందల యాభై రూపాయలకే అందుబాటులో ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన ధర భారం రైతుల మీద పడకుండా రాయితీ రూపంలో ఆ భారాన్ని ప్రభుత్వమే భరించబోతున్నది. ఈ నిర్ణయం బుధవారం నుండే అమలులోకి వచ్చి తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు అమలులో ఉంటుందని మంత్రి ప్రకటించారు. ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పిఎంఎఫ్‌బివై) పునర్‌వ్యవస్థీకృత వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలును 15వ ఆర్థిక సంఘం పదవీకాలానికి అనుగుణంగా కొనసాగించేందుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికోసం 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరం మధ్యకాలానికి కేటాయింపులను అరవైతొమ్మిదివేల కోట్లకుపైగా పెంచింది. ఈ పథకం అమలు చేస్తున్న రాష్ట్రాల్లో పండించే పంటలకు ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కల్పించేందుకు వీలవుతుంది. పంటల బీమా పథకం అమలులో పారదర్శకత పెంచి క్లెయిమ్ పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు ఎనిమిది వందల ఇరవైనాలుగు కోట్లతో 'నవకల్పనలో సాంకేతిక నిధి' ఏర్పాటు చేయడానికి కూడా మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, తదితర రాష్ట్రాలు మాత్రమే ఉపయోగిస్తుండగా మిగితా రాష్ట్రాలకు కూడా దీన్ని విస్తరించనున్నారు. బుధవారం కేబినెట్‌లోతీసుకున్న నిర్ణయాలు అమలైతే రైతన్నలకు ఎంతో కొంత ఊరట లభిస్తుంది. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే రైతులు మనకు గర్వకారణమని, 2025 యేడాదిలో మొదటి కేబినెట్ భేటీని రైతుల శ్రేయ స్సుకు అంకితం చేశామని, వారి విషయంలో కీలకనిర్ణయాలు తీసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎక్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెలిబుచ్చారు. వాస్తవంగా ఎన్నో ఆటుపోట్లతో నష్టాల ఊబిలో కూరుకుపోతున్న వ్యవసాయరంగాన్ని కాపాడేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న ఈప్రయత్నాలను సమర్థించాల్సిందే. అయితే ఏమేరకు ఈ నిర్ణయాలు త్రికరణశుద్ధిగా అమలవుతాయి? నష్టాల ఊబినుండి వ్యవసాయరంగం బయటపడుతుందా? లాంటి ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మానవ జీవన పోరాటంలో విశ్వాసం అనేది ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో అన్నంపెట్టే రైతన్నలేఆత్మ గౌరవంచంపుకోలేక తమను ఆదుకునేవారు లేరనినిరాశ నిస్పృహలతో తమలో తాము కృశించి, మరోగత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆత్మాహుతీలైపోతున్నారు. గతంలో ఎందరో నేతలు ఎన్ని మాటలుచెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడంలేదు. రైతుల సంక్షేమమేపాలకుల ధ్యేయమని ఎంతగా చెప్తున్నా మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతులు అంతగా విశ్వసించలేకపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఏ మేరకు ప్రవేశ పెట్టినా, ఎన్నివేల కోట్లు వెచ్చించినా రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. రైతుల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా మరింత దిగజారుతుంది. రోజురోజుకు అన్నదాతలు అప్పుల సుడిగుండంలో దిగబడిపోతున్నారు. వాతావరణంలోసంభవిస్తున్న మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మానవ పీడిత చర్యలవల్ల పర్యావరణ విధ్వంసం చోటు చేసుకోవడంతో ఆ పరిణామాలు మానవాళిపై పడుతుంది. ముఖ్యంగా వ్యవసాయరంగం కోలుకోలేకుండాపోతున్నది. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర గిట్టుబాటు కావడంలేదు. పెరిగిన పెట్టుబడి ధరలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు పొంతన లేకుండాపోతున్నది. ఏదిఏమైనా విధానాల అమలులో ఉన్న లోపాల కారణంగా వ్యవసాయరంగం కుదేలవుతున్నమాట కాదనలేని వాస్తవం. ఒకపక్క అభివృద్ధిచెందిన సాంకేతిక పరి జ్ఞానం, పరికరాలు, లెక్కకుమించిన ప్రోత్సాహకాలతో ఆయాదేశాల రైతులు ఉత్పత్తుల్లో ముందుకు దూసుకుపోతుంటే మనదేశంలో కాలం చెల్లిన వంగడాలు, ప్రోత్సాహకాల కొరతతో రైతులు కుదేలవుతున్నారు. పథకాలు ప్రకటించడంలోనే కాదు అవి రైతులకు ఏమేరకుప్రయోజనకరంగా ఉన్నాయో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.



దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.

హెచ్.లాంగ్‌ఫెలో



చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆ పనిని నిస్సారంగా మార్చివేస్తుంది.

జి.ముర్రే

# ప్రజావాక్కు



### సీనియర్ సిటిజన్ల సమస్యలు తీర్చాలి

సంవత్సరాలు కాలగర్భంలోకలసిపోతున్నాయి. సీనియర్ సిటిజన్లన్యాయమైన కోరికలుకొండెక్కిపోతున్నాయి. ముఖ్యంగా కొన్నింటిని కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలి. మొదటిది రైళ్లలోతిరిగి టిక్కెట్ ధరలలో రాయితీలుపునరుద్ధరించాలి. రెండవదిఆయుష్మాన్ భారత్ కార్డులు తెలంగాణాలో మాత్రం డెలివరీ కావడం లేదు. పక్కనున్న ఆంధ్రలోఇస్తున్నారు. ఇక అతి ముఖ్యమైనది, జీవించడానికి అవసరమైనది ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 95వలన గతపాతికేళ్లుగా పొందుతున్న వెయ్యి రూపాయల పెన్షన్ను పదివేలకు పెంచాలి. ఇందుకోసం ఎన్నో విన్నపాలు ఆందోళనలు చేసినా కేంద్ర ప్రభుత్వంలో ఏ మాత్రంకదలిక రాలేదు. ఈనూతన సంవత్సరంలో సీనియర్‌సిటిజన్లకుఅంతామంచేజరుగుతుందని ఆశిస్తున్నారు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అమలు అవుతున్న పురా ప్రణాళిక

2007లో కలాం ప్రతిపాదించిన పురా ప్రణాళిక అమలు అవుతున్నట్టే కనిపిస్తున్నది. అంతమాత్రమేకాదు దేశంలోని పల్లెలకుఅనుసంధానం చేస్తూ రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో జరగడం ఒకగుణాత్మకమార్పు. ఇకపోతే ఇది వ్యవసాయ ఉత్పత్తుల రవాణా కోసమే తెచ్చిన ఎలెక్ట్రోనామిక్ నాము మార్కెట్లు పథకంకి వస్తుంది. ఇక నియోజవర్గాలలో మెడికల్ కాలేజీల ఫార్మేషన్ ఇంజనీరింగ్ కాలేజీలు ఫార్మేషన్ చేయడం ద్వారా విద్యకిందిస్థాయీ లేదా గ్రామీణస్థాయీ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారావిద్య అందుబాటులోకి రావడంద్వారా నైపుణ్యఅభివృద్ధి కేంద్రాల స్థాపనతోమౌలికసదుపాయాలుగ్రామాలకూడా విస్తరించాయి.

-భారత అవినాష్, జనగామ

### క్షేత్ర స్థాయి పర్యటనలు అవశ్యం!

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌నెలలో పధ్నాలుగు రోజులు పేషీసిబ్బందితో సహాక్షేత్రస్థాయిపర్యటనలకు నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం. పదవిచేపట్టిన ఆరు నెలలలోనే క్షేత్రస్థాయిలో పర్యటనలుచేస్తేనే సమస్యలు పరిష్కారంఅవుతాయన్న వాస్తవాన్నితెలుసుకోవడం సంతోషకరం. ముఖ్యమంత్రితో సహామంత్రులందరూ ఈ విధంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మితిమీరిన వేగం

ఈ మధ్య కాలంలో యువత బైక్ లపై మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ అనేకప్రమాదాలకు కేంద్రబిందువుగా నిలుస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. అతివేగం అనర్థదాయకం వంటి బోర్డులను రాష్ట్ర రవాణా శాఖ వారు ఎన్ని పెట్టినా వాటిని పెడచెవిన పెడుతూ యువత అత్యంత వాయు వేగంతో తమమోటార్ బైక్‌లను నడుపుతూ పలు ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీనితోపాటు వేగ నిబంధనలను అతిక్రమించడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ముగ్గురు, నలుగురు ప్రయాణించడం వంటివి సర్వసాధారణమైపోయాయి. ఇటువంటి విన్యాసాల వలన అటు వారి ప్రాణాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకుపోవడమే గాక ఇటు రోడ్డు మీద నడిచే పాదచారులను, వాహనాలపై ప్రయాణించే ఇతర వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టి వేస్తుండటం శోచనీయం. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తుల కోసం ప్రభుత్వం మరింత కఠినమైనచట్టాలను ఆమోదించాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### తీరు మారని యాజమాన్యాలు

జీహెచ్ఎంసీ ఆహార భద్రతా అధికారులు, హోటళ్లు, రెస్టారెంట్లలో ఎన్నిసార్లు తనిఖీలుచేసినా వాటి తీరుమారటం లేదు. కుళ్లిపోయిన కూరగాయలు, కుళ్లినమాంసం, కాలంచెల్లిన మసాలాలు వాడుతున్నారు. కొన్ని ఆహార పదార్థాలలో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతున్నారు. కిచెన్‌లో బొద్దింకలు, యధేచ్ఛగా సంచరిస్తున్నాయి. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండి అక్కడే ఆహారాన్ని తయారుచేస్తున్నారు. హోటళ్ల యాజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు. కనీసం ఇప్పటికైనా తీరు మార్చుకొని కస్టమర్లకు పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి ఇవ్వాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### కబ్జాకు గురైన ఇళ్ల స్థలాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ సమావేశం ఈ జనవరి 4వ తేదీన జరగనున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల ఇండ్లస్థలాలనుకబ్జాచేసిన వారినుండి తిరిగి ఇప్పించాలి. వికలాంగుల ఇండ్ల స్థలాలలో దౌర్జన్యంగా మరుగుదొడ్లు స్నానపు గదులునిర్మించారు. అయినా కూడా 2 సంవత్సరాలు గడుస్తున్నా కూడా భూకబ్జాదారులు నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడం లేదు.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# చదువుల భారంతో పెరుగుతున్న ఆత్మహత్యలు!

**విద్యార్థుల ప్రవర్తనను, వారి కదలికలను, ఆలోచన సరళిని అనుక్షణం గమనిస్తుండాలి. వారి బలాలను బలహీనతలను గమనించి వారికి సరైన దిశలో ప్రోత్సాహం కల్పించాలి. భాషా శాస్త్రాలను గుర్తెరిగేలా చేయాలి. సంగీతం, నాట్యం, చిత్రలేఖం లాంటి కళలు వారికి మానసిక వికాసాన్ని కలుగజేస్తాయి. వాటిలో తప్పని సరిగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేయాలి. కళాశాల విద్యా స్థాయికి వచ్చిన విద్యార్థులకు కూడా దినపత్రికలు చదవడం లేదా మంచి పుస్తకాలు చదవడం అలవాటు కావడంలేదు. విద్యార్థి ఆసక్తులు అభిలాషలను గుర్తించి ఆ విషయాల్లో వారికిశిక్షణ ఇవ్వాలి. లేకపోతే విద్యార్థి ఎటు కాకుండా అవుతాడు. కొన్నిసార్లు సమాజానికి భారం అవుతాడు. సంఘవ్యతిరేక శక్తి కూడా కావచ్చు. అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులదే.**

శ్రీశ్రీ కుమార్

నేటి సమాజంలో మారుతున్న పరిణామ క్రమంలో సామాన్యుడికి లేదా మధ్య తరగతి మానవుడికి ఎక్కువగా విద్య మీదనే ఖర్చు చేయవలసి వస్తుంది. దీని కోసం ఎన్నీ అప్పులైనా చేయడానికి ప్రజలు వెనకాడడం లేదు. విద్య మానవ వనరులను పెంచేది కానీ కొంతకాలంగా అది ప్రాణాలను తుంచి వేయడల మనం చూస్తున్నాం. విద్యార్థులు అనేక కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడ్డం సమాజానికి చేటు కాగా వారి తల్లిదండ్రులకు తీరని లోటు. ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకొని తమ పిల్లలను చదివిస్తుంటే వారు తమ చేతికి అందక చదువు తనువు చాలించితే ఆ తల్లిదండ్రుల కడుపు తీపీ తీర్చడం ఎవరి తరంకాదు. తమ పిల్లలు వృద్ధిలోనికి రావాలనుకోవడం తప్పుకాదు. కానీ వారి స్థాయికి మించి ఒత్తిడి పెంచితే వచ్చే వికృత ఫలితమే ఆత్మహత్య, పుట్టిన ప్రతివాడుఐఐటి చదవలేడు లేదా డాక్టర్ కాలేడు. కానీ తల్లిదండ్రులు పిల్లల చిన్ననాటి నుండివారిపై ఆ రకమైన ఆలోచన రుద్దటం ఆరోగ్యకరం కాదు. పిల్లవాడి స్థాయి, ఆశయాలు కూడా చాలా ముఖ్యమైనవి అని తల్లిదండ్రులు గుర్తించాలి. ఎక్కడైతే పిల్లల ఆశయాలు తల్లిదండ్రుల ఆశలు విరుద్ధంగా ఉంటాయో దాని పర్యవసానం మనం చూస్తున్న దుష్ఫలితాలే. పాఠశాల లేదా కళాశాలలో పరిస్థితులు లేదా ఒత్తిడి కూడా కొన్నిసార్లు తీవ్ర పరిణామాలకు దారితీయడం మనం చదువుతున్నాం. ట్రిపుల్ ఐటీ బాసరలో 25మంది దాకా విద్యార్థులు రకరకాల కారణాలకు బలయ్యారు. దీనికి ఎక్కువగా పరిపాలనాపరమైన, వ్యవస్థాపరమైన కారణాలు ఉన్నాయి. కానీ వాటిఫలితంగా విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఉజ్వల భవిష్యత్తు మొగ్గ దశలోనే తుంచి వేయబడుతున్నది. విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన స్పర్థఉండాలి గానీ అవి మనస్పర్థలకు, తీవ్ర పరిణామాలకు దారి తీయకూడదు. అదేవిధంగా దేశంలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో కూడా విద్యార్థులు తమపై ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు మనకు విదితమే. కారణాలుఏమైనా కావచ్చు కానీ రాలు తున్నవి మాత్రం విద్యార్థుల విలువైన ప్రాణాలు. ఇక గురు కుల విద్యాలయాల్లో కూడా ప్రతి సంవత్సరం మరణాలు సంభవిస్తున్నాయి. నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తుందని ఆశతోను తమ పిల్లల భవిష్యత్తు బంగారుమయం అవుతుం దన్న ఆకాంక్షతోను గురుకులాల్లో అక్కడి కలుషిత ఆహారం, సౌకర్యాలు లేమి, చిన్న వయసులోనే హాస్టల్ జీవితానికి అలవాటు పడలేక విద్యా కుసుమాలు రాలిపోతున్నాయి. కొన్నిచోట్ల ర్యాగింగ్ విద్యార్థులమధ్య ఘర్షణలు కూడా కారణభూతం కావడం దారుణం. కార్పొరేట్ విద్య ప్రతి సంవత్సరం విద్యార్థుల ఆత్మహత్యలకు దారి తీస్తున్నది. అప్పు చేసి తల్లిదండ్రులు లక్షలకొద్ది ఫీజులు చెల్లిస్తూ తమ పిల్లల భవిష్యత్తును ఊహించుకుంటున్నారు. సమయానికి డబ్బులు చెల్లించకపోతే కళాశాల



యాజమాన్యం బెదిరింపులు, హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరించడం పరీక్షల ముందు విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెంచుతున్నా యి. పరీక్షా ఫలితాల తర్వాత కూడా మనం కొన్ని దుర్మరణాలు చదువుతాం. తాము అనుకున్న మార్కులు రాలేదనో, తల్లిదండ్రుల భయం, తోటి విద్యార్థులమధ్య అవహేళన అవుతామని ఆందోళన కానీ వారు తీవ్రమైన చర్యకు ఒడికట్టడం శోచనీయం. రాజస్థాన్ కోటలో ఉన్న ప్రసిద్ధ కోచింగ్ సెంటర్లో ప్రతి సంవత్సరం గణనీయమైన సంఖ్యలో విద్యార్థులు దుర్మరణాలకు పాల్పడుతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, డాక్టర్ కోర్సులకు విపరీతమైన గిరాకీ. ఇక ఐదులేదా ఆరోతరగతి నుండి అలాంటి కోచింగ్ సెంటర్ వెలుస్తున్నాయి. వాటిలో చదివించడానికి తల్లిదండ్రులు వెంపర్లాడుతున్నారు. వీరి ఆశలను సొమ్ము చేసుకోవ డం ఎలాగో కార్పొరేట్ విద్యాసంస్థలకు బాగా తెలుసు. విద్యార్థికి అతని వయసు, మానసిక స్థాయి పరిపక్వతకు మించిన విద్యా విషయాలను అతడిపై రుద్దే ప్రయత్నం జరుగుతుంది. రాబోయే సంవత్సరం సిలబస్ ఈ సంవ త్సరమే చెప్పడం ప్రారంభిస్తారు. విద్యార్థులకు ఆటపాటలు ఉండవు. వేరే రకమైనటువంటి కార్యక్రమాలు ఉండవు. సాంస్కృతిక కార్యక్రమాలు తెలియవు. తద్వారా మానసిక ఉల్లాసం, వికాసం కొరబడతాయి. స్నేహితులతో సరదాగా గడపడం, పెళ్లిళ్లకు హాజరు కావడం లాంటివి వారిపై ఒత్తిడి తగ్గిస్తాయి. వారు ఆహ్లాదకరంగా గడపగలుగుతారు. అప్పుడు వచ్చే మానసిక ఉత్తేజం వారిని చదువులో కూడా రాణింప చేస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో సామాజిక శాస్త్రాలు చదువులు బావులకు దారితీయడం సమాజం సిగ్గుపడాల్సి న విషయం. విద్య మనిషిని ఉన్నతంగా తీర్చిద్దాలి. అతన్ని పతనం చేయకూడదు. చిన్నతనం నుండి పిల్లలకు నీతి బోధలు నీతి కథలు చెప్పడం లేదు. వారిలో మానసిక ధైర్యం నూరిపోయడం లేదు. భాషలు ముఖ్యంగా మాతృభాష వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. కానీ మాతృ భాషనుచిన్న చూపు చూడ్డం, సామాజిక శాస్త్రాల అవసరం లేదని ఒక దుష్టసంస్కృతి మూడు దశాబ్దాలుగా ప్రబలింది. ఫలితంగా విద్యార్థులలో నైతిక విలువలు, సామాజిక విలువలు పతన మవుతున్నాయి. మానవుడు సంఘజీవి అనే విషయం మరుగున పడింది. శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం అవసరమే అంత మాత్రాన ఇతర విషయాలను నిర్లక్ష్యం చేయమని కాదు. ఏవో కొన్నిచోట్ల మొక్కుబడిగా కౌన్సిలింగ్ క్లాసులు నిర్వహిస్తారు కానీ విద్యార్థి మానసిక వికాసానికి చర్యలు ఏమి చేపట్టరు. కొంతమంది విజయ గాథలు చెప్పి చేతులు దులుపుకోవడంకాదు. విద్యార్థుల ప్రవర్తనను, వారి కదలికలను, ఆలోచన సరళిని అనుక్షణం గమనిస్తుం డాలి. వారి బలాలను బలహీనతలను గమనించి వారికి సరైన దిశలో ప్రోత్సాహం కల్పించాలి. భాషాశాస్త్రాలను గుర్తెరిగేలా చే యాలి. సంగీతం, నాట్యం, చిత్రలేఖం లాంటి కళలు వారికి మానసిక వికాసాన్ని కలుగజేస్తాయి. వాటిలో తప్పని సరిగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేయాలి. కళాశాల విద్యా స్థాయికి వచ్చిన విద్యార్థులకు కూడా దినపత్రికలు చదవడం లేదా మంచి పుస్తకాలు చదవడం అలవాటు కావడంలేదు. విద్యార్థి ఆసక్తులు అభిలాషలను గుర్తించి ఆ విషయాల్లో వారికిశిక్షణ ఇవ్వాలి. లేకపోతే విద్యార్థి ఎటుకాకుండా అవుతాడు. కొన్ని సార్లు సమాజానికి భారం అవుతాడు. సంఘవ్యతిరేక శక్తి కూడా కావచ్చు. అలాంటి విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులదే. ●

# ప్రభుత్వ పథకాలతో రైతన్నకు ఊరట లభించేనా?

డాక్టర్ కందగట్ల శ్రవణ్ కుమార్

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి మంచి కార్యక్రమాలను చేపట్టాలని నూతన సంవత్సరం సందర్భంగా కేబినేట్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయం. కొత్త సంవత్సరంలో మొదట రైతులకు సంబంధించినటువంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్ల రైతులకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత తెలుస్తుంది. ఇదే స్ఫూర్తిని ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ ఇటీవలి నిర్ణయాలలో ప్రధానంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ఆరు నుంచి పదివేలకు పెంచడం, అదేవిధంగా ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత పంటల బీమా స్కీమ్‌లని కూడా పొడిగించడం 3850 కోట్లతో వన్ టైం ప్రత్యేక ప్యాకేజీ ఇలాంటి ప్రధానమైనటువంటి క్యాబినెట్ నిర్ణయాలు రైతులకు మరింత ఉపయోగపడే విధంగా ఉన్నాయని అర్థమవుతుంది. మన దేశానికి వెన్నెముక రైతే కాబట్టి రైతు సంక్షేమానికి ఎంత కృషిచేసినా, ఎన్ని నిధులను కేటాయించిన తక్కువనే చెప్పాలి. కానీ ప్రభుత్వం ఎప్పుడు రైతు సంక్షేమానికి కట్టుబడి ఉండాలని అదేవిధంగా భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టే విధంగా రైతుల ఆదాయాలు రెట్టింపు చేసేవిధంగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రతి రైతు కోరుకుంటున్నాడు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడం కూడా మంచి పరిణామంగా చెప్పవచ్చు. కేంద్ర నిర్ణయాలలో ఎరువులకు సంబంధించినటువంటి డిఏపిపై సబ్సిడీ పొడిగించాలని, ప్రతి డీఏపీ బస్తాపై పడే అదనపు భారాన్ని కేంద్రం భరించాలని, పంటల నష్టపోయిన రైతులకు బీమా పరిహారం అందించే పసల్ బీమా యోజనను 2025-26 వరకు పొడిగించాలని నిర్ణయాలు తీసుకోవడం, టెక్నాలజీతో పంట నష్టాన్ని అంచనా వేసే విధానాన్ని కూడా తీసుకురావడం, ఇప్పటికే ఇది ఈ టెక్నాలజీ విధానం ఏపీ, అస్సాం, హర్యానా, యూపీ లాంటి తొమ్మిది రాష్ట్రాల్లో అందుబాటులో ఉంది. ఈ విధానం దేశంలో అన్ని రాష్ట్రాలకు విస్తరించే విధంగా తీసుకువచ్చే విధంగా కృషి చేయాలి. దేశంలో రైతులు పండిస్తున్నటువంటి వివిధ రకాలైనటువంటి పంటలకు మద్దతు ధరలు మరింత పెంచాల్సినటువంటి అవసరం ఉంది. అదేవిధంగా రైతులకు సంబంధించినటువంటి



ఆదాయాలను రెట్టింపు చేసే విధానాలను, మరిన్ని కార్యక్రమాలను కూడా చేపట్టాల్సినటువంటి అవసరం ఉంది. దేశ జనాభాలో రానురాను వ్యవసాయంపై ఆధారపడేటువంటి జనాభా శాతం తగ్గుతుంది. కానీ దేశ జిడిపిలో వ్యవసాయం పాత్ర అత్యంత కీలకమైనది. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధిలో కూడా వ్యవసాయం పాత్ర అతి ముఖ్యమైనది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పలు పంటల మద్దతు ధరలని పెంచింది. అదేవిధంగా రైతుల పెట్టుబడి, ఖర్చులు పెరిగాయి కాబట్టి రైతుల పరిస్థితులు అభిమతం బట్టి అన్ని పంటల మద్దతు ధరని మరింత పెంచాల్సిన అవరసం ఉంది. ముఖ్యంగా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వానికి ఉన్నటువంటి సంబంధాల ఆధారంగా గతంలో పి.యం కిసాన్ సమ్మాన్ నిధి మినహా కొన్ని కేంద్ర ప్రభుత్వ సంబంధించినటువంటి పథకాలు కార్యక్రమాలు కొన్ని రాష్ట్రాల్లో అమలు కాలేదు. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సఖ్యతతో రైతులకు సంబంధించినటువంటి అన్ని రకాల పథకాలను అమలు అయ్యేవిధంగా ప్రతి రైతుకి లబ్ధి చేయకూర్చే విధంగా అమలు చేయాలి. కొన్నికొన్ని పథకాలపై రైతులకి అవగాహన లేదు. ఎందుకంటే అవి మనరాష్ట్రంలో గతప్రభుత్వం హయంలోఅమలు కాలేదు, అమలు అయితే వాటిపై రైతులకి సమా చారం, అవగాహన ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు కేంద్ర పథకాల్ని అమలు చేయడంలో ప్రధానమైన దృష్టి పెట్టాల్సిన అవసరంఉంది. ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం కేంద్ర పథకాల్ని అమలు చేయడానికి కృషి చేస్తుంది. కానీ ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు చేసేవిధంగా చర్యలు అవసరం. అదేవిధంగా రాష్ట్రంలో రైతు భరోసా వెంటనే అమలు చేయాలి. అందుకు సంబంధించిన అంశాల రూపకల్పనలో ప్రభుత్వం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా సంబంధించినటువంటి విధివిధానాలను విడుదల చేసి రైతులకు ప్రతి సీజన్లో ఆర్థిక సాయం అందించే విధంగా ఎటువంటి షరతులులేకుండా రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా విధానాలు రూపొందించాలి. గతంలో జరిగినటువంటి రైతుబంధులో జరిగిన అవకతవకలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకులకు, సినిమా నటులకి, ఎక్కువ డబ్బున్నటువంటి ధనవంతులకు రైతు భరోసాఇవ్వకుండా సన్న, మధ్యకారు పెద్ద రైతులను దృష్టిలో పెట్టుకొని పండించే వారికి రైతు భరోసా అందించి, రైతులకి అన్ని విధాలా మరింత సహకరించాలి. ●

# చేగువేరా, వివేకానంద బాటలోనే పవ'నిజం'!



ఫిజిక్స్
అరుణ్ కుమార్

జయాపజయాలకు సంబంధం లేకుండా దాదాపు మూడు దశాబ్దాలుగా సామాన్య ప్రజానీకం మొద లు, సినీరాజకీయ ప్రముఖులతోపాటు నేటి మనదేశ ప్రధాని దాకా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి విస్తృత ప్రచారంలో ఉన్న ఓ అభిప్రాయం ఇది. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో శాసన సభ్యునిగా పోటీ చేసి రెండుస్థానాల్లో ఓటమి చెందినా, జనసేన పార్టీ ఘోర పరాజయం పాలైన ఆనాటి ప్రభుత్వ పాలనపై నిరసనగా ర్యాలీల్లో, సభల్లో, సమావేశాల్లో పవన్ పిలుపుకు లక్షల్లో జనం కదిలిరావటం ఆయనకున్న క్రేజ్‌కు ఓ నిదర్శనం. సినిమాల్లో వేషాలేసుకునేవారికి రాజకీయాలు ఎందుకని కొందరు, రాజకీయాలు నడుపుతూ సినిమాలు ఎందుకని మరికొందరు మాటల తూటాలతో దాడిచేస్తున్నా పవన్ తన ప్రయాణాన్ని మాత్రం రెండు రంగాల్లో విజయవంతంగానే కొనసాగిస్తున్నారు. పేదప్రజలకు తన 'పవర్'తో బాసటగా నిలుస్తూనే తన అభిమానులకు 'స్టార్'గానే ప్రకాశిస్తున్నారు. మొత్తానికి ప'వన్' పవర్ స్టార్ గానే కొనసాగుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ నాయ కత్వంలోని జనసేన పార్టీ సృష్టించిన ప్రభంజనం అందరికీ తెలిసిందే. 100 సక్సెస్ రేటుతో రాజకీయంగా ఆసక్తిని కల్గించింది. చంద్రబాబు నాయుడు రాజకీయ చతురతను, అనుభవాన్ని గౌరవిస్తూ పవన్ తనే స్వయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పేరును సవి నయంగా ప్రతిపాదించారు. తదనంతరం ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో పవన్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి తాగునీటి సరఫరా శాఖతోపాటు పర్యావరణ, అటవీశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి ప్రముఖ శాఖలకు మంత్రిగా కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తనదైన పంథాలో ముందుకు సాగుతుండగా పవన్ తన మార్క్ రాజకీయ సినిమాతో అడుగులు వేస్తున్నారు. ఆద్యంతం ప్రజాసేవలో ప్రజా సమస్యలపై తన సమయాన్ని సద్వినియోగం చేస్తున్నారు. గ్రామాలే ఈ దేశపు పట్టుకొమ్మలు అన్న మహాత్ముడి మాటలను నమ్మి తన ఆలోచనలను, ఆదర్శాలను గ్రామ స్థాయి నుంచి తీసుకువెళ్లాలనే దార్శనికతతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే సామాన్యునికి సైతం సైన్స్ అండ్ టెక్నాలజీ అందాలనే లక్ష్యంతోనే పవన్ కీలకమైన మంత్రిత్వ శాఖలను బాధ్యతగా తీసుకున్నారని చెప్పవచ్చు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక ప్రభుత్వ బడ్జెట్‌తోపాటు తన సొంత డబ్బులను ఖర్చుచేస్తున్నారు. అన్నీకోల్పోయి ఆవాసం లేక, ఆకలితో అలమటిస్తున్న వరద బాధితులను ఆదుకునే సందర్భంగా కూడా ఎప్పటిలానే తనలోని మానవత్వంను చూపి అందరికీ ఆదర్శమయ్యారు. అడవుల పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలకోసం వ్యూహాలు రచిస్తున్నారు. గత ప్రభుత్వంలో తప్పిపోయిన అమ్మాయిలను వారి కుటుంబాలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఆడవారిపై ఇష్టానుసారంగా, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై, మాదకద్రవ్యాల సరఫరా వినియోగంపై రియల్ హీరోలా ఉక్కుపాదం మోపుతున్నారు. ఎంతటి వారైనా సరే వదిలేదే లేదు అనేలా 'లా అండ్ ఆర్డర్' విషయంలో పవన్ చాలా సీరియస్‌గా వున్నట్లు స్వయంగా చంద్రబాబే అసెంబ్లీ సమావేశాల సాక్షి గా ప్రకటించారు. ఇక ఈ మధ్య కాకినాడ పోర్ట్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఆయన నడత, నడకమాట తీరు దృశ్యాలు సోషల్ మీడియాలో ఒరెంజ్‌లో వైరల్ అయ్యాయి. అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. ఓ ప్రక్క జనసేన పార్టీను ప్రజలకు దగ్గర చేస్తూనే, ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కూడా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగిస్తూ తనదైన పవ'నిజాన్ని' ప్రదర్శిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా ప్రధానమంత్రి మోడీకి సన్నిహితుడైన వ్యక్తిగా కూడా పవన్ దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ పోషించిన పాత్రపై జాతీయ మీడియా ప్రత్యేకంగా ప్రశంసించింది. మోడీ నాయకత్వాన్ని దశాబ్దంకు పైగా సంపూర్ణంగా సమర్థిస్తూ వస్తున్న 'పవన్' నీతి, నిజాయితీ సమర్థత పైన మోడీకి ప్రత్యేక అభిమానం వుంది. ముఖ్యంగా పవన్‌లోని దేశభక్తి, నిరాండంబర జీవన విధానం, పేదప్రజల జీవితాల్లో మార్పు కోసం ఆయన పడే తాపత్రయం వంటి తదితర అంశాల వల్ల ఆయనంటే మోడీకి ప్రత్యేక అభిమానం. అందుకే నేటి దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిన "సనాతన ధర్మం"అంశంపై పవన్ స్పందన దేశ రాజకీయాలను సైతం ఆకర్షించింది. మా దేవాలయాలను కాపాడుకుంటూ, మా ధర్మాన్ని అనుసరిస్తూ జాతి సమగ్రతను కాపాడుతూ దేశ రాజ్యాంగాన్ని గౌరవిస్తామని పవన్ చేసిన ప్రసంగాలు నేటిఆధునిక యువత ఆలోచనల్ని ప్రభావితం చేస్తున్నాయి. స్వేచ్ఛ, సమానత్వాలపై చేగువేరా, భగత్ సింగ్ ఆదర్శాలతో పోరాటం చేస్తూనే వివేకానంద, గాంధీజీ, అంబేద్కర్ వంటి మహానుభావుల కలలసౌధం కోసం తన వంతు అలుపెరగని ప్రయత్నంచేస్తున్నారు. అప్పట్లో సినిమా రంగంలో అశేషప్రజానీకం అభిమానం పొందుతూనే, తెలుగు వారి ఆత్మగౌరవం పేరిట ఎన్‌టిఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు రూపాయల బియ్యంతో పేదోడి ఆకలిని తీర్చి, దేశ రాజకీయాల్లో సంచలనంగా మారారు. అదేవిధంగా సినిమాల్లో కనీసం కొంతసేపైనా పవన్ కనిపిస్తేచాలు అని కొన్ని సంవత్సరాలు వేచి చూసే అసంఖ్యాక అభిమానులు, కోట్లమంది ప్రేక్షకులు ఇష్టపడే 'చిరంజీవి' స్థాయి వున్న సినీహీరో అన్నీ వదిలేసి ప్రజాసేవకై జనసేన పార్టీని స్థాపించి ఎన్నో అవరోధాలను, అవమానాలను, అపజయాలను అధిగమించి నేడు డిప్యూటీ సీఎంగా వుంటూ దేశ రాజకీయాల్లో ప్రముఖంగా కనిపిస్తున్నారు. తెలంగాణలో కూడా భాజపాతో కలిసి పవన్ జనసేనను ప్రజల్లోకి తీసుకెళ్తారని, త్వరలోనే కేంద్ర కేబినేట్‌లో కూడా చేరుతారనే ఊహాగానాలు వివిధ ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా ప్రస్తుతం వినిపిస్తున్నాయి. ఏంజరుగుతుందో కాలమే నిర్ణయించాలి. పవన్ నటించిన ఓ సినిమాలోవిలన్ పాత్ర పవన్ పాత్ర నుద్దేశించి 'ఏ సామాన్య జనం కోసం నువ్వు పోరాడుతున్నావో ఆ జనమే నిన్ను ఒంటరిగా వదిలేసి వెళ్లిపోతారు అంటాడు! అప్పుడు పవన్‌పాత్ర స్పందిస్తూ వాళ్ళు నావెంట వున్నా, లేకున్నా నేను వారికోసం వాళ్ల వెంటే వుంటా! అంటాడు. అందుకెనేమో రెండు స్థానాల్లో ఓడించినప్పటికీ కోట్లు సంపాదించే తన విలువైన సమయాన్ని తనను ఓడించిన ప్రజలకోసమే కేటాయించాడు. ప్రస్తుతం బాధ్యతగల పదవిలో వున్న పవన్‌ప్రజాసేవలోరాజధాని పనులు పూర్తి గాని రాష్ట్రం కోసం, 2047 వికసిత భారత్ కోసం ఎంతవరకు శ్రమిస్తారో, పేదరికపు చావులు లేని ఈ దేశ నిర్మాణంలో ఎలాంటి పాత్రపోషిస్తారో వేచిచూద్దాం. ●

3-1Pg5.qxd:3-1Pg5.qxd 1/1/02 6:39 AM Page 1



## ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ రుణభారం

# 102 లక్షల కోట్ల డాలర్లు

### 36 లక్షలకోట్ల డాలర్లతో అగ్రస్థానంలో అమెరికా

### ఏడో స్థానంలో భారత్ 3.23 లక్షలకోట్ల డాలర్ల రుణభారం

### ప్రపంచ ఆర్థిక నివేదిక విడుదలచేసిన ఐఎంఎఫ్

**న్యూయార్క్,జనవరి 2:** ప్రపంచదేశాల రుణభారం 2024లో 102 లక్షలకోట్ల డాలర్లకు పెరిగిపోయింది. ప్రపంచ దేశాల్లో ప్రభుత్వ రుణభారం 2024 చివరినాటికి 102 బిలియన్ డాలర్లకు చేరితే అమెరికా, చైనాదేశాలకే ఎక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క 2023లోనే ఐదు లక్షలకోట్లడాలర్ల పెరుగుదల నమోదయింది. ప్రభుత్వాల విధివిధానాలు, డెట్ రిస్క్‌లపై చేపట్టిన కార్యాచరణ, వృద్ధజనాభా పెరుగుదల, పెరుగుతున్న హెల్త్‌కేర్ వ్యయం వంటివి ఇందుకు ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న అమెరికాలో రుణభారం పెరుగుతోంది. ప్రపంచ రుణభారంతో పోల్చుకుంటే 34.6శాతంగా ఉంది. ఇక నికర వడ్డీ చెల్లింపులు కూడా 2024 ఆర్థికసంవత్సరంలో 892 బిలియన్ డాలర్లుగా ఉనానయి. రానురాను 2034 నాటికి చూస్తే ప్రపంచ వ్యాప్తంగా చెల్లింపులు మొత్తాలు 1.7 లక్షలకోట్ల డాలర్లకు పెరుగుతాయని సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. వచ్చే దశాబ్దకాలంలో




మొత్తంగా నికర వడ్డీ వ్యయం 12.9 లక్షలకోట్లు డాలర్లుగా ఉంటుందని అంచనా. 2022 ఫిబ్రవరి నాటికి అమెరికా ఫెడ్‌రిజర్వు డేటా ప్రకారం ప్రభుత్వ రుణం 30 లక్షలకోట్ల డాలర్లను అధిగమించింది. 2023తో అమెరికా బాహ్యరుణ భారం దేశ జిడిపిలో 93.7శాతంగా ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు అమెరికా ఆర్థికవాటా ఎక్కువఉంది. 117 బిలియన్ డాలర్లు సమకూరుస్తోంది. సప్లిమెంటరీ ఫండింగ్‌కింద మరో 44 బిలియన్ డాలర్లు సమకూరుస్తోంది. అమెరికా తర్వాత జపాన్ రుణభారం 1.1 లక్షల కోట్లుగా ఉంది. చైనా రుణభారం 749 బిలియన్ డాలర్లుగా ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్ 690.2 బిలియన్ డాలర్లుగా ఉంది. లగ్జెంబర్గ్ 373.5 బిలియన్ డాలర్లు, కెనడా 328.7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంతర్జాతీయ ద్రవ్యనిది సంస్థ ఆర్థిక నివేదిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిడిపిలో ప్రభుత్వరుణ నిష్పత్తిని చూస్తే 121శాతంగాఅమెరికా అగ్రస్థానంలో ఉంది. అదే చైనా 90.1శాతం, జపాన్ 251.2శాతం, యుకె 101.8శాతం, ఫ్రాన్స్ 112.3 శాతం, ఇటలీ 136.9 శాతంతో ఉంటే భారత్ ఏడోస్థానంలో ఉంది. 83.1శాతం జిడిపినిష్పత్తిలో ఉంది. ఇక జర్మనీ పరంగాచూస్తే జిడిపిలో 62.7శాతం, కెనడాపరంగాచూస్తే జిడిపిలో 106.1శాతం, బ్రెజిల్ 87.6శాతంతో టాప్ పదిస్థానాల్లో ఉన్నాయి. భారత్ కొంత మెరుగైన స్థితిలో ఉండటం ఆశాజనకంగా ఉంది. 2019 నుంచి చూస్తే 74శాతంపెరిగింది. అయితే పటిష్టమైన ఆర్థికవృద్ధి, ప్రభుత్వ ఆర్థిక విధివిధా నాలు కొంతమేర రాబడులను పెంచుతుండ టంతో రుణభారం సమస్య అధిగమించవచ్చని నిపుణుల అంచనా. జిడిపితో రుణనిష్పత్తిని పరి శీలిస్తే 2024లో 83.1శాతంగా ఉంది. అదే 2028 నాటికి 80.5శాతానికి పెరుగుతుందని అంచనా. యూరోప్‌పరంగాచూస్తే బ్రిటన్ 3.65 లక్షలకోట్ల రుణభారంతో ఉంది. జిడిపిలో 101.8శాతం వాటా. 2024లో ఆదేశ జిడిపిలో 77.4శాతం ఉన్న రుణభారం రానురాను బ్రిటన్‌లో పెరిగిపోయింది.



## దల్లేవాల్ దీక్షపై తప్పుడు ప్రచారం

### సుప్రీం బెంచ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 2:** దేశవ్యాప్తంగా రైతుల పంటలకు గిట్టుబాటుధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ నిరవధిక దీక్షచేస్తున్న రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ దీక్షను బ్రేక్‌చేసేందుకు కొందరు కుట్రలుచేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. కొందరురైతు నాయకులు, పంజాబ్ అధికారులు సైతం కొందరు ఇలాంటి ప్రచారంచేస్తున్నారని సుప్రీం అసహనం వ్యక్తం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన బెంచ్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసింది. దల్లేవాల్ దీక్షను బ్రేక్‌చేయాలని సుప్రీం కోర్టు ఎప్పుడూ ఎవ్వరికీ సూచనలుచే యలేదని కేవలం ఆయన ఆరోగ్యం క్షీణి స్తుండటంవల్లనే తాము ప్రభుత్వంనుంచి నివేదికలు కోరామన్నారు. జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ పంజాబ్ ప్రభుత్వం, కొందరురైతు నాయకులు కూడా బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది ఎంతమాత్రం తగదని వాఖ్యానించారు. దల్లేవాల్‌పట్ల ఇలాంటి వ్యాఖ్యలుచేస్తున్న రైతు నాయకులను గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని సుప్రీం ఘాటుగా స్పందించింది. పంజాబ్ అడ్వకేట్ జనరల్ గుర్మీందర్‌సింగ్ ఇలాంటి చర్యలను ఎప్పుడూ తీసుకోలేదని, భవిష్యత్తులో కూడా అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదని, దల్లేవాల్‌ను వైద్య చికిత్స తీసుకునేవిధంగా ఆయన్ను బుజ్జగించి అంగీకరింపచేసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, డిజిపిలు ఈ కేసులో వర్చువల్‌గా కోర్టుముందు హాజరవుతున్నారు. డిసెంబరు 20వ తేదీ తాము ఇచ్చిన ఉత్తర్వుల మేర తీసు కున్న చర్యల నివేదికను అఫిడవిట్ దాఖలు చేయాలనికోరింది. కోర్టు తన ఉత్తర్వుల్లో దల్లే వాల్‌ను సమీపంలో ఏర్పాటుచేసిన వైద్య కేంద్రా నికి తరలించాలని ఆదేశించింది. తదుపరి వాయి దాను ఈనెల 6వతేదీకి వేసింది. టాప్ కోర్టు కేంద్రానికి సైతం తాజా పిటిషన్ దాఖలు చేయా లని ఆదేశించింది. కనీస మద్దతుధరకు చట్టబద్ధ తపై తీసుకున్న చర్యలను వివరించాలని కోరింది. 2021లో నిరసన చేస్తున్న రైతులకు ఇచ్చిన హామీలు అమలులో ప్రగతినివేదికలు కూడా దాఖలుచేయాలని ఆదేశించింది.

# ఎంఎస్‌ఎంఇ రంగానికి వెన్నెముక ఒఎన్డీసి



## ఇ-కామర్స్‌లో విప్లవాత్మక మార్పులు: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జనవరి 2:** చిన్న వ్యాపారాలను చిన్న వ్యాపారస్తులనుప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఒఎన్‌డిసి) మంచి ఫలితాలిస్తోందని ప్రధానిమోడీ అన్నారు. ఈకామర్స్‌రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. ఈరంగంలో చిన్న పరిశ్రమలకు మరింత మెరుగైన ప్రోత్సాహం లభిస్తున్నదని, ఒఎన్‌డిసి వృద్ధి మరింతగా పెరుగుతుందని అన్నారు. ఓఎన్‌డీసి వ్యవస్థ ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇస్తున్న నెట్‌వర్క్ అని ఉత్పత్తుల డిస్కవరీ, విక్రేతలు, రవాణా విభాగాలు మొత్తం ఈకామర్స్ లావాదేవీలతోనే నడుస్తాయని అన్నారు. ప్రస్తుతం ఈనెట్‌వర్క్‌ను ఆహార ఉత్పత్తుల పంపిణీ, ఈ రిటైల్ ఆర్డరింగ్; క్యాబ్ సేవలు, ఆటో రైడ్‌లకు వినియోగిస్తున్నారని, ఊబేర్, ఓలాకు ప్రత్యామ్నాయంగా కూడా ఈ ఒఎన్‌డిసి ఉపయోగపడుతుందని అన్నారు. ఒఎన్‌డిసిలో ఇపుడు 200కిపైగా యాప్స్ ఉన్నాయని, వాటిలో బయ్యర్లు, సెల్లర్ల యాప్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. 2021లో ఈకామర్స్ రంగాన్ని మరింత విస్తరించేందుకు వీలుగా ఓఎన్‌డిసిని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు ప్రధానిమోడీ అన్నారు. దేశ ఈ కామర్స్ రంగాన్ని ఒఎన్‌డిసి ఎంతో ప్రభావితం చేసిందని, ఎంఎస్‌ఎంఇ రంగానికి ఒఎన్‌డిసి ఇపుడు ఎంతో ప్రయోజనకారిగా ఉందని అన్నారు.

గడచిన మూడేళ్లలో ఒఎన్‌డిసి 150 మిలియన్ల లావాదేవీలు నిర్వహించిందని, సుమారు 200 నెట్‌వర్క్‌లపై కార్యకలాపాలు కొనసాగాయన్నారు. ఏడులక్షలకుపైగా విక్రేతలు, సేవల కల్పన సంస్థలు ఈ నెట్‌వర్క్‌లోకి వచ్చా రని, దేశంలోని 600కుపైగా నగరాలుపట్టణా లకు సైతం ఓఎన్డీసీ విస్తరించిందన్నారు. సుమారు 1100కుపైగా నగరాల్లోని వినియోగ దారులు నెట్‌వర్క్‌ద్వారానే ఇపుడు లావాదేవీలు చేస్తుండటం శుభపరిణామంగా అన్నారు. అలాగే ఏడువేలకుపైగా రైతు ఉత్పత్తుల సంస్థలు ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వచ్చాయని మొత్తం 35 లక్షలమంది రైతులు భాగస్వాములవడం సంతోషకరమని పియూష్‌గోయల్ పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఇలోని 50శాతం లబ్దిదారులు ఈ నెట్‌వర్క్‌ను ఆధారంగాచేసుకున్నారని, ఎంఎస్‌ఎంఇ టీమ్(ఎంఎస్‌ఎంఇ టీమ్ ఎనేబుల్‌మెంట్ అండ్ మార్కెటింగ్ ఇనీషియేటివ్) ఇపుడు ఐదులక్షల ఎంఎస్‌ఎంఇ సంస్థలను ప్రోత్సహిస్తోందని, ప్రత్యేకించి మహిళలే యజమానులుగా ఉన్న సంస్థలను ప్లాట్‌ఫామ్‌పైకి ప్రోత్సహిస్తుండటం మహిళా పారిశ్రామిక వేత్తలను మరింత ప్రోత్సహించినట్లవుతుందని కేంద్ర వాణిజ్యమంత్రి అన్నారు.

## జల్గావ్‌లో కారు హారన్ మోగించడంపై ఘర్షణ

### వాహనాలు, దుకాణాలకు ఆందోళనకారుల నిప్పు

**ముంబయి, జనవరి 2:** కారు హారన్ మోగించడంపై రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో అల్లర్లు చెలరేగాయి. పలు షాపులు, వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో కర్ఫ్యూ విధించారు. ఈ ఘర్షణకు సంబంధించి ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూ ఇయర్ సందర్భంగా పలాధి గ్రామంలో రెండు వర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రి కారు డ్రైవర్ హారన్ మోగించి దారి ఇవ్వాలని కోరాడు. దీంతో రెండు వర్గాల మధ్య వాగ్వాదం తీవ్రమై ఘర్షణకు దారి తీసింది.

ఈ నేపథ్యంలో పలు షాపులతో పాటు వాహనాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. కాగా, ఈ సమాచారం తెలుసు కున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకున్నారు. అదనపు పోలీసు సిబ్బంది, స్టేట్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌తోపాటు అల్లర్ల నియంత్రణ బృందాలనుమోహరించారు. ఆ ప్రాంతంలో మూడు రోజులపాటు కర్ఫ్యూ విధించారు. ఈ ఘర్షణలకు సంబంధించి 25 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

మరోవైపు మంత్రి గులాబ్‌రావ్‌పాటిల్ కాన్వాయ్‌లోని కారు డ్రైవర్ హారన్ మోగించడం ఈ ఘర్షణకు కారణమని మహారాష్ట్రలోని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ గొడవకు ఆ మంత్రి బాధ్యత వహించాలని, ఈ సంఘటనపై దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశాయి.



## బీహార్, కేరళ గవర్నర్ల బాధ్యతల స్వీకారం

**పాట్నా/తిరువనంతపురం, జనవరి 2:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఐదు రాష్ట్రాలకుకొత్త గవర్నర్లను నియమించిన సంగతి తెలిసిందే. వీరిలో కేరళ గవర్నర్ మహ్మద్ ఆరిఫ్‌ఖాన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించింది. గురువారం ఆరిఫ్ మొహ్మద్‌ఖాన్ బీహార్‌గవర్నర్‌గా పదవీప్రమాణం చేసారు. అలాగే బీహార్ గవర్నర్‌గా పనిచేసిన రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించడంతో అర్లేకర్ కూడా గురువారం రాజ్‌భవన్‌లో ప్రమాణం చేసారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించింది. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మహ్మద్‌ఖాన్; కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరామ్ గవరనర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్,మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లాను నియమించింది. గతనెల 24న రాష్ట్రపతి భవన్ నోటిఫికేషన్ కూడా జారీచేసినసంగతి తెలిసిందే.

## రూ. ఆరువేల కోట్ల పోంజీ స్కామ్‌లో చిక్కుకున్న క్రికెటర్లు

**అహ్మదాబాద్, జనవరి 2:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పోంజీస్కీం స్కామ్ ఇపుడు క్రికెటర్లను సైతంచుట్టుకుంటున్నది. బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని ప్రజలను మోసం చేసి రూ. 6వేల కోట్లను సేకరించిన బిజెడ్‌గ్రూప్ సిఇఒ భూపేంద్రసింగ్‌ఝులాను ఇప్పటికే గుజరాత్ సిఐడి అదుపులోకి తీసుకుంది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌తోపాటు సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్‌శర్మ వంటి పలువురు క్రికెటర్లు ఈ స్కీంలో పెట్టుబడులు పెట్టినట్లు బయటకు పొక్కింది. బిజెడ్ గ్రూప్ రూ.450 కోట్లకు సంబంధించిన లావాదేవీలపై ఇపుడు సిఐడి ఆరాతీస్తోంది. గుజరాత్ క్రికెటర్లకు సమన్లు జారీచేయాలని నిర్ణయించింది. అహ్మదాబాద్ మిర్రర్ అనే పత్రిక ఈ కుంభకోణం వెలికితీసింది. ఈమొత్తంలో గిల్ రూ.1.95 కోట్లు పెట్టుబడిపెట్టినట్లు వివరించింది. మిగిలిన క్రికెటర్లుకూడా తక్కువ మొత్తాలు ఇన్వెస్ట్‌చేసారు. ప్రస్తుతం శుభమన్‌గిల్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. అది ముగిసి భారత్‌కు వచ్చాక గిల్‌కు సమన్లు జారీచేసి విచారణ చేపడతారు. గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలప్రజలను ఎక్కువ వడ్డీ ఇస్తామని నమ్మించి కోట్లరూపాయలు సమీకరించినట్లు భూపేంద్రసింగ్‌పై అభియోగాలను సిఐడి నమోదుచేసింది.

# రైతులను మాఫియాగా చూస్తున్న కేంద్రం

### ఉపన్యాసాలకే పరిమితం అవుతున్న బిజెపి: ఢిల్లీ సిఎం అతిశి మోర్లేనా ధ్వజం



**న్యూఢిల్లీ, జనవరి 2:** పంజాబ్ సరిహద్దుల్లో నిరవధిక దీక్ష నిర్వహిస్తున్న రైతు నేత దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుంటే వారికిచ్చిన డిమాండ్లను నెరవేర్చాల్సింది పోయి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని కేంద్రంపై ఢిల్లీ సిఎం అతిశి మోర్లేనా ధ్వజమెత్తారు. వెంటనే రైతు నాయకులతో చర్చలుజరిపి దల్లేవాల్ నిరవధిక దీక్షను వెంటనే విరమింపచేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ విడుదలచేసిన లేఖపై ఆమె స్పందించారు. బిజెపిహయాంలో రైతులకు ఎదురైన సమస్యలు గతంలో ఎన్నడూలేవని రైతు పరిస్థితి అత్యంత దయనీయంగా బిజెపి హయాంలోనే ఉందని అన్నారు. రైతులను మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం తరహాలో పరిగణిస్తోందని, అహింసపై ఉపన్యాసాలిస్తున్న కేంద్రం రైతు నేత నిరవధిక దీక్షపై ఎందుకు ఫోకస్ పెట్టలేదని అన్నారు. చౌహాన్ తన లేఖలో ఆప్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తప్పుపట్టారు. ఆప్‌ప్రభుత్వం ఢిల్లీలో రైతుల సమస్యలపట్ల ఎన్నడూ శ్రద్ధ చూపించలేదన్న చౌహాన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన అతిశి పంజాబ్‌లో రైతులు ఆమరణ దీక్షను కొనసాగిస్తున్నారని వారి సమస్యలపై కేంద్రం తీసుకున్న చర్యలేమిటని ఆయన ప్రశ్నించారు.

సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాల సంయుక్త ఆధ్వర్యంలో పంజాబ్ ఢిల్లీ మధ్య శంభు, ఖన్నౌరి సరిహద్దుల్లో గత ఏడాది ఫిబ్రవరి 13వ తేదీనుంచి నిరవధిక దీక్షను నిర్వహిస్తున్నారని ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంవల్లనే వారు దీక్షను కొనసాగించాల్సి వస్తోందని అతిశి పేర్కొన్నారు.

## చిన్మయ్‌కృష్ణదాస్‌కు బెయిల్ నిరాకరణ

**చట్టోగ్రామ్, జనవరి 2:** ఇస్కాన్ మాజీ నేత, చిన్మయ్ కృష్ణదాస్‌కు చట్టోగ్రామ్‌లోని కోర్టు బెయిల్ నిరాకరించింది. గురువారం చట్టోగ్రామ్ మెట్రోపాలిటన్ సెషన్‌కోర్టులో పటిష్ట భద్రత మధ్య ఈకేసులో విచారణ జరిగింది. విధ్వంసం కేసులో ఇరుపక్షాల మధ్య దాదాపు అరగంట సేపు వాదోపవాదాలు జరిగిన తర్వాత మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి మహ్మద్ సైపుల్ ఇస్లామ్.. చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించినట్లు మెట్రోపాలిటన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్వోకేట్ మోఫిజుర్ హక్ భూయియాన్ పేర్కొన్నారు. కాగా, గురువారం ఉదయం 11 గంటలకు చిన్మయ్ కృష్ణదాస్ బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా 11 మంది సుప్రీంకోర్టు న్యాయవాదులు హాజరయ్యారు.

అంతకుముందు గత నెల 3న సెషన్స్‌కోర్టులో జరిగిన బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా చిన్మయ్‌కృష్ణదాస్ తరఫున న్యాయవాది లేకపోవడంతో తదుపరి విచారణను గురువారానికి కోర్టు నిర్ణయించింది. గత యేడాది అక్టోబరు 25న చిట్టగాంగ్‌లో బంగ్లాదేశ్ జాతీయ పతాకం పైన కాషాయ పతాకాన్ని ఎగురవేశారన్న ఆరోపణపై ఇస్కాన్ చిన్మయ్ కృష్ణదాస్‌పై దేశద్రోహం కేసు పెట్టడంతో బంగ్లాదేశ్‌లో అల్లర్లకు, అశాంతికి కారణమైంది. ఈ సందర్భంగా గత నవంబర్ 25న కృష్ణదాస్ అరెస్టుతో నిరసనలు, ఆందోళనలు చెలరేగాయి. అలాగే చిన్మయ్ కృష్ణదాస్ మద్దతుదారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చెలరేగి విధ్వంసానికి దారితీసాయి. అదే నెల 27న చట్టోగ్రామ్ కోర్టు భవన సముదాయం బయట ఓ న్యాయవాది మరణిం చారు. దాంతో పరిస్థితులు మరింత విషమిం చడంతో ఆదిపురుష్ శ్యామ్‌దాస్, రంగనాథ్ దాస్‌బ్రహ్మచారి అనే మరో ఇద్దరు సన్యాసులను అదుపులోకి తీసుకున్నారని కోల్‌కతాకు చెందిన ఇస్కాన్ వర్గాలు తెలిపాయి.

## కేంద్రం వత్తాసుతో అక్రమ చొరబాట్లను అనుమతిస్తున్న బిఎస్‌ఎఫ్

### బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఆరోపణ



**కోల్‌కత్తా, జనవరి 2:** సరిహద్దుల్లోకి అక్రమ చొరబాటుదారులను బిఎస్‌ఎఫ్ దళాలు అనుమతిస్తున్నాయని, దీనివల్ల పశ్చిమ బెంగాల్‌ను నిస్తేజపరిచే కుట్రలుజరుగుతున్నాయని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. మణిపూర్ ఇతర ఈశాన్యప్రాంతాల్లోను, బెంగాల్ సరిహద్దుల్లో ఉన్న బిఎస్‌ఎఫ్ దళాలు దేశంలోకి అక్రమ దళాలను అనుమతిస్తున్నాయని ఆరోపించారు.

బిఎస్‌ఎఫ్ సిబ్బంది దేశ సరిహద్దుల్లో ఉన్న ఇస్లామ్‌పూర్; సీతాయి, చోప్రా ఇతర సరిహద్దు ప్రాంతాలనుంచి బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతిస్తున్నారని, వీరిసాయంతో రాష్ట్రాన్ని మరింత నిర్వీర్యం చేయాలని కుట్రలుచేస్తోందని ఆమె అన్నారు. రాష్ట్ర సచివాలయంలో పాలనాపరమైన సమీక్ష నిర్వహించిన మమతా అక్రమ చొరబాట్లపై తీవ్రంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న బ్లూప్రింట్ సాయంతోనే ఇదంతా జరుగుతోందని, అయితే గూండాలు భారత్‌లో ప్రవేశిస్తున్నాయని, సరిహద్దుల్లో రెండువైపులా కూడా శాంతియుత వాతావరణం కోరుకుంటున్నామని, బంగ్లాదేశ్‌తో మనకు మంచి సంబంధాలున్నాయని ఆమె అన్నారు. డిజిపి రాజీవ్‌కుమార్‌ను ఆదేశిస్తూ వెంటనే కఠిన కార్యాచరణ అమలుచేయాలని ఆదేశించారు. అలాగే కేంద్రానికికూడా ఘాటుగా లేఖలు రాయాలని నిర్ణయించారు.

టిఎంసి ప్రభుత్వంపై బాధ్యతను వేస్తూ కేంద్రం బిఎస్‌ఎఫ్‌ను పురిగొలుపుతోందని, డిజిపి వెంటనే ఈ అక్రమచొరబాటుదారులు వస్తున్న చోట కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు.

## అరెస్టు నేపథ్యంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు తన మద్దతు దారులకు సందేశం..

**సియోల్, జనవరి 2:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనను అరెస్టు చేసేందుకు దర్యాప్తు అధికారులు కోర్టు నుంచి అంగీకారపత్రాన్ని తెచ్చుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో యూన్ తన మద్దతుదారులకు సందేశమిచ్చారు. జనవరి 6 లోపు యూన్ సుక్ యోల్‌ను అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో యూన్ మద్దతుదారులు సియోల్‌లోని ఆయన నివాసం ఎదుట భారీగా మొహరించారు. వారిని ఉద్దేస్తూ యూన్ మాట్లాడారు. తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించి దేశాన్ని ప్రమాదంలో పడేసేందుకు పనిచేస్తున్న శక్తులపై చివరివరకు పోరాడతానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. మరోవైపు యూన్‌ను అరెస్టు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన తరఫు న్యాయబృందం హెచ్చరించింది. యూన్ సుక్ యోల్ మార్షల్ లా ప్రకటించడం పైనా దర్యాప్తు కొనసాగుతోంది. న్యాయవాదు లతో పాటు పోలీస్, రక్షణ మంత్రిత్వశాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన జాయింట్ టీమ్ అధ్యక్షుడిని విచారిస్తోంది. కాగా మూడు సార్లు విచారణకు పిలిచినా ఆయన హాజరు కాకపోవడంతో అధికారులు అరెస్ట్ వారెంట్ కోరుతూ కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అంగీకరించింది. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ దక్షిణ కొరియా అధ్యక్షుడు ఇటీవల ఎమర్జెన్సీ మార్షల్ లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రకటనను విరమించు కున్నప్పటికీ ఆయన తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# గాజాపై మళ్లీ జరిగిన దాడుల్లో పది మంది మృతి

### ముగ్గురు చిన్నారులు, మహిళలు, సైనిక అధికారులుసైతం మృతి



**గాజాసిటీ, జనవరి 2:** గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో పదిమంది చనిపోయారని పాలస్తీనా అధికారులు తెలిపారు. వారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారని, మరో ఇద్దరు హమాస్ అధీనంలోని పోలీస్ ఫోర్స్‌కు చెందిన ఉన్నతాధికారులు కూడా చనిపోయినట్లు ధృవీకరించింది. గురువారం ఉదయం వేళల్లోనే జరిగిన వైమానిక దాడిలో ఒక టెంట్‌ను ధ్వంసంచేసారని, ఇజ్రాయెల్ డిక్లేర్ చేసిన మానవతా ఆశ్రయం జోన్ మువాసిలో అక్కడ వందలాది మంది నిరాశ్రయులయినవారు నివసిస్తున్నట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు. ఇజ్రాయిల్ దాడిలోముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు, మరో ముగ్గురు చిన్నారులు కూడా చనిపోయారని గాజా పోలీస్ డిప్యూటి బ్రిగేడియర్ జనరల్ హోస్సన్ షావాన్ తెలిపారు. ఇజ్రాయెల్ మిలిటరీనుంచి ఈ ఆరోపణలపై తక్షణ స్పందన కూడా ఏమీ రాలేదు. గాజాలో హమాస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఇజ్రాయిల్‌తో ఘర్షణకు ముందునుంచి కూడా సుపరిపాలన అందిస్తున్నట్లు బ్రిగేడియర్ తెలిపారు. అయితే ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో అనేక ప్రాంతాల్లో పోలీసులు పూర్తిగా తొలగిపోయారు. దీనితో సాదా దుస్తుల్లో ఉన్న హమాస్ సెక్యూరిటీ సిబ్బంది ఇప్పటికీ ఈప్రాంతంలో గస్తీ తిరుగుతున్నట్లు ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. గత ఏడాది అక్టోబరులో ఇజ్రాయిల్‌పై నిర్వహించిన హమాస్ దాడిలో 1200 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది పౌరులే ఉన్నారు. అంతేకాకుండా 250 మందికిపైగా కిడ్నాప్‌చేసింది. వారిలో ఇప్పటికీ గాజా అధీనంలోనే ఉన్నారు. వారిలోమూడోవంతు మందిచనిపోయి ఉంటారని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్‌నిర్వహించిన దాడుల్లో 45 వేల మంది పాలస్తీనియన్లు చనిపోయారు. వీరిలో ఎక్కువగా మహిళలు, చిన్నారులే ఉన్నారు.

## ట్రాఫిక్ జామ్ నగరాల్లో బెంగళూరు టాప్!

**బెంగళూరు, జనవరి 2:** దేశంలోట్రాఫిక్‌జామ్ అంటే ముందుగా మనకు కర్ణాటక రాజధాని బెంగళూరునగరమే గుర్తొస్తుంది. స్వల్పదూరం వెళ్లడానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యకృత్యం. ఆసియాలోనే టాప్ పదినగరాల జాబితాలో ట్రాఫిక్‌జామ్ పరంగా బెంగళూరునగరం అగ్రస్థానంలో ఉంది. టామ్ టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ పది నగరాల జాబితాలో బెంగళూరు తొలిస్థానంలో ఉంది. పీక్ అవర్స్‌లో కేవలం పది కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయంపడుతోంది. టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా సుమారు 132గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు. దక్షిణ, ఉత్తర భారత దేశంలోని చాలా రాష్ట్రాలప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళతారు. ఐటి కంపెనీల్లో ఉద్యోగాలుచేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీనితో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలు చెక్‌పెట్టేందుకు పాలకులు ఎన్ని ప్రయత్నాలుచేసినప్పటికీ ఫలితాలు రావడంలేదు. పీక్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్ తప్పించుకోవడం అంటే లాటరీ గెలిచినంత సంబరంగా ఉంటుంది. బెంగళూరు తర్వాత పూణె రెండోస్థానంలో ఉంది. పదికిలోమీటర్ల దూరానికి 27.50 నిమిషాలుపడుతోంది. ఆ తర్వాత ఫిలప్పీన్స్‌లోని మనీలా 27.20 సెకన్లు, తైవాన్‌లోని తైచుంగ్ నగరంలో 26.50 నిమిషాలు, జపాన్‌లోని సప్పోరోలో 26.50 నిమిషాలు, తైవాన్‌లోని కావోసియుంగ్ నగరం 26 నిమిషాలు,జపాన్‌లోని నగోయా నగరం 24.20 నిమిషాలు, ఇండోనేసియాలోని జకార్తా నగరంలో 23.20 నిమిషాలు వరుసగా తర్వాతస్థానాల్లో ఉన్నాయి.

3-01pg6exHMNWJQE.qxd:3-01pg6exHMNWJQE.qxd 1/1/02 7:32 AM Page 1



# ఒక టీమ్‌లా పనిచేసి ప్రజల జీవితాలు మారుద్దాం

## అధికారుల సమావేశంలో సిఎం చంద్రబాబు




**విజయవాడ,డిసెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులు సహకరిస్తేనే ఏ ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సృజనాత్మక ఆలోచనా దృక్పథంతో ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిద్దామన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎన్నో ఆలోచనలు మేము చేస్తాం, వాటిని కార్యచరణలో పెట్టేదిశలో అధికారులు తమ అభిప్రాయాలను నిర్భయంగా తమతో పంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని ఆయా శాఖల్లోని కీలక అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు కొత్త సంవత్సరం సందర్భంగా కొద్ది సేపు ముచ్చటించారు. రోజువారీ సమీక్షలకు భిన్నంగా.... అధికారులతో నూతన సంవత్సరం సందర్భంగా అధికారులతో ఆయన సంభాషణ జరిపారు. తన ఆలోచనలు, ప్రాధాన్యతలు, లక్ష్యాలను సీఎం చంద్రబాబు అధికారులకు వివరించారు. అధికారుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం అంటూ అధికారులను ప్రోత్సహించారు. మనమంతా ఒక టీం.. కలిసి పనిచేద్దాం.. ప్రజల జీవితాలు మారుద్దాం అని వారికి సూచించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మీరు నాలో కొత్త సీఎంను చూస్తారు. ఏ నిర్ణమైన మీతో నేను చర్చిస్తాను, సాధ్యాసాధ్యాలపై మీ అభిప్రాయాలు తీసుకుంటున్నాను. మార్పు తేవాలనే సంకల్పానికి నూతనత్వం, సాంకేతికత జోడిస్తే శాఖల్లో అద్భుత ఫలితాలు సాధించవచ్చని అధికారులకు సిఎం ఉద్బోదించారు. సిఎస్, డీజీపీ, సిఎంవో అధికారులతో పాటు. వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా ఆయా అధికారులకు, వారి శాఖలో పనిచేసే ఉద్యోగులకు ముఖ్యమంత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కొత్త సంవత్సరం కొత్త ఉత్సాహంతో పనిచేద్దాం అని

> - పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంస్కరణల అమలు
> మార్పు తేవాలనే సంకల్పానికి నూతనత్వం, సాంకేతికత జోడిస్తే శాఖల్లో అద్భుత ఫలితాలు
> - కొత్త సంవత్సరం సందర్భంగా అధికారులతో ముఖ్యమంత్రి

పిలుపునిచ్చారు. ఒక పాజిటివ్ ఎనర్జీతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సిఎం అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పాలసీలకు సంబంధించి తన అనుభవాలను ముఖ్యమంత్రి గుర్తుచేసి వారిని మోటివేట్ చేశారు. 2025 సంవత్సరం లక్ష్యాలు ఏంటి, పనితీరు ఎలా ఉండాలనేది వారికి వివరించి కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ప్రతి శాఖలో కూడా రిజల్ట్ ఓరియంటెడ్ గా పని జరగాలని సిఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో సిఎం మాట్లాడుతూ ఖిఖిఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలో సంస్కరణలు అంటే పేదలకు వ్యతిరేకం అనే ప్రచారం ఉండేది. కానీ నాడు ధైర్యంగా సంస్కరణలు అమలు చేశాం. వెనుకడుగువేయకుండా కొత్త పాలసీలు తీసుకువచ్చి అమలు చేశాం. సంస్కరణలు పేదలకు వ్యతిరేకం కాదు.. పేదల జీవితాలు మార్చేవి అని నాడు తీసుకున్న నిర్ణయాలు నిరూపించాయి. అందుకే పేదల జీవితాలను మార్చే సంస్కరణల అమలులో ఎప్పుడూ చొరవ చూపుతాను. వాజ్ పేయి ప్రధాని గా ఉన్న సమయంలో రాష్ట్రంలో కూడా సంస్కరణలు మొదలుపెట్టాం. నేషనల్ హైవేల విషయంలో నాడు తీసుకున్న నిర్ణయంతో స్వర్ణచతుర్భుజి రోడ్లు వచ్చాయి. ఓపెన్ స్కై పాలసీ వల్ల విమానయాన రంగంలో అనూహ్య మార్పులు వచ్చాయి. పిపిపి విధానం వల్ల సంపద సృష్టి జరిగింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. నాడు హైదరాబాద్ లో చేసిన ప్రతి అభివృద్ధి నేడు అద్భుత ఫలితాలను ఇస్తోంధ్ది అని సిఎం అన్నారు. ఆయా నిర్ణయాల సమయంలో తాను ఎదుర్కొన్న విమర్శలను కూడా గుర్తుచేసుకున్నారు. అయినా సరే మంచి సంకల్పంతో తీసుకున్న నిర్ణయాల విభజన తరవాత మళ్లీ ఎపిలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. 2019లో ప్రభుత్వం కొనసాగి ఉంటే రాష్ట్రం ఎంతో పురోగతి సాధించేది. రాష్ట్రాల అభివృద్ధిలో సుస్థిర ప్రభుత్వం అనేది కూడా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. ప్రజలకు మేలు జరుగుతుంది"అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. "2024 ఎన్నికల్లో ప్రజలు తిరుగు లేని తీర్పు నిచ్చారు. ప్రభుత్వంపై అనేక ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయి. వీటిని నెరవేర్చే క్రమంలో అనేక నిర్ణయాలు తీసుకున్నాం.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సిఎస్ విజయానంద్

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు అంశాలపై ఆయనతో చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన కె.విజయానంద్ డీ.సీఎం క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర పాలనా యంత్రాంగం, వివిధ పథకాల అమలు తదితరంశాలపై ఆయనతో చర్చించారు. పలు అంశాలను సీఎస్‌ను అడిగి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. ఇక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సి.ఐ.డి. విభాగం అడిషనల్ డీజీపీ డా.ఎ.రవిశంకర్, ఆయన బృందం కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసింది. ఈ సందర్భంగా రవిశంకర్ సి.ఐ.డి. టీమ్ సభ్యులను ఉప ముఖ్యమంత్రివర్యులకు పరిచయం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన నీరబ్ కుమార్ ప్రసాద్ గారు ఈ రోజు సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నీరబ్ కుమార్ ప్రసాద్ గారికి జ్ఞాపిక అందించి సత్కరించారు.



# సాంస్కృతిక వైభవ పునరుద్ధరణ కోసం

# కళలను ప్రోత్సహించాలి

## జాతీయస్థాయి నాటికల పోటీలలో వక్తలు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతిపనిధి:** అంతరించిపోతున్న భాషలను కాపాడటంతోపాటు భారతీయ, సాంస్కృతిక, సాహిత్య వైభవాన్ని కాపాడటమే లక్ష్యంగా కళలను ప్రోత్సహిద్దాం లక్ష్యంగా అజోవిభ కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహిస్తుంది. గురువారం నుండి విజయవాడలో ప్రారంభమైన ఈ పోటీలు ఈ నెల ఐదవ తేదీ వరకు జరుగుతాయి. వీటికి అనుసరణగా సాహిత్య సదస్సులు, విశిష్ట వ్యక్తులకు గౌరవ పురస్కారాల ప్రదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అజో విభకందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ (యుఎస్ఎ) తెలిపారు. 1993లో ఏర్పడిన అజోవిభ కందాళం ఫౌండేషన్ అప్పటి నుండి అనేక సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తోందన్నారు. 32 సంవత్సరాలుగా "ప్రతిభా మూర్తి జీవితకాల సాధన సత్కారోత్సవంలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అనేక నగరాల్లో నిర్వహిస్తున్నామన్నారు. సృజనాత్మక ప్రతిభను కనబర్చిన ప్రతిభామూర్తులను సత్కరించుకోవడం తమకు గర్వకారణమన్నారు. 2003 నుంచి సంస్కృతాంధ్ర భాషల్లో కృషి చేసిన వారికి "విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారం, "సరిలేరు నీకెవ్వరు విశిష్ట పురస్కారంలను అందజేస్తున్నామన్నారు. అజోవిభకందాళం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.వి.రామానుజాచార్యులు మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా తెలుగు సాహిత్యం, తెలుగు సంస్కృతి మరింత వ్యాప్తికోసం కృషిని కొనసాగిస్తున్నామన్నారు. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి కృషి చేస్తున్నామన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్ గుండు నారాయణరావు మాట్లాడుతూ అజోవిభ కందాళం ఫౌండేషన్ తమ సంస్థతో కలిసి విజయవాడలో ఇలాంటి కార్యక్రమం నిర్వశించడం సంతోషంగా ఉందన్నారు. 32 మంది నిష్ణాతులైన సాహితీవేత్తలు, విశేష నటనా అనుభవం ఉన్న ఎందరో కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. తెలుగు డ్రామా నిర్వాహకులు డి.రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం, సాంస్కృతిక రంగానికి ఆరు దశాబ్దాలుగా సేవలందిస్తున్న అప్పాజోస్యుల సత్యనారాయణ, ఆచార్య డిఎస్ఎన్‌మూర్తిలను గురువారం ఉదయం 11 గంటలకు బాలోత్సవ భవనంలో ఘనంగా సత్కరిస్తున్నామన్నారు. రంగస్థల ప్రముఖులు, సినీ ఆర్టిస్ట్ వైఎస్ కృష్ణేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని కేంద్రమైన విజయ వాడలో ఇంత పెద్దఎత్తున సాంస్కృతిక ఉత్స వాలు ఏర్పాటుచేయటం అభినందనీ యమ న్నారు. ఉత్సవాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ జి.వి. రంగారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషలు, సాంస్కృతిక వైభవాలను కాపాడటానికి అజోవిభ కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదికలు కృషిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధి చలసాని కృష్ణప్రసాద్ పలువురు నాటక రంగ, సినీ, సాహిత్య ప్రముఖులు పాల్గొన్నారు. విజయ వాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె చుక్కపల్లి పిచ్చయ్య ఎసి ఆడిటోరియం)లో గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభ సభ జరిగింది. సాయంత్రం. 6.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన కళాంజలి కళాకారుల "అన్నదాత నాటిక ప్రదర్శన రాత్రి 8 గంటలకు రెండో ప్రదర్శనగా వేదాంతం నాటిక ప్రదర్శించారు.

# పెన్నేపల్లి వద్ద స్టీల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

## - ఒకరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం

**నాయుడుపేట (పెళ్లకూరు), జనవరి 2 ప్రభాతవార్త:** పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఉన్న అగర్వాల్ స్టీల్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పరిశ్రమలోని బాయిలర్లు పేలిపోవడంతో పెద్దఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురు కార్మికులు చికిత్సలు పొందుతున్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పరిశ్రమలోని కార్మికులు హాహాకారాలు చేశారు. అయితే ఈ ఘటనలో మొత్తం ఆరుగురు గాయపడ్డారు. వీరిలో సిపాయిలాల్, రవిబార్వాస్, సోను అనే కార్మికుల పరిస్థితి విషమంగా ఉండటంతో నాయుడుపేట ప్రభుత్వాసుత్రిలో ప్రథమ చికిత్సల అనంతరం నెల్లూరుకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్సల నిమిత్తం చెన్నైకి తరలించారు. వీరిలో సిపాయిలాల్ (30) అనే కార్మికుడు చెన్నైలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రవిబార్వాస్, సోను అనే కార్మికుల పరిస్థితి విషమంగా ఉంది. సుమారు 25 టన్నుల సామర్థ్యం ఉన్న కాలం చెల్లిన ఫర్నెస్ బాయిలర్ ప్రమాదవశాత్తు భారీ విస్ఫోటనం చెంది, దాని నుంచి పెద్దపెద్ద శబ్దాలతో మంటలు ఎగిసిపడినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న విస్ఫోటనంతో మంటలు, శబ్దాల కారణంగా గ్రామంలోని ఇళ్లలో వస్తుసామగ్రి కింద పడిపోయి గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సిఐ సంగమేశ్వరరావులు ఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

# రజకవృత్తిదారులకు అండగా ఉంటాం

## - ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి



రజక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టరుల ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**విజయవాడ,జనవరి2,ప్రభాత వార్తప్రతినిధి:** రజకు వృత్తిదారుల అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి తెలిపారు. నగర శివారుల్లో గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రజక ,సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్ గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇలా ఎంపికైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వృత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 201419 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, రథోత్సవాలను వైభవంగా నిర్వహించాలి:ఎమ్మెల్యే వరప్రసాద్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 2, ప్రభాతవార్త..** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ ్మనరసిం హస్వామి కళ్యాణ రథో త్సవ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అధికారులకు సూచించారు. అంతర్వేది శ్రీలక్ష్మీ ్మనరసిం హస్వామి వారి కల్యాణం షెడ్డులో గురువారం ఏర్పాటుచేసిన ఉత్సవాల సమీక్షా సమావేశం అమలాపురం ఆర్డీవో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లుపై గురువారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రసంగిస్తూ ఫిబ్రవరి 4 నుండి 13 వరకు నిర్వహించే ఉత్సవాల్లో అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఉత్సవాల ఏర్పాట్లలో ప్రతి ఒక్కరూ తమ విధులు నిర్వహిస్తూ ప్రతీ భక్తునికి స్వామివారి కల్యాణం తిలకించడంతో పాటుగా స్వామి వారిని దర్శించుకుని సురక్షి తంగా ఆధ్యాత్మిక భావం తో ఇంటికి వెళ్లే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిబ్రవరి 7 న కల్యాణం, ఫిబ్రవరి 8న రథోత్సవం, ఫిబ్రవరి 12న చక్రస్నానం (సము ద్ర స్నానం,) ఫిబ్రవరి 13న తెప్పోత్సవం వంటి ప్రధాన ఘట్టాలపై సమీక్షి ంచారు. ఆర్డీవో కె. మాధవి మాట్లాడుతూ ఉత్సవాలను ఉత్సాహంగా విధుల కోసం కాకుండా భక్తి సేవా దృక్పథంతో చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆమె సూచించారు. ఆలయ ప్రాంగణంలో జరిగే కల్యాణం, దర్శనాలకు భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. దక్షి ణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 4 నుంచి ఫిబ్రవరి 13 వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించా లన్నారు. ప్రతి ఏటా మాఘ మాసం శుద్ధ సప్తమి నుంచి బహుళ పాడ్యమి వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, మాఘ శుద్ధ దశమి నాడు స్వామివారి కళ్యాణం, ఏకాదశి నాడు స్వామి వారి రథోత్సవం జరుగు తాయన్నారు.

# ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

## - మూడు ఎర్రచందనం దుంగలు స్వాధీనం
## - అడవిలోని మరికొంత మంది కోసం టాస్క్ ఫోర్సు తీవ్రంగా గాలింపులు

**తిరుపతి కార్పొరేషన్, జనవరి 2 ప్రభాతవార్త :** శ్రీవారిమెట్టు సమీపంలో ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీలు జి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్‌ల మార్గనిర్దేశంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ టి. విష్ణువర్ధన్ కుమార్ టీమ్ బుధవారం చంద్రగిరి మండలం, బాకరాపేట రేంజిలోని నాగపట్ల బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. వీరు శ్రీవారిమెట్టుకు పడమర వైపుకు చేరుకునే సరికి ముగ్గురు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వీరిని హెచ్చరించి చుట్టుముట్టే సరికి ఒక వ్యక్తి దుంగను పడేసి పారిపోగా, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడ మూడు దుంగలను సేకరించి, అరెస్టు చేసిన ఇద్దరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. వీరిపై టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

# మొబైల్ కేన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## - కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు ఉచితంగా కేన్సర్ నిర్ధారణ పరీక్షలు



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృష్ణా జిల్లా పరిధిలో ప్రజలకు సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ను గురువారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గారి చొరవతో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (భెల్) సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ. 2 కోట్ల నిధులతో ఈ వాహనాన్ని ఏర్పాటు చేసింది. ఈ వాహనం కృష్ణా జిల్లా పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవలు అందించనుంది. మహిళల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్క్రీనింగ్ టెస్టులు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉన్నాయి. ఈ వాహనంలో ఏడు రకాల పరికరాలు అమర్చారు. వారంలో మూడు రోజులపాటు ఒక మండల పరిధిలోని గ్రామాల్లో సంచరిస్తూ అల్ట్రా సౌండ్, మొమోగ్రామ్, రక్త పరీక్షలు, ఎక్స్ రే, కెమికల్ అనాలసిస్, కొలస్కోపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. ఈ సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వ్యాన్ ద్వారా ఏడాదికి 40 వేల మరణాలు అరికట్టవచ్చని వైద్య నిపుణులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రజల కోసం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిన భెల్ కంపెనీ ప్రతినిధులను, చొరవ చూపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి గారిని ఈ సందర్భంగా ప్రవన్ కళ్యాణ్ గారు అభినందించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి తక్షణం చికిత్స అందించేందుకు ఈ వాహనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ గారు, మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ గారు, వర్ల కుమార రాజా గారు, శ్రీ కాగిత కృష్ణప్రసాద్ గారు, శ్రీ వెనిగెండ్ల రాము గారు, శ్రీ బోడే ప్రసాద్ గారు, యార్లగడ్డ వెంకట్రావు గారు, కృష్ణా జిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ గారు, రాష్ట్ర మెడికల్ డెవలప్మెంట్ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారులు, జిల్లా జనసేన నాయకులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్గించాలి: చట్టాలు చేయాలి

## శ్రీకాళహస్తిలో చైతన్య ర్యాలీ

**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** హిందూ దేవాలయాలకు స్వయంప్రతి పత్తి కల్గించాలని ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని ధర్మాచార్యులు రూపొందించిన విధి విధానాలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 5 విజయవాడలోజరుగు హైందవ శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈ సభకు భారీ ఎత్తున జనాన్ని సమీకరించాలని కోరూతూ చైతన్య ర్యాలిని గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో నిర్వహించారు. భారీ ర్యాలిని కోలా ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. హిందువుల మనోభావాలను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి: సమాజంలో అత్యధిక శాతం ఉన్న హిందువుల మనోభావ వాలను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని కోలా ఆనంద్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఇటీవల టిటిడిలో పవిత్రమైన లడ్డు ప్రసాదాలకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా హిందువులకు దిగ్భ్రాంతిని కల్గించిందన్నారు. దేవాలయాల నిర్వహణలో హైందవేతరులను భాగస్వాముల్ని హిందువుల విశ్వాలను దెబ్బతీస్తున్నారన్నారు.


# మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ, జనవరి2, ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో పాలనపరంగా సాంకేతిక ఆవిష్కరణలకు అవకాశం కల్పించిన దివంగత మాజీ ప్రధాని నరసింహారావు చారిత్రక పురుషుడని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సీనియర్ జర్నలిస్ట్ అప్పరుసు కృష్ణారావు, మాజీ ప్రధానమంత్రి శ్రీ పీ.వీ.నరసింహారావు దేశానికి చేసిన సేవలు, ఆయన రాజకీయ జీవితం గురించి తెలిసేలా రచించిన పాములపర్తి వెంకట నరసింహారావు పుస్తకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా చంద్రబాబు సమకాలీన చరిత్రలో చెప్పుకోదగ్గ రాజకీయ నేత, ఆర్థిక సంస్కర్త అయిన పీవీ నరసింహారావు 18 భాషలు తెలిసిన మేధావి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఆయన గురించి ఈ తరం తెలుసుకునేలా సరళమైన భాషలో సంక్షిప్తంగా రాశారంటూ అప్పరుసు కృష్ణారావు గారిని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. సీఎంకు పుస్తకం అందజేసిన వారిలో అప్పరుసు కృష్ణారావుతో పాటు సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు గారు, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఉన్నారు.



# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలలో కుంభాభిషేకం



**శ్రీకాళహస్తి,జనవరి 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యం లో వచ్చేనెల 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని ఇందుకు పూర్తి అయిన మండపాలు, దేవాలయాల కుంబాభిషేకం ఈ నెల 20 నిర్వహించుటకు ఆలయ అర్చకులు సూచించారని ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి గురువారం వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం శైవ క్షేత్రంగా ప్రసిద్ది చెందిందన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల నిర్మాణం వివిధ దశల్లో ఉండేదన్నారు. అయితే ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి చొరవ చూపి కాంట్రాక్టర్లను చైతన్యవంతుల్ని చేసి పనులు పూర్తి చేయించారని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగ పట్టణ నడిబొడ్డులో ఉన్న కుమారస్వామి తిప్పవద్ద దిగువ భాగాన వినాయక మండపం పురాతనమైనది కాబట్టి దానిని తొలగించి రూ.24లక్షలతో మండపం పునర్నిర్మాణం జరిగిందన్నారు. దానిని ఈ నెల 20 న కుంబాభిషేకం జరపనున్నట్లు వివరించారు. అలాగే సుమారు 10 సంవత్సరాల నుంచి నిర్మాణానికే పరిమితమైన రూ.1.25కోట్లు అంచనాల వాహనాల మండపంను పూర్తి చేయించారన్నారు. ఈ మండపం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల్లో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఈ మండపం నిర్మాణం పూర్తి అయ్యిందని దానిని ఈనెల 20 న కుంబాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు.

కాగా శ్రీకాళహస్తీశ్వరుని అనుబంధమైన హర హర తీర్థంలో పురాతన కాలం నాటి స్వామి అమ్మవార్ల ఆలయాలను రూ.50లక్షలతో జీర్ణోద్ధారణ గావించారని వాటి కుంబాభిషేకం కూడా నిర్వహించుటకు ఆలయ అర్చకులు వివరించారు.

వెంటనే ఏర్పా టుకు ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించామన్నారు. ఈ నెల 19, 20వ తేదుల్లో కుంబాభిషేకాల సంబరాలు ఏర్పాటు చేసినట్లు ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. ఇందుకు సన్నాహాలు చేపట్టినట్లు వివరించారు.


విశాఖ పోర్టు, ఆర్ .వి.ఎన్.ఎల్ మధ్య రూ.300 కోట్ల ఒప్పందం
వివరాలు 8లో..




భారతీయ కళారూపాల సంరక్షణ అవసరం
అమెరికన్ ప్రొఫెసర్
వివరాలు 8లో..




## ప్రధాని మోదీ పర్యటనకు

# ముమ్మర ఏర్పాట్లు

**8వ తేదీన అనకాపల్లి జిల్లాలో రూ.85 వేల కోట్ల పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన**



**విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖ పర్యటన ఖరారైనట్టు జిల్లా యంత్రాంగానికి సమాచారం అందింది. ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్‌కళాశాల మైదానానికి చేరుకుంటారు. ఈ వేదిక మీద నుంచి 85 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్ టి పి సి , ఏపీ జెన్కో, గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిటల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన జరగనుంది. అలాగే రైల్వేజోన్ పరిపాలన భవనాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారు. ఇదిలా ఉండగా విశాఖలో ప్రధాని పర్యటనను పురస్కరించుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం విశాఖలో అధికారులు, కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా తెలుసుకోనున్నారు .ఉదయం ఉత్తరాంధ్ర జిల్లాల సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్లు, ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గం.లకు కలెక్టరేట్లో అధికారులు, కూటమి నేతలతో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. కాగా ప్రధాని మోదీ బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో అతిపెద్ద వేదికను సిద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి, విశాఖ జిల్లాలో నుంచి అధిక సంఖ్యలో జనం తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు అవసరమై ఏర్పాటులను చేస్తున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధాని మోదీ రోడ్డు మార్గంలో సంపత్ వినాయగర్ ప్రాంతానికి చేరుకుని అక్కడి నుంచి రోడ్ షోతో ఆంధ్ర యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి చేరుకుంటారు.



**ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు**

# పక్కాగా ఉండాలి

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి, జనవరి, 02, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా అదికారులతో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అచ్చుతాపురం, నక్కపల్లిలలో శంఖుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో నిర్వహించే బహిరంగసభ నుండి వర్చువల్ గాని నిర్వహిస్తారని, ఇక్కడి ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తారని తెలిపారు.

ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు

వివరాలు 8లో..

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

**దుర్గం రహదారి,వంతెన నిర్మాణాలు పరిశీలన**



**వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**



**గూడెం కొత్తవీధి, జనవరి, 02, ప్రభాతవార్త**

మండలంలో మారుమూల ప్రాంతాలు మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన అమ్మవారి దారకొండ పంచాయితీలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.దుర్గం, గొల్లపల్లి రహదారి,వంతెన పనులను పరిశీలించారు.వేగవంతంగా రహదారులు వంతెనల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో రహదారుల నిర్మాణాలతో ప్రజలకు రవాణా సౌకర్యానికి ఇబ్బందులు


వివరాలు 8లో..


## అబ్బురపరిచిన నేవీ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్

**లేజర్ షో అదుర్స్**

**మిరిమిట్లు గొలిపిన మందుగుండ సామాగ్రి**


వివరాలు 8లో..

## 4న నేవీ డేకి ముఖ్యమంత్రి రాక

**విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త**

భారత నావికాదళం 4న నిర్వహించే నేవీ డే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గోనున్నారు. మధ్యాహ్నం 2.35 హైదరాబాదు ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి 3.40 విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడనుండి సాయంత్రం 4: 40 గంటలకు ఆర్కే బీచ్ వద్దకు రోడ్డు మార్గం గుండా రానున్నారు. 6.10 గంటల వరకు నేవీ నిర్వహించే విన్యాసాలు ఆయన తిలకరిస్తారు. అనంతరం ఆయన 7.50 గంటలకు బయలుదేరి విమానాశ్రయాలు చేరుకొని అక్కడనుండి బేగంపేట్ విమానాశ్రయానికి వెళ్తారు.



## విశాఖ క్రీడాకారిణికి 'అర్జున్' అవార్డు

**అభినందించిన విశాఖ ఎంపీ శ్రీభరత్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు**



**విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త**

: జాతీయ క్రీడా పురస్కారాలలో విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజీ కి అర్జున్ అవార్డు లభించింది. అత్యంత అరుదైన గౌరవం దక్కించుకున్న జ్యోతి కి పలువురు ప్రశంసలు



వివరాలు 8లో..

## గంజాయి నిందితుల అరెస్ట్



వివరాలు 8లో..

## ప్రీమియర్ లీగ్ పోటీలను ప్రారంభించిన ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త**

ఆరిలోవ మైదానం లో ఆరిలోవ ప్రీమియర్ లీగ్ పోటీలను వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ గురువారం ప్రారంబించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ లీగ్ పోటీలిలో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. పోటీలు ప్రారంభించిన అనంతరం ప్రణవ్ గోపాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. యువత ని ప్రోత్సహించడానికి ఈ తరహా పోటీలు ఎంత గానో దోహదపడతాయని అన్నారు. శనివారం తో ఈ పోటీలు ముగుస్తాయని నిర్వాహకులు యాసిన్, జగదీశ్ లు తెలిపారు. పెద్ద సంఖ్య లో క్రికెటర్స్ పాల్గొన్నారు.





**నేవీ రిహార్సల్స్‌లో అపశృతి**

8

## నెలరోజుల్లో రేవళ్లపాలెం టీడీఆర్‌లు

**భీమిలి ఎమ్మెల్యే గంటా ప్రకటన**



**మధురవాడ, జనవరి, 02, ప్రభాతవార్త**

చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న జీవీఎంసీ 6 వ వార్డు రేవళ్లపాలెం టీడీఆర్లను నెలరోజుల్లో అందజేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి గురువారం రేవళ్లపాలెంలో పర్యటించారు. 2014-19 మధ్యలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు హైవే నుంచి బక్కన్నపాలెం వెళ్లే మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టామని చెప్పారు. అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న విస్తరణ పనులను అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చిన ఇళ్ల డెబ్రిస్ తొలగించకుండా స్థానికులు ఆందోళన చేసినా గత ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. టీడీఆర్ లు మంజూరు చేసి సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నానని తెలిపారు. హైదారాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ మాదిరిగా మధురవాడ ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రణాళిక ప్రకారం మౌలిక సౌకర్యాలు కల్పించకపోతే మురికివాడలు తయారవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యపై స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపించిన సంపత్ కుమార్ లాంటి డైనమిక్ అధికారులు విశాఖకు అవసరమన్నారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, జీవన్ కుమార్, పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గుర్నాథ్, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోల్ మోడల్‌గా భీమిలి అభివృద్ధి

**త్వరితగతిన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**పక్కా ప్రణాళికతో మురికివాడల ప్రక్షాళన**

**జీవీఎంసీ సమీక్షలో ఎమ్మెల్యే గంటా**

**భీమిలి, జనవరి, 02, ప్రభాతవార్త**

అభివృద్ధిలో భీమిలిని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోనల్ ఆఫీస్ లో గురువారం జరిగిన జీవీఎంసీ సమీక్షలో ఆయన మాట్లాడుతూ భీమిలి మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు,

వివరాలు 8లో..



## ఐదు సంవత్సరాల్లో వంద సినిమాల్లో నటించా!

**సినీనటుడు సత్యసాయి శ్రీనివాస్**

**పాడేరు, జనవరి, 02, ప్రభాతవార్త**

గడిచిన ఐదు సంవత్సరాల్లో వంద సినిమాల్లో నటించానని వీటిలో 87 సినిమాలు విడుదల కాగా, మరో 15 సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయని సినీ నటుడు, విశాఖ ఉమ్మడి జిల్లా పూర్వ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సత్యసాయి శ్రీనివాస్ వెల్లడించారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్, విక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాల్లో కూడా నటించానని వెల్లడించారు. పాడేరు కాఫీ హౌస్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉమ్మడి జిల్లాలో 19 సంవత్సరాలు జిల్లాపరిషత్ సి ఇ ఓ గా డ్వామా పిడి గా,విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఇలా ఉమ్మడి జిల్లాలో వివిధ హెూదాల్లో జిల్లా అధికారిగా విధులు నిర్వహించానని తెలిపారు.2017 దర్శకుడు వంశీ డైరెక్షన్ లో తాను సినీరంగ ప్రవేశం చేసానని 2018 లో విడుదల అయిన ఎఫ్ -2 లో నటించానని చెప్పారు ఈ ఐదు సంవత్సరాల్లో వంద సినిమాల్లో



వివరాలు 8లో..

### విశాఖ పోర్టు, ఆర్ .వి.ఎన్.ఎల్ మధ్య
## రూ.300 కోట్ల ఒప్పందం

విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

సరుకు రవాణాకు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణలో సమగ్ర పరిష్కారానికి పోర్ట్ మరో ముందడుగు వేసింది. పోర్టు, నగరాన్ని కలిపే కూడళ్ల సమీపంలో రోడ్డు, రైలు రవాణాకు అవరోధాలను తొలగించేలా పోర్ట్ కు వచ్చే వాహనాలు ఎటువంటి ఆటంకం లేకుండా పోర్ట్ లోకి ప్రవేశించడం , నిష్క్రమించడానికి వీలుగా కొత్త ప్రాజెక్ట్ కు రూప కల్పన చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ తో రూ 300 కోట్ల విలువైన ప్రాజెక్ట్ కు సంబంధించి విశాఖపట్నం పోర్ట్ గురువారం పరస్పర అంగీకారాన్ని కుదుర్చుకుంది. పోర్ట్ చైర్ పర్సన్ డా.ఎం అంగముత్తు సమక్షంలో పోర్ట్, ఆర్వీఎన్ఎల్ ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా సీ-హార్స్ జంక్షన్ నుండి డాక్ ఏరియా వరకు ఫ్లైఓవర్ బ్రిడ్జి ని నిర్మించనున్నారు. సుమారు 300 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న 11 లెవెల్ క్రాసింగ్‌లను తొలగించి, సరుకు రవాణాను సాఫీగా కొనసాగించడానికి వీలుగా నిర్మించనున్నారు. ఇది పోర్టుకు వచ్చే ట్రాఫిక్ కు ఎక్కడా ఆటంకం లేకుండా నిరంతరాయంగా పోర్టుకు వెళ్లి, వచ్చేందుకు ఉపయోగపడుతుంది. ఈ వంతెన పొడవు 3.341 కిలోమీటర్లు రోడ్డు వెడల్పు రెండు లైన్ లకు 7 మీటర్లు, మూడు లైన్లకు 10.5 మీటర్లు చొప్పున ఉండనుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేశ్ కుమార్ దూబే, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

### భారతీయ కళారూపాల సంరక్షణ అవసరం
#### అమెరికన్ ప్రొఫెసర్

విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

భారతదేశ సంపన్న ,సాంస్కృతిక వారసత్వం విభిన్న సంప్రదాయాలు ఆధునిక ప్రపంచంలో ప్రమాదంలో ఉన్నాయని ఆందోళనను అమెరికా పండితులు, కెంట్ రచయిత డాక్టర్ రొక్సానా కామయని గుప్త వ్యక్తం చేశారు. "ఆధునిక భారతీయ కళలు %-% సాంప్రదాయాల పరిరక్షణ" అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డాక్టర్ గుప్త మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ కళారూపాలు దేశ సాంస్కృతిక సారాన్ని పరిరక్షించే ప్రధాన మూలాలని ముఖ్యంగా ఆధునిక భారతీయ కళలు మరియు సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయడంలో దోహదపడ్డాయన్నారు. భారతదేశ కళారూపాలలో అంతర్లీనంగా భారత తత్వశాస్త్రం మరియు యోగ, విలువలు నిండివున్నాయని ఇవి భారతదేశ గొప్పదనాన్ని అద్భుతంగా విశ్వవేదికపై ప్రతిబింబించగల రాయబారాలుగా పనిచేస్తాయన్నారు. భారతీయ నృత్యరూపాలు ప్రజల ఆలోచనాశక్తిని ప్రతిబింబిస్తూ, శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సును ప్రోత్సహించడంలో ప్రత్యేకంగా నిలుస్తున్నాయన్నారు. వేద కాలం నుంచి భారతదేశ సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్న వివిధ కళారూపాలు బ్రిటీష్ వారి పాలనలో సహితం చెక్కుచెదరలేదని, పైగా అమెరికా సహా ప్రపంచంలోని ఎందరినో ఆకర్షించాయన్నారు. భారతీయ కట్టుబొట్టు, సంస్కృతి పై నాడు భారతదేశంలో పనిచేసిన బ్రిటీష్ కుటుంబాల వారిపై ఆంక్షలు విధించారని ఆమె పేర్కొన్నారు. సంగీత నాటక అకాడమీ వంటి సంస్థల కారణంగా భారతీయ కళలు ఇప్పటికీ ప్రాభవాన్ని కోల్పోకుండా నిలిచి ఉన్నాయని చెప్పారు. భారతీయ యోగ, శాస్త్రీయ నృత్య సంప్రదాయాలు ఎన్నో శతాబ్దాలుగా పరస్పరం ముడిపడి ఉన్నాయని ముఖ్యంగా నృత్యంలో హస్తచలనాలు, భంగిమలు, కదలికలు యోగ , ధ్యానం తో ఉంటాయన్నారు. భారతీయ కళారూపాల పరిరక్షణలో యువత క్రమంగా ఆసక్తి కోల్పోతున్నారని, ప్రాధాన్యత డబ్బు సంపాదనపైనే పెరిగిపోతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పాశ్చాత్య దేశాల వారి కోసం , వారిచ్చే సంపదకోసం భారతీయ యువత అర్ధ రాత్రిళ్లు కూడా ఉద్యోగం చేయడాన్ని ఆమె ఎత్తి చూపారు. సాంప్రదాయ భారతీయ సినిమాలు మరియు ఆధునిక సినిమాల మధ్య తేడాను వివరించి, ఇటీవల వస్తున్న కొన్ని సినిమాలలో నేరస్తులను హీరోలుగా చూపడం సమాజంపై దుష్ప్రభావాన్ని చూపుతుందన్న ఆందోళన వ్యక్తం చేశారు. సినిమాలు సమాజ విలువలపై ప్రభావం చూపగల కళారూపాలుగా పరిగణించాలన్నారు. భారతీయ కళారూపాల పట్ల అవగాహన మరియు పరిరక్షణ సమాజాన్ని విలువలతో పరిపూర్ణంగా తయారు చేస్తుందని అని ఆమె వ్యాఖ్యానించారు. విద్యార్థులు భారతీయ కళలతో గాఢమైన అవగాహనతో పాటు అభిరుచి పెంచుకుని వాటిని నేర్చుకోవడం ద్వారా దేశ సంస్కృతిని కాపాడాలని డాక్టర్ గుప్త సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. మాల్యాద్రి అధ్యక్షత వహించారు. విద్యార్థి వ్యవహారాల విభాగం డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ నళిని విక్కిన తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితుల అరెస్ట్

నక్కపల్లి, జనవరి, 02, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు జంక్షన్ సమీపంలో 110 కిలోల గంజాయితో పట్టుబడిన ఇరువురు వ్యక్తులను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ ఎల్ రామకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు జాతీయ రహదారి అనుకుని ఉన్న శ్రీనివాస లాడ్జి వెనుక ఉన్న ఒక కారును ఇంచార్జ్ ఎస్సై రమేష్ తనిఖీ చేయగా ఆ కారులో 22 ప్యాకెట్లతో 110 కేజీలు గంజాయి ఒరిస్సా నుంచి రాజస్థాన్ కు తీసుకెళ్తూ మార్గమధ్యంలో ఆగడంతో ఆ విషయాన్ని గమనించి గుర్తించామని ,ఆ మేరకు విచారణ జరిపిన అనంతరం ఆ ఇరువురు వ్యక్తులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని చెప్పారు. ఈ గంజాయి పట్టుకునే విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రమేష్ ఇతర సిబ్బందిని అభినందించారు.

## నేవీ డే సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు



విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

నేవీ డే సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. 4వ తేదీన నేవల్ కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హోటల్ జంక్షన్ వరకు నౌకాదళ యుద్ధ విన్యాసాలు జరుగుతున్న సందర్భంగా ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 08గంటల వరకు సాధారణ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నగర పోలీస్ కమిషనర్ చెప్పారు. కలెక్టరేట్ జంక్షన్ నుండి నేవల్ కోస్టల్ బ్యాటరీ వరకు, నేవెల్ క్యాంటీన్ జంక్షన్ నుండి నావెల్ కోస్టల్ బ్యాటరీ వరకు, పంది మెట్ల జంక్షన్ నుండి నోవాటెల్ హోటల్ వరకు, సెంటర్ ఫ్లెట్ నుండి హోటల్ వరకు, సిరిపురం జంక్షన్ నుండి బీచ్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ నుండి పాండురంగా పురం జంక్షన్ వరకు పాసులు లేని వాహనాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. అలాగే సిరిపురం నుండి బీచ్ వైపు వచ్చే సాధారణ వాహనదారులు ఆంధ్ర యూనివర్సిటీ ఇన్జినీరింగ్ గ్రౌండ్ నందు లేదా ఆంధ్ర యూనివర్సిటీ ఫుట్బాల్ గ్రౌండ్ లో గాని పార్క్ చేసుకొని కాలినడకన పార్క్ హోటల్ జంక్షన్కు చేరుకొని పార్క్ హోటల్ మీదుగా బీచ్ రోడ్ లోకి రాకుండా బీచ్ లోన ఉన్న ఎంక్లోజర్ లోనికి కాలినడకన వెళ్ళాల్సి ఉంటుంది. పార్క్ హోటల్ నుండి ఎటువంటి వాహనాలను బీచ్ రోడ్డులోకి అనుమతించబోమని సి.పి తెలియజేశారు.జోడిగుళ్ల పాలెం, ఎంవీపీ కాలనీ, కురుపాం టవర్స్ మీదుగా వచ్చు సాధారణ వాహనదారులు వారి యొక్క వాహనాలను ఎంవిపి గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకుని కాలినడకన పార్క్ హోటల్ జంక్షన్ కు చేరుకొని అక్కడి నుండి బీచ్ రోడ్డులోకి కాకుండా బీచ్ లో ఉన్న ఇంక్లోజర్ లోకి కాలినడకన వెళ్లాలని సూచించారు.పెదవాల్తేర్ నుండి వచ్చే వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో గల ఆంధ్ర యూనివర్సిటీ ఇంగ్లీష్ మీడియం గ్రౌండ్ వద్ద గాని పార్క్ చేసుకొని, కాలినడకన బీచ్ రోడ్ లోకి తమకు కేటాయించిన ఎంక్లోజర్ లోకి వెళ్ళాలని తెలిపారు.జగదాంబ జంక్షన్ నుండి వచ్చే వాహనదారులు, సెవెన్ హిల్స్ హాస్పిటల్ నుండి వచ్చే వాహనదారులు, కే జి హెచ్ వైపు నుండి వచ్చే వాహనదారులు కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో గల ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్ నందు లేదా జిల్లా పరిషత్ ఖాళీ ప్రదేశంలో గాని లేదా జూబ్లీ హైస్కూల్ గ్రౌండ్ నందు గాని పార్క్ చేసుకొని, కాలినడకన నావెల్ కోస్టల్ బేటరీ జంక్షన్ కు చేరుకొని, అక్కడ బీచ్ లో ఉన్న ఎంక్వైజర్ లోకి వెళ్ళాలి లోకి వెళ్ళవలసి ఉంటుంది. భీమిలి వైపు నుండి బీచ్ రోడ్ గుండా పార్క్ హెూటల్ వైపు వచ్చు సిటీ బస్సులు కామత్ హెూటల్ నుండి కుడి వైపుగా వెళ్లి ఉషోదయ జంక్షన్, ఏఎస్ రాజా కాలేజీ, ఎంవిపి డబుల్ రోడ్డు రోడ్ మీదుగా ద్వారకా బస్సు స్టేషన్ కు చేరుకోవాలి. జోడుగుల్లు పాలెం, %వీఎూ% కాలనీ, బీచ్ రోడ్డు గుండా నేవీ యుద్ధ విన్యాసాలు వీక్షించని సాధారణ వాహనదారులు కురుపాం టవర్స్ వద్ద కుడివైపుకు తిరిగి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా మద్దిలపాలెం జంక్షన్ కు, లేదా సిరిపురం జంక్షన్ కు చేరుకోవాలి. పార్క్ హెూటల్ జంక్షన్ వైపు ఎటువంటి వాహనాలను అనుమతించబడవని నగర పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## అబ్బురపరిచిన
## నేవీ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్

విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

యుద్ధ వాతావరణాన్ని తలపించేలా సముద్రంలో, గగనతలంలో నేవీ సిబ్బంది చేసిన విన్యాసాలు చూపర్లకు అబ్బురపరిచాయి. ఈనెల 4వ తేదీన సాగర్ తీరంలో నాది పేదల విన్యాసాలను ప్రదర్శించనున్నారు. ఇందులో భాగంగా తూర్పు నావికాతళం ఆధ్వర్యంలో ఇప్పటికి రెండుసార్లు రిహాల్సన్ విన్యాసాలు పూర్తి చేసే ఫుల్ డ్రెస్ గురువారం నిర్వహించారు. పెట్రోల్ బాంబు, ఏంజెల్ హెలికాప్టర్లు, చేతక్ హెలికాప్టర్ విన్యాసాలు ఆకాశంలో యుద్ధ వాతావరణం తలపించింది. సముద్రంలో దండగలు వ్యూహాలను తీర్పు కొట్టడం తోపాటు వారిని చాకృక్యంగా పట్టుకొని బంధించడం వంటి విన్యాసాలు చేశారు. ముఖ్యంగా ఆకాశంలో లేజర్ షో చూపర్లను ఆకట్టుకుంది. మందు గుండి సామాన్లు కాల్పులు రెండు కళ్ళు సరిపోవు అంటూ నట్లు కాల్చారు. శనివారం సాయంత్రం పూర్తిస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనన్నారు. ఈనెల 4 శనివారం కావడం తో ఎక్కువమంది సాగర్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని ఈ విన్యాసాలు చూసేందుకు వచ్చిన ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నేవీ అధికారులు పోలీసులు సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

## నేవీ రిహార్సల్స్‌లో అపశృతి

విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

నేవీ డే నీ ఈనెల నాలుగో తేదీ ఆర్కే బీచ్ లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం నేవీ ఫుల్ డ్రెస్ రిహాల్సన్ ను నిర్వహించింది . ఈ సందర్భంగా ఆకాశం నుండి పారాషుట్ ద్వారా నేలపైకి దిగే ప్రక్రియలో రెండు పారాషుట్స్ ఒకదానికొకటి ఢీకొనడంతో ఒక్కసారిగా వారు కుప్పకూలేరు. వీరు నీటిలో పడడం తో ఎటువంటి గాయాలు కాలేదు అని నావి సిబ్బంది తెలిపారు.

### వివేకానందనగర్‌లో పార్క్ అభివృద్ధి
## పనులకు శంకుస్థాపన



ఆరిలోవ, జనవరి, 02, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 10 వార్డ్ పరిధిలోగల వివేకానంద నగర్ లో ఉన్న పార్క్ అభివృద్ధి పనులకు గురువారం వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదగా పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 32 లక్షల జీవీఎంసీ నిధులతో పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమములో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, జనసేన వార్డ్ అధ్యక్షులు రాజా రమేష్, మద్దిల రాజేష్, కొండమ్మ , ప్రభ తదితరులు పాల్గొన్నారు

### కీలక మైలురాయి సాధించిన సిఆర్ఐ పంప్స్

విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త



పునరుత్పాదక ఇంధన పరిష్కారాలపై ఉన్న నిబద్ధతలో కీలక మైలురాయిని సాధించామని సిఆర్ఐ పంప్స్ సగర్వంగా ప్రకటించింది.మగేల్ త్యాలా సౌర్ కృషి పంప్ పథకం కింద 754 కోట్ల విలువైన 25వేల సోలార్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరా చేసేందకు ముంబయికి చెందిన మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో సిఆర్ఐ పంప్స్ అధికారికంగా ఎంప్యానెల్ అయింది. గ్రూప్ చైర్మన్ జి సందర్భంగా గ్రూప్ చైర్మన్ జి సుందరరాజన్ మాట్లాడుతూ సోలార్ పంపింగ్స్ సిస్టమ్స్ సరఫరా చేసేందుకు మమ్మల్ని ఎంచుకున్నందుకు గర్వపడుతున్నాం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి పెరుగుతున్న తరాలకు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం సోలార్ పంపులు అందించేందుకు సిఆర్ఐ పంప్స్ కట్టుబడి ఉంది అని అన్నారు.రాబోయే తరాలకు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించేందుకు పర్యావరణ కు సోలార్ పంపింగ్ సిస్టమ్స్ లాట్ ఆధారిత స్మార్ట్ ఆవిస్కరణలలో సరికొత్త ప్రమాణాల ఇది తన ఆదునిక పంపింగ్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా సుమారు 5,200మిలియన్ యూనిట్ల కేడబ్యూహెచ్ కర్బన్ ఉద్గారాల తగ్గింపు సహా అనేక గననీయమైన విజయాలను సిఆర్ఐ పంప్స్ అందుకుంది. ఇవన్నీ ఇందన ఆదా పర్యావరన సుస్థిరతకు అందిస్తున్న తోడ్పాటును నొక్కి చెప్తున్నాయి అన్నారు.


## అత్యధిక కంటి శస్త్రచికిత్సలు
### నిర్వహించిన శంకర్‌ఫౌండేషన్



మధురవాడ, జనవరి, 02, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలలో నాణ్యమైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్‌ఫౌండేషన్ ఐ హాస్పిటల్ నాయుడుతోట విశాఖలో గడిచిన సంవత్సరంలో అద్భుత పనితీరు కనపరిచి 33,175మందికి కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి ఘనత సాదించింది. ఇందులో 68శాతం కంటి రోగులను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ , డా.ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా కంటి పరీక్షలు కంటి శాస్త్ర చికిత్సలు నిర్వహించి పేదల జీవితాలలో వెలుగులు నింపి సమాజసేవలో శంకర్‌ఫౌండేషన్ ముందంజలో నిలిచింది. ఔట్సషెంట్‌స కు కంటి వైద్యం ద్వారా అంధత్వ నివారణకు కృషి చేసింది అని శంకర్‌ఫౌండేషన్ డిజిఎం కే బంగార్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంత అద్భుతమైన పనితీరును సాదించిన హాస్పిటల్ కంటి వైద్యులకు సిబ్బందికి మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కే రాధాకృష్ణన్ ప్రశంసించారు. అదేవిధంగా కంటి హాస్పిటల్ ఔట్ రీచ్ టీం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 505 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 34,305 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఉచిత రవాణా ద్వారా వారివారి కుగ్రామాలకు తరలించడం జరిగిందన్నారు. అనేక ఆధునిక కంటి వైద్య సదుపాయలు ఆసుపత్రి లో మౌలిక సదుపాయాలు ఆసుపత్రి లో మౌలిక సదుపాయలు సమకూర్చి రోగుల సేవలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. అత్యధిక ఉత్పదకతకు దోహదపడిరది. వేగవంతమైన చికిత్సలకు దారితీశాయి ఇది శాస్త్ర చికిత్స తర్వాత రోగులందరికీ నాణ్యమైన దృషి ని ప్రసారించడం జరిగిందన్నారు.

### 39వ వార్డులో ఎంవీడిఎమ్ స్కూల్ రెవెన్యూ సదస్సు




విశాఖపట్నం, జనవరి, 02, ప్రభాతవార్త

మత్యకార కమ్యూనిటీ భవనంలో జరిగిన రెవెన్యూ సదస్సులో దక్షిణ నియెఆజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన సమస్యలు పరిష్కారం కావడానికి ఒక వేదిక అని అన్నారు. ప్రజలందరికి మంచిపాలన అందజేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కార్పొరేట్ సాదిక్ , కూటమి వార్డు అధ్యక్షులు జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఆర్ఐలు రవెన్యు సిబ్బంది వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అదే ప్రాంతానికి చెందిన చింతకాయల వెంకటేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల పదహారువేల రూపాయలు ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో స్దానిక కార్పొరేటర్ కూటమి అధ్యక్షులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి తరలిరండి

గాజువాక, జనవరి, 02, ప్రభాతవార్త



గాజువాక బిజేపి కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన గురువారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5న విజయవాడలో జరుగబోయే హైందవ శంఖారావం సభకు అన్ని ప్రాంతాల నుండి స్వచ్ఛందంగా వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆన్ లైన్లో కేవలం విశాఖ నుంచే ఇరవై వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మంది నమోదు చేసుకున్నారని అన్నారు.నరసింగరావు మాట్లాడుతూ గాజువాక నుండి పదిహేను వందల మంది బస్సులు మరియు రైలులో బయలుదేరి వెలతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు , కృష్ణంరాజు , శశధరన్ పిళ్లై, రోహిణి, లలిత, రంగనాయకులు, గరికిన పైడిరాజు, నాగేశ్వరరావు, పేర్ల అప్పారావు, మహేష్, వరలక్ష్మీ, అనిత, ఈశ్వరరావు, కృష్ణారెడ్డి, బొత్స జగదీష్, సిరసపల్లి సత్యనారాయణ, సాలాపు నూకరాజు ,రమణ పాల్గొన్నారు.

### పురుషోత్తపురంలో
## భార్యాభర్తల ఆత్మహత్య
### ఆర్థిక ఇబ్బందులే కారణం

పెందుర్తి, జనవరి, 02, ప్రభాతవార్త



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోగల పురుషోత్తపురంలో యువ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపింది. గత కొంతకాలంగా దబ్బేరు సంతోష్, ఉష శ్రీ పురుషోత్తపురం గ్రామంలో కాపురం ఉంటున్నారు. ఉష శ్రీ తండ్రి బుధవారం ఫోన్ చేసిన ఆమె ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆమె బంధువులు కూడా ఫోన్ చేసినప్పుడు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఆమె తండ్రి తన కూతురి ఇంటికి వచ్చి చూడగా తలుపులు వేసి ఉన్నాయి, ఎంతకీ తలుపులు తెరవకపోవడంతో, స్థానికుల సహాయంతో పెందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు సహాయంతో తలుపులు పగలగొట్టగా భార్యాభర్తలు ఇద్దరూ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని విగత జీవులుగా కనిపించారు . ఉష శ్రీ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు జరిపిన ప్రాథమిక దర్యాప్తులో చనిపోయిన భార్య భర్తలకు పిల్లలు లేరని, అలాగే ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయని తేలింది. సంతోష్ ఒక ప్రైవేట్ మెడికల్ షాప్ లో పనిచేస్తుండగా ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ అయ్యి ఇంట్లోనే ఖాళీగా ఉంటున్నాడని ఉష శ్రీ తండ్రి తెలిపారు. పెందుర్తి పోలీసులు స్థానికుల నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి



పెందుర్తి, జనవరి, 02, ప్రభాతవార్త

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.నరసింగరాజు సూచించారు. స్టేషన్ పరిధిలోని గురువారం ఉదయం వాహనాలను తనిఖీ చేసి, వాహనదారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ప్రమాదాల నియంత్రణకు వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రంకెన్ డ్రైవ్, సెల్ఫోన్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. అదనపు సైలెన్సర్ల పై ప్రత్యేక దృష్టిసారించినట్లు చెప్పారు. పండుగ నేపథ్యంలో రద్దీని దృష్టిలో ఉంచుకొని వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ కు కేటాయించిన ప్రదేశాలలోనే వాహనాలను నిలుపుకునే విధంగా ఆయా దుకాణదారులు సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి ట్రాఫిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

### వాయిస్ ఆఫ్ యూత్ - 2024 విజేతలు వీరే



జగదాంబ, జనవరి, 02, ప్రభాతవార్త

ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో సాంస్కృతిక సంగీత సంస్థ మెలోడీ క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో సినీ గీతాలతో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శకుడు నిర్మాత దుగ్గివలస దివాకర్ హాజరయ్యారు . 2025 ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలను గాయని గాయకులను ప్రోత్సహించే దిశగా సినీ గీతాలతో నిర్వహించిన సంస్థ అధినేతలను ప్రశంసించారు . ఎం వి వి సత్యనారాయణ సన్మూర్తి అరుణ్ కాంత్ ఆశీస్సులు అందచేశారు . నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు పాల్గొని వివిధ తెలుగు చలనచిత్రాల లోని పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు . వాయిస్ ఆఫ్ యూత్ 2024 విజేతలుగా నిలిచిన యువతి యువకులకు అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలను ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ , కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కన్వీనర్ కదలి , వి ప్రభాకర్ , ఎంఎస్ మాధవ్ , ఎం పుండరీ కుమార్ వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు . ఆంగ్ల సంవత్సరాది వేడుకలలో భాగంగా అతిధుల సమక్షంలో కేక్‌కట్ చేయడం జరిగింది.

### శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తుల దీప హారతి

ఆనందపురం, జనవరి, 02, ప్రభాతవార్త



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులే స్వయంగా దీప హారతి ఇచ్చే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆలయ ధర్మ కర్త పైడా కృష్ణ ప్రసాద్ తెలిపారు. గంభీరం లోని పైడా కాలేజి ఆవరణలో ఉన్న ఆలయంలో ధనుర్మాసం 19 వ రోజు శుక్రవారం శ్రీ గోదా అమ్మవారికి, శ్రీ రంగనాథునికి పాసుర విన్నపంతో స్వయంగా సమర్పించిన దీప హారతితో శుక్రవారం భక్తుల చేతుల మీదుగా శ్రీ శరణ్య వేంకటేశ్వర స్వామి వారికి ఉదయం 6 గంటలకు విశేషం గా దీప హారతి ఇచ్చుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. మిగతా వివరాలకు 9505840101 నంబరు లో సంప్రదించాలని ఆయన కోరారు.

### పెంట గ్రామ రెవిన్యూ సదస్సుకు 34 దరఖాస్తులు.



పద్మనాభం, జనవరి, 02, ప్రభాతవార్త

మండలంలో పెంట గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో భూసమస్యలపై రైతుల నుండి 34 దరఖాస్తులు అందాయని తహాశీల్దారు కె.ఆనందకుమార్ చెప్పారు. తమకు అందిన ప్రతి దరఖాస్తుని అధికారులు పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారని ఆయన అన్నారు. అయితే ఈ నెల ఎనిమిదివ తేదీ వరకు ఈ సదస్సులు జరగనున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదల పావని, స్థానిక ఆలయాల ఈ.ఒ.నానాజీబాబు, ఆర్.ఐ.శ్యామల, వి.ఆర్.ఒ.లు శ్రీనివాసరావు,సర్వేయర్,రైతులు గొర్లె బంగారునాయుడు పాల్గొన్నారు.

### మొదటి పేజీ నుంచి

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు
## పక్కాగా ఉండాలి

తెలిపారు. అచ్చుతాపురంలో అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అదికారి షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ లకు వర్చువల్ ఏర్పాట్లు బాద్యతలు అప్పగించారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అదికారులకు అప్పగించి, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని తెలిపారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

తొలుగుతాయన్నారు.అన్ని మారుమూల ప్రాంతాలలో రహదారుల నిర్మాణాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.డోలి మోతలు రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రజలెవరు అధైర్య పడొద్దని భరోసా కల్పించారు.తిరుగు ప్రయాణంలో సప్పర్ల గ్రామంలో ఆసుపత్రిని పరిశీలించారు.ఆస్పత్రిలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నివేళలా ఆసుపత్రికి అందుబాటులో ఉండాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు.త్రాగునీటి సమస్యపై గ్రామస్తులు కలెక్టర్ కు తెలిపారు.ఆరకొరగా జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన పనులను పూర్తిస్థాయిలో చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు వాపోయారు. తక్షణమే త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.చట్రాపల్లి వరద బాధితులకు కేటాయించాల్సిన భూమి వివరాలపై ఆరా తీసారు. రెవెన్యూ సంబంధిత స్థలాలలో ఇల్లు నిర్మిస్తామని భరోసా కల్పించారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలున్న ప్రతి శుక్రవారం నిర్వహించు స్పందన కార్యక్రమంలో తెలియజేయాలన్నారు. మండలంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యలపై సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ క్రీడాకారిణికి 'అర్జున్' అవార్డు

అందజేస్తున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖపట్నానికి చెందిన అథ్లెట్ జ్యోతి యార్రాజి ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక అర్జున అవార్డు అందుకున్నందుకు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు.జ్యోతి ప్రస్థానం, క్రీడా విజయాలు విశాఖ నగరానికి గర్వకారణమే కాకుండా దేశవ్యాప్తంగా ఎంతో మంది యువ క్రీడాకారులకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. ఈ అవార్డు ఆమె అత్యుత్తమ క్రీడా ప్రయాణంలో మరొక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది. భవిష్యత్తులో మరింత విజయాలు సాధించి, భారతదేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. అర్జున్ అవార్డుకు అథ్లెట్ జ్యోతి యర్రాజీ ఎంపికవ్వడం తెలుగు ప్రజలకు గర్వకారణం అని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. ఆమె పట్టుదల, అంకితభావాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించిందని అన్నారు భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలు సాధించి, యువతకు స్ఫూర్తినివ్వాలి రవినాయుడు ఆకాంక్షించారు. భారత మహిళా అథ్లెట్, విశాఖకు చెందిన క్రీడాకారిణి యర్రాజీ జ్యోతి అర్జున అవార్డుకు ఎంపికవ్వడం తెలుగువారంతా గర్వించదగ్గ విషయమని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. జాతీయ క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మన తెలుగు బిడ్డను అర్జున అవార్డుకు ఎంపిక చేయడం సంతోషదాయకమన్నారు. ఈ అవార్డు అథ్లెట్ జ్యోతికి మాత్రమే కాదు మన తెలుగువారి విజయంగా భావించాలన్నారు. క్రీడల పట్ల ఆమెకున్న అంకితభావం, పట్టుదలకు ఈ అవార్డు మంచి ప్రోత్సాహమన్నారు. ఈ సందర్భంగా అర్జున అవార్డుకు ఎంపికైన జ్యోతికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానిక పోర్ట్ క్వార్టర్స్ సమీపంలో నివసిస్తున్న జ్యోతి తల్లిదండ్రులు మాట్లాడుతూ పేదరికాన్ని సైతం అధిగమించి, అథ్లెటిక్స్ లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి తమ బిడ్డ చేసిన కృషి పట్టుదల తమకు గర్వంగా ఉందని అన్నారు.

## రోల్ మోడల్‌గా భీమిలి అభివృద్ధి

తగరపువలస రోడ్ల విస్తరణ అనివార్యమని, సాధ్యమైనంత త్వరగా ఈ పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు. తాత్కాలికంగా కొంతమంది ఇబ్బంది పడినా భీమిలి ప్రాంతమంతా అభివృద్ధి చెందడానికి విస్తరణ తప్పదని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ 100 అడుగులు, 80 అడుగుల వెడల్పున రెండు, మూడు ఆప్షన్ లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వీలైనంత తక్కువమంది ఈ విస్తరణ వల్ల నష్టపోయేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆనందపురం, భీమిలి రూరల్ మండలాలను నగరంలోని భాగంగానే చూస్తున్నారని, గ్రామీణ ప్రాంతమైన పద్మనాభం మండలం ప్రజలు కూడా జీవీఎంసీలో కలవడానికి మొగ్గు చూపించారని తెలిపారు. జీవీఎంసీలో విలీనమైతే ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పనులు కోల్పోతామని, పన్నుల భారం పెరుగుతుందని ఆందోళన ఆయా మండలాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు చెల్లిస్తున్న పన్నులనే విలీనమైన పదేళ్ల వరకు కొనసాగేలా ప్రతిపాదిస్తామని గంటా ప్రకటించారు. హైదారాబాద్ లోని మాదాపూర్, గచ్చిబౌలి లాంటి భీమిలి, మధురవాడ ప్రాంతాలను పక్కా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయకపోతే మురికివాడలు పెరిగిపోయే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. తాగునీరు తక్కువ సమయమిస్తున్నారని, వీధి లైట్లు వెలగడం లేదని, ఓపెన్ డ్రెయిన్స్ ఉన్నాయని ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కె.నగరంపాలెంలో కోటి రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం రూ.10 లక్షలతో ఫినిషింగ్ పనులు పూర్తి చేస్తే అందుబాటులోకి వస్తుందని, అలాగే చిన మంగమారిపేట అంగన్వాడి భవనం, గంగడిపాలెం కమ్యూనిటీ హాలుకు చెరో రూ.5 లక్షలు వెచ్చిస్తే అవి పూర్తవుతాయని వివరించారు. కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ భీమిలి జోన్ లో తాగునీటి కొరత ఉన్న మాట నిజమేనన్నారు. నరవ – ముడసర్లోవ మీదుగా మధురవాడకు రూ.300 కోట్లతో మంచినీటి పైప్ లైన్ ప్రాజెక్టు పూర్తయితే రాబోయే 20 –30 ఏళ్లలో తాగునీటి సమస్య రాకుండా చూడవచ్చని చెప్పారు. నగరంలో 130 కిలో మీటర్ల అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తే వీధి లైట్ల సమస్య తీరుతుందన్నారు. జీవీఎంసీ పరిధిలో రూ.170 కోట్ల విలువైన పనులు మంజూరు చేయగా, భీమిలి నియోజకవర్గానికి రూ.30 కోట్ల వరకూ కేటాయించినట్టు వివరించారు. జోనల్ కమిషనర్లు పి.ప్రేమ ప్రసన్న వాణి, ఫణి రామ్, కె.హేమవతి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, పి.వి. నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల్లో వంద సినిమాల్లో నటించా!

నటించానని వివరించారు. తాను నటించిన వంద సినిమాలు పూర్తి అయన సందర్భంగా పాడేరు శ్రీ మోద కొ%శీ%దమ్మ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడానికి పాడేరు వచ్చానని చెప్పారు. పాడేరు,అరకు,చింతపల్లి ప్రదేశాలు షుటింగులకు ఎంతో అనుకూలమైన ప్రదేశాలాన్నారు. ఇంతటి చక్కటి అందాలు ఉండగా విదేశాలకు,ప్రక్క రాష్ట్రాలకు షుటింగులకు వేరే ప్రాంతాలకు వెళ్లే అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. చిత్రపరిశ్రమ ఈ ప్రాంతంలో సినిమాలు చిత్రీకరించేలా పరిశ్రమ పెద్దలకు,ప్రభుత్వం దృష్టికి తీసు వెళ్ళ నున్నామన్నారు. ఈ ప్రాంతాల్లో సినిమా షుటింగులు జరిగితే గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ఈ ప్రాంతంలో షుటింగ్ లు జరపడానికి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలనీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకు వెళ్ళనున్నట్టు నటుడు సత్యసాయి శ్రీనివాస్ వెల్లడించారు

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రజా రాజకీయ వేదిక, రైతు స్వరాజ్య వేదిక, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధులు గురువారం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. నవంబర్ డిసెంబర్ నెలలో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సీజన్కుగాను రైతులు అప్పులు చేసి పంటలు నాటడం అనేది జరిగిందని పంట చేతికొస్తుంది సీజన్ బాగా కలిసి వచ్చిందని ఆనందపడే లోపే నవంబర్ డిసెంబర్లలో కురిసిన వర్షాలకు పొలాలు తడిసి నటువంటి పరిస్థితులను వివరించారు. అలాగే మిగిలిన పంట ఎవరైతే కోతలు కోసి కుప్పలు పేర్చారో వారు తప్ప మిగిలిన వారందరూ నష్టపోయారని అన్నారు. దీనిమీద సమగ్ర దర్యాప్తును జరిపి నష్టపోయిన రైతులకు ఆదుకునేటట్లుగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ గాడి బాలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం స్థానిక కార్యదర్శి కోరిబిల్లి శంకర్రావు, కోన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 4న రక్త దాన శిబిరం

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మదినం పురస్కరించుకుని ఈనెల 4వ తేదీన మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అక్షయ సామాజిక సేవా సంఘం చైర్మన్ ఎన్ వి కృష్ణారావు, అధ్యక్షుడు బుద్ధ రాంబాబు తెలిపారు. గాంధీనగరం ప్రాంతీయ పశు వైద్య కేంద్రం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అన్ని వర్గాల వారు వినియోగించుకోవాలని కోరారు.?

## సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలి.. జోనల్ మేనేజర్‌కి వినతి..!

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం రాజయ్య పేట, బుచ్చి రాజు పేట,చందనాడ,వేంపాడు,డి ఎల్ పురం గ్రామాల్లో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో సేకరిస్తున్న భూములలో సాగు భూములకు నష్ట పరిహారం చెల్లించకుండా అధికారులు సర్వేలు పేరు చెప్పి కాలయాపన చేస్తూ నష్టపరిహారం చెల్లించకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ దీని పై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్ ఆధ్వర్యంలో ఏపీ ఐఐసి జోనల్ మేనేజర్, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ కి గురువారం వినతి పత్రం అందజేశారు. జోనల్ మేనేజర్ స్పందింస్తూ సమస్య ను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి భూములకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అప్పలరాజు తెలిపారు.జోనల్ మేనేజర్‌ను కలిసిన వారిలో ఆర్.గోవింద్ ,టి.ప్రసాద్, ఎం.బైరాగిరాజు, పి.మాధవస్వామి, సి.హెచ్ రాజు తదితరులు ఉన్నారు.

## అల్లూరి విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి..!

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని 2024 డిసెంబర్ 31 వతేదీన అర్ధ రాత్రి కొంత మంది దుండగులు అల్లూరి విగ్రహం ఎడమ చేయి, బాణంను ధ్వంసం చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, ఎం.రాజేష్‌లు స్థానికులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించిన అల్లూరి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు, ఈ దుర్మార్గమైన సంఘటనకు పాల్పడిన వారిని పోలీసులు అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో దిందు గణపతి రాజు, సాంబా రాజు,కంశి వెంకట శివ,కంచుమూతి హరి, పుణ్య మంతుల అంజి,కుప్పాల మహేష్,సానా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఆర్ఎస్ పింఛన్లపై విచారణ

### అన్ని సక్రమమే ప్రత్యేక అధికారి ప్రసాద్





నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన సమాచారం మేరకు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన వివిధ రకాల పింఛన్ల విచారణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు ఎంపిటి దెండుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో మండల స్థాయి అధికారుల బృందం 13 గ్రామాల్లో 20 పింఛన్లకు సంబంధించి గురువారం విచారణ చేపట్టారు. మండలంలోని ఉద్దండపురం, వేంపాడు రాజయ్యపేట, అమలాపురం, దేవవరం దొంకాడ, కొత్తూరు, దోసలపాడు, చీడిక, కొత్తూరు, చీడిక, చిన్న దొడ్డి గళ్ళు గ్రామాల్లో గురువారం ఉదయం నుంచే తాసిల్దార్ ఆర్.నరసింహామూర్తితోపాటు పలువురు ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల వద్దకు వెళ్లి పూర్తి స్థాయిలో వారికి ఇస్తున్న ఫోన్ నెంబర్ పూర్తిస్థాయి వివరాలు పరిశీలించారు. ఈ మేరకు 20 మంది లబ్ధి దారులు వృద్ధులు కావడం వారి వద్ద ఎటువంటి ఫోన్ నెంబర్ లేకపోవడం తో అధికారుల వద్ద కన్నీరు పెట్టారు. మేము ఏ రోజు కూడా ఎవరి ద్వారా కూడా ఫోన్ చేయలేదు మా వద్ద ఎటువంటి ఫోన్లు లేవని పింఛన్ ఇచ్చిన రోజు తీసుకోవడం తప్ప మాకేమి మార్గం అంటూ మాకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో విచారణ చేపట్టిన అధికారులు ఆయా గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ మేరకు విచారణ అనంతరం ఎంపిటి దెండుకూరు సీతారామరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ వచ్చిన సమాచారం మేరకు పరిశీలించగా వారి వద్ద ఫోన్ అంటూ లేదని అందరూ వృద్ధులేనని చెప్పారు. చేపట్టిన విచారణ నివేదిక ప్రత్యేక అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ విచారణ బృందంతో పాటు ఈఓపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, సత్యనారాయణ, నర్సింగ రావు, మూర్తి ఉన్నారు.

## వైకాపా రాష్ట్ర నేత వీసంకు శుభాకాంక్షలు తెలిపిన ఎల్లేటి, ముద్దా..!


నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర వైకాపా నేత, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ను మాజీ సర్పంచ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, వైకాపా నాయకులు ముద్దా శ్రీనివాసరావులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు ఈ 2025 సంవత్సరం అంతా కృషి చేయాలని వారికి సూచించారు.

## హెచ్ఎంలకు కమిటీ చైర్మన్‌లకు ఒకరోజు శిక్షణ

చోడవరం, జనవరి 2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్ర శిక్ష -పాఠశాల విద్య ఆదేశానుసారం చోడవరం మండలంలో గల 61 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు గురువారం మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చోడవరం మండలం విద్యాశాఖాధికారులు తిరుపతిరావు సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈశిక్షణా కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ -ఏర్పాటు, విధులు, బాధ్యతలు, బాలల హక్కులు -పరిరక్షణ, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ-విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాలల సామాజిక తనిఖీ, పాఠశాలల అబివృద్ధి -ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు-పరిష్కారాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంనకు శిక్షకులుగా ఉపాధ్యాయులు కొండలరావు, గంగాధర్, రమేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కె.వి.యమ్.నాయుడు, సుబ్రహ్మణ్యం, రవిశంకర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజావాణిలో బోడపాటి

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



విజయవాడ మంగళగిరి జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో 2025 తొలి జనవాణి కార్యక్రమం ప్రారంభించారు. నిర్వహించిన కార్యక్రమంలో పెందుర్తి జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు తో పాటు రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పాల్గొని పలు వినత పత్రాలు స్వీకరించారు.

## హెూం మంత్రి అనితమ్మను కలసిన టీడీపీ నేతలు

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మను పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీనివాస రావు, గింజల లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రమా కుమారి, దార్ల కృష్ణ తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీకి సంబంధించిన కొన్ని విషయాలు మాట్లాడారు.

## పింఛన్ పంపిణీలో వసూళ్ళుపై విచారణ

గొలుగొండ జనవరి 2, ప్రభాతవార్త



పింఛన్ సొమ్ము పంపిణీ సమయంలో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అందిన ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టారు. మండలంలో పలు పంచాయితీల్లో ఈ విధంగా పంపిణీ సిబ్బంది పింఛన్ దారులు నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అందిన ఫిర్యాదుపై తాహశీల్దార్ పి శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరీ రోజ్ చీడిగుమ్మల పంచాయతీలో విచారణ చేపట్టారు. ఈనెల పింఛన్ పొందిన లబ్ధిదారులు వద్దకు వెళ్లి ఆరా తీశారు. అందజేసిన సిబ్బందికి డబ్బులు ఇచ్చారా నేరుగా లబ్ధిదారుల విచారించారు. 28 మంది పింఛనుదారుల నుండి డబ్బులు వసూలు చేశారని పేర్లతో సహా ఫిర్యాదు అందిందని అధికారులు తెలిపారు. వీటన్నిటిపై విచారణ చేసి సమగ్ర నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు అందిస్తామని విచారణ అధికారులు తెలిపారు. ఈ విచారణలో స్థానిక సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన డైరెక్టర్ బోడపాటి

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం పార్టీ కార్యకర్తల కోసం కష్టపడి పనిచేస్తున్న శివ దత్తను మంత్రి నాదెండ్ల మనోహర్ అభినందించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు డిసిఈబి స్టడీ మెటీరియలను గురువారం ఉచితంగా స్పందన చేయూత ఫౌండేషన్ పంపిణీ చేశారు ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ సీతారామరాజు వెంకట్ రాజు వెంకటేశ్వర పోలి క్లినిక్ డాక్టర్ అనిల్ వర్మ సురేష్ రాజు రూప, జోగి నాయుడు గ్రామ పెద్దలు స్పందన చేయూత ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగన్న దొర పాఠశాల ఉపాధ్యాయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులకు భవ్యమైన భవిష్యత్తును ఇచ్చేది చదువు చదువు మాత్రమేనని విద్యార్థులందరూ క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడు మంచి సమాజాన్ని నిర్మించగలమని, ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తి ఈ ప్రపంచానికి వెలుగును అందించే సూర్యునితో సమానమని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులందరికీ సమాజంలో ఉన్న పేదవాళ్లందరికీ స్పందన చేయూత ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తెలియజేశారు. స్పందన చేయూత ఫౌండేషన్ వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆపదహర శ్రీనివాస క్షేత్రానికి చైర్మన్‌గా వింజమూరి శంకర్

చోడవరం, జనవరి 2, ప్రభాతవార్త



చోడవరం కోపరేటివ్ కాలనీలో వేంచేసిన శ్రీదేవి భూదేవి సమేత ఆపదహర శ్రీనివాసుని క్షేత్రానికి కార్య వర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా వింజమూరి శంకర్, డైరెక్టర్లుగా జె.కాశీరాజు, జి.వి.ఏ.ఎన్.మూర్తి, వీరనాల చినబాబు, ఉపాధ్యాయుల శ్రీనివాస్, ముక్కవిల్లి విస్సు, జివిపి రాజావర్మ (పార్థు), టి.కృష్ణవేణి, ఎస్.లక్ష్మీ, శాంత కుమారి, పి.సత్యవతి, చావలి నూకరాజు(ఖాదీ పంతులు), పి.అప్పారావు, మొల్లు రాజు, బి.నరసింగరావు, బొబ్బిలి శ్యామ్, జి.కనక మహాలక్ష్మి, మండల అప్పారావు, ఆదిరెడ్డి వెంకటహేమలత, బి.కనకమహాలక్ష్మి, దొడ్డి వీర్రాజు, పి.సన్యాసిరావు, భూపతి జనార్ధనరావు, దాడి వెంకటలక్ష్మి, ఈర్లె వెంకటేష్, దాచేపల్లి గుప్తా, కర్రి రుక్మిణి కుమారి, బోను రాజు, పిన్నమరాజు రమేష్, ఎరికిరెడ్డి డి.ఎల్.నారాయణ, ఎడ్ల రమణమూర్తి, నౌడు సోమేష్, శ్రీనాధు చంద్రశేఖర్, గొర్లె బలరాం, ఎలుగుబంటి సోమరాజు, పెన్నం రాజు మరియు పూసర్ల కిరణ్ తదితరులు ఉన్నారు కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు సభ్యులచే ఎమ్మెల్యే బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేయించారు ఆపదహర శ్రీనివాసుని క్షేత్రం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చైర్మన్ గా ఎన్నికైన ఇంజమూరి శంకర్ బోర్డు సభ్యులు తెలిపారు అనంతరం కొత్తగా ఎన్నికైన ట్రస్ట్ బోర్డు చైర్మన్ వింజమూరి శంకర్ను ఎమ్మెల్యే రాజును శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, వార్డు నెంబర్లు టి.శ్రీనివాస్, గూనూరు ప్రభాకర్, పనస రెడ్డి, రజని, జ్యోతి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్స్ తనిఖీ : జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి, జనవరి 2, ప్రభాతవార్త



జిల్లాలో సదరం సర్టిఫికెట్స్ తనిఖీకి షెడ్యూలు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ అధికారుల ను ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను మొదటిదశలో పరిశీలించడం జరుగుతుందని, సదరం సర్టిఫికెట్స్ ద్వారా అనేక మంది అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లుగా ఆరోపణలు నేపథ్యంలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణబాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్‌లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జిల్లా అదికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణీ, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డా.పి.రవికుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి ఇతర అదికారులు పాల్గొన్నారు.




## కంబాల, సీరం నివాసాల వద్ద నూతన సంవత్సర వేడుకలు..





నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

నూతన సంవత్సర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఇంటి వద్ద బుధవారం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల నలు మూలల నుంచి కార్యకర్తలు తరలివచ్చి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి వారిని ఘనంగా సత్కరించారు. జోగులు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారిని కలిసిన వారిలో పార్టీ నాయకులు గోసల కాసులమ్మ, గొర్ల బాబురావు, ఎలమంచిలి తాతబాబు, పళ్ళ చిన్నబ్బాయి, గొర్ల నాగ అప్పలరాజు, బచ్చల రాజు కోమర్తి కన్నారావు ఎర్రుపల్లి నగేష్‌లతోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## జి.కోడూరు పాలసొసైటీ అభివృద్ధికి కృషి

మాకవరపాలెం, జనవరి 2, ప్రభాతవార్త



జి,కోడూరు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పూర్తిస్థాయి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని టిడిపి సీనియర్ నాయకులు మళ్ల జయబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం పాల సొసైటీ అధ్యక్షులు బొడ్డేటి పరదేశి నాయుడు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మళ్ల జయబాబు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధి చెందేలా తన వంతు సహకారం అందిస్తామన్నారు. అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సహకారంతో పాడి రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. సొసైటీ అధ్యక్షులు బొడ్డేటి పరదేశి నాయుడు ఆధ్వర్యంలో సొసైటీ గౌరవ సభ్యులు సహకారంతో రైతులకు గిట్టుబాటులో వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన అధ్యక్షులు బొడ్డేటి పరదేశి నాయుడు మాట్లాడుతూ జి.కోడూరు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మళ్ల జయబాబు ప్రోత్సాహంతో అయ్యన్నపాత్రుడు సహకారంతో సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పాల సొసైటీ పాలకవర్గ సభ్యులు బీశెట్టి సూరిబాబు, కర్రి గోవిందు, మల్ల గోవిందు, బీశెట్టి రమణ, చవ్వాకుల సత్తిబాబు, రేపటి సూరప్పారావు, తోట సంతోష్, చవ్వాకుల పార్వతి, దొడ్డి అప్పారావు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కోడూరు గ్రామాభివృద్ధితో పాటు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న టిడిపి సీనియర్ నాయకులు మళ్ల జయబాబును పాలసొసైటీ పాలకవర్గ సభ్యులు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు.

## పింఛన్ల పంపిణీ ఫిర్యాదుపై విచారణ

మాకవరపాలెం, జనవరి 2, ప్రభాతవార్త



ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరిగాయి అంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు అధికా రులు విచారణ చేపట్టారు. ఈ మేరకు గురువారం మండలంలోని పలు గ్రామాలలో ఫిర్యాదు చేసిన లబ్ధిదారుల కు ఇంటికి అధికారులు నేరుగా వెళ్లి సమస్య అడిగి తెలుసు కున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో జరుగుతున్న విధానంపై నేరుగా అడిగి తెలుసుకోవడం జరిగింది. సామాజిక పింఛన్లు సక్రమంగా జరుగుతున్నాయా? లేక ఎవరినైనా డబ్బులు అడుగుతున్నారా ! ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు నేరుగా ఫోన్ ద్వారా సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది. మాకవరపాలెం మండలంలో 160 మందికి ఫోన్ ద్వారా సమాచారం రావడంతో వీరిలో 27 మంది పింఛన్ల పంపిణీలో సమస్యలు ఉన్నాయంటూ తెలియజేయడం జరిగింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ రావు, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, మండల డిప్యూటీ తాసిల్దార్ వేరువేరుగా లబ్ధిదారులను నేరుగా కలిసే సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారి మోహన్‌రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో సమస్యలు ఉన్నా యంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ చేయడం జరిగిందన్నారు. దీనిలో లబ్దిదారులు అందించిన సమాచారాన్ని రికార్డు చేసి, కలెక్టర్ కార్యాలయానికి నివేదిక అందించడం జరుగుతుందన్నారు. విచారణ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండ్ పేరుతో నిత్యావసర సరుకులు తూకంలో మోసాలు

గొలుగొండ, జనవరి 2, ప్రభాతవార్త



నిత్యవసర సరుకులు అమ్మకాల్లో పేరు మోసిన కంపెనీల పేరుతో వినియోగదారులను నిండా ముంచు తున్నాయి. జోగంపేట కూడలిలో ఈ తూకం మాసాలను పలువురు విని యోగదారులతోపాటు స్థానిక బిజెపి నాయకుడు గాదె శ్రీనివాసరావు కనుగొన్నారు. కేజీ తోకం కలిగిన వస్తువులు కొంటే 750 గ్రాములు కలిగి ఉంటుంది. బ్రాండ్ పేరు ఉంది కదా అని వినియోగదారుడు దానిపైనే మోజు చూపుతున్నాడు. ఇదే మోసానికి పునాదిగా వినియోగదారున్ని కళ్ళు మూసి జల్ల కొడుతున్నాయి. కేజీ పప్పు బ్రాండ్ నేమ్‌తో ఉన్న కంపెనీ పేరుపై నమ్మకంతో కొంటె 700 గ్రాములు నుండి 800 గ్రాములు మధ్య ఉంటుంది. ఇదే విషయం మండలంలో అన్ని దుకాణాల్లో బయటపడుతుంది. క్రిస్టల్ కంపెనీ ఉప్పు ప్యాకెట్ కేజీ కవర్‌పై ఉండగా.. తూకం చేస్తే 750 గ్రాములు తూగుతుంది. రేటు మాత్రం పూర్తిగా తీసుకుంటున్నారు. ప్రముఖ కంపెనీల ఆయిల్ ప్యాకెట్లు, పంచదార పప్పులు తోపాటు ఇతర నిత్యవసర సరుకులు అన్ని కల్తీతోపాటు తోకం మాసాలు కూడా ఒక్కటి ఒక్కటిగా వెలుగులోకి వస్తు న్నాయి. సరుకులు కొందామని వెళ్తే జోగంపేట కోడలిలో ఉన్న ఖాన్ కిరాణా అండ్ జనరల్ స్టోర్స్ లో కంపెనీ పేర్లతో ఉన్న సరుకులు అన్ని తూకంలో మోసాలు బయటపడ్డాయి. అలాగే మిగిలిన షాపుల్లో కూడా ఇదే తీరు వెలుగులోకి వస్తుంది. ఉన్నతమైన కంపెనీ అని వినియోగదారుడు ఎగబడుతుంటే ఆ ముసుగులో మోసం చేసి కోట్లు కొల్లగొడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు మామూలు మత్తులో తూగుతున్నారని జేబులు నింపుకొని ప్రజలను నెత్తిన కల్తీ తోకం మాసాలను మోపుతున్నారని బహి రంగంగా ఇస్తున్నారు. జరుగుతున్న మోసాలపై కఠినచర్యలు లేకపోవడమే అధికారులు తీర్పు నిదర్శనం గా చెప్పవచ్చు. వినియోగదారుడుకి కోపం కల్తీ లేని సరుకులు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## స్మశాన వాటికల అభివృద్ధిపై గ్రామ సభలో చర్చ ..!

నక్కపల్లి, జనవరి 2, ప్రభాతవార్త




మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో వివిధ వర్గాలకు చెందిన వారి కోసం ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి విషయమై గురు వారం జరిగిన గ్రామసభలో చర్చించారు. రహదారి మంచినీటి సౌకర్యం విషయమై సర్పంచ్ మైలపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన చర్చించారు. ఎంపీటీసీ మెరుగు నాగేశ్వర రావు, కూటమి నాయకులు, కార్యదర్శి మహేష్, విఆర్ఓ కొప్పిశెట్టి చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఆట నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



ఎటపాక, జనవరి 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎటపాక మండల కేంద్రంలో గురువారం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలండర్ 2025ను ఎటపాక మండలం తహసిల్దార్ కారం సుబ్బారావు మండల విద్యాశాఖ అధికారి-2 సరియం రాజు ఆవిష్కరించడం జరిగింది. ఆట రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, మండల ఉపాధ్యక్షులు కట్టం వెంకటేశ్వర్లు, పూరి కిరణ్ కుమార్, గుంపెన్నపల్లి అచ్చమ్మ,పాయల తులసి, గొంది లక్ష్మి, బంగారు శారద, కాంతమ్మ, ఊకే వసంతలక్ష్మి, పూనెం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెసా ఎన్నికలకు సహకరించండి..



హుకుంపేట, జనవరి 2, ప్రభాతవార్త

ఈ నెల 3 వ తేది నుండి 7వ తేదీ వరకు జరిగే పెసా ఎన్నికలకు హుకుంపేట గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న ఎంపీటీసీ,హుకుంపేట, దాలిగుమ్మడి, డి చింతలవీధి మరియు దిగుడుపుట్టు 4 గ్రామాలలో ఉన్న ప్రజలు, వార్డ్ మెంబెర్స్, ప్రజా ప్రతి నిధులు అందరు ఈ పేసా ఎన్నికలు లో హాజరు అయ్యి పేసా ఉప అధ్యక్షులు మరియు కార్యదర్శి ని ఎన్నుకోవాలని సర్పంచ్ సమిడ. పూర్ణిమ కోరారు.

## విద్యాభ్యాస స్తుతి, గతి : దోసపాటి సత్యవతి



కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

విద్యా బోధనలో తనదైన శైలి ప్రదర్శించి, విద్యాభ్యాసానికి తనే గతి అనిపించుకోవడంతోపాటు, విద్యార్థుల నోట 'స్తుతి'లా మారారంటూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యా యురాలు దోసపాటి సత్యవతిని ఉద్దేశించి పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మండ లంలోని టిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల బాయ్స్-2 ఉపాధ్యాయురాలు దోసపాటి సత్యవతి, దంపతులను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో ఎస్‌కెవి ప్రసాద్, ఏటిడబ్ల్యూఓ క్రాంతి కుమార్, ఎంఈఓలు రాంబాబు, నాగభూషణం, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సన్యాసినాయుడు, వైస్ ప్రిన్సిపల్ మోహన్, ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎంలు ఎస్ బివిమూర్తి, దట్టెంమురళి, గోపాల్, మృదుభాషిణి, సంధ్య, గీతాంజలి, ప్రభుదాస్, దేవేశ్వరరావు, మహేంద్ర, జోరంగి సత్యనారాయణ,అన్ని ఆశ్రమ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, హెచ్ డబ్ల్యు ఓ లుతో పాటు స్థానిక హెచ్ డబ్ల్యుఓ దుమంతి వేణు, ఇతర సిబ్బంది పాల్గొని సన్మాన గ్రహీత దోసపాటి సత్యవతి దంపతులను దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించి, ఆమె చేసిన సేవలను కొనియాడారు.

## విధుల్లోకి ఔట్సోర్సింగ్.. ఊపందుకున్న టీచింగ్..



కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ సుమారు నెల రోజులుగా విధులను వీడి, వీధి లోనికి వెళ్ళిన అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, ఎట్టకేలకు మరలా విధుల్లోనికి రావడంతో ఇన్నాళ్లు నిలిచిపోయిన విద్యాబోధన ఊపందుకుంది. రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు మండలంలోని గురుకులకళాశాల, పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులంతా సమ్మె బా(పా)ట పట్టడంతో గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యా బోధన పూర్తిగా నిలిచిపోయింది. ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ పలువురు రాజకీయ నేతలు కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వ పెద్దల సూత్ర ప్రాయఅంగీకారంతో అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు ఈనెల ఒకటి, రెండు తేదీల్లో విధుల్లో చేరారు. దీనితో ప్రస్తుతం గురుకుల విద్యాలయాల్లో టీచింగ్ ఊపందుకుంది.

## జీసీసీ గోడౌన్, పెట్రోల్ బంక్ తనిఖీ రికార్డులు బిల్లులు లేకపోవడంతో ఆగ్రహం



పాడేరు, జనవరి2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండల కేంద్రంలో జీసీసీ గోడౌన్ పెట్రోల్ బంక్‌లను రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తనిఖీ చేసారు జీసీసీ గోడౌన్ అక్కడకడ శిధిలా వ్యవస్థలో ఉండటంతో వెంటనే మరమ్మతు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో ఎస్టిమేషన్ వేయాలని డిఎంను ఆదేశించారు. పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సొమెలి చిట్టీ బాబు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకట రమణ రాజు, ఎంపీపీ కృష్ణ మూర్తి నాయుడు హుకుంపేట మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వంతలా సర్పంచ్ కొండబాబు, గడుతురు సర్పంచ్ సింహాచలం, మాజీ వైస్ సర్పంచ్ రిమలి కొండబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం,పాడేరు అసెంబ్లీ తెలుగు యువత నాయకులు వంజరి చిరంజీవి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కోడా సురేష్‌కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి రెడ్డిబాబు, పిన్నయ్య దొర,గబ్బడా కుమారి, కిడారి భీమ్ బాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాద్, తిరుపతిరావు, మురళి, జీసీసీ డివిజనల్ మేనేజర్ సింహాచలం,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత పద్ధతుల సాగు లాభాదాయకం



డుంబ్రిగుడ రూరల్, జనవరి 2, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం, పర్యావరణహితసాగుతో లాభాదా యకమని ఆదివాసీ రైతు సంఘం సెంట్రల్ ఫర్ ఫారెస్ట్ ప్రోగ్రాం అధికారిణి నాగమణి అన్నారు. మం డలంలోని గుంటసెన్నెల పంచాయతీ పరిధిలో ఆదివాసీ రైతు సామాజ్యాల పెంపుదలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంఘాల బలోపేతానికి ఆదివాసీ రైతు సంఘం సెంట్రల్ ఫర్ ఫారెస్ట్ కృషి చేస్తోందన్నారు. వ్యవసాయ నిపుణులు సాయిదుర్గ (ఫైనాన్స్ బాడ్) ప్రాజెక్ట్ సమన్వయకర్త గౌసినాయుడు, ఆ సంస్థ ప్రతినిధులు లక్ష్మి, మాలతి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీని వీడి టీడీపీలో చేరిన 250 కుటుంబాలు



రంపచోడవరం, జనవరి 2, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సంక్షేమం, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు వారి నాయకత్వం నచ్చి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన దాదాపు 250 కుటుంబాలు. గురువారం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం, దాన్గు పాలెం, సోమన్నపాలెం, డి భీమవరం పంచాయతీల ప్రజలు టిడిపి పార్టీలో చేరడం జరిగిందని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర నియోజకవర్గ ప్రజలందరికీ మరియు కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ సహకారంతో ఎమ్మెల్యేగా రంపచోడవరం నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి అడ్డతీగల మండలం నుంచి మూడు పంచాయతీల నుండి 250 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరటం చాలా అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి వైసీపీ పార్టీని వీడిన వారికి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానం పలుకుతూ ఎంపీటీసీ నడిపల్లి లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ మాకవరపు సత్యనారాయణ, వార్డు మెంబర్లు అన్నిక లక్ష్మి, లోత లింగేశ్వర, రాయుడు వెంకట కృష్ణ, ఎం బాబూరావు,మాగంటి సత్తిబాబు, మాకవరపు సూర్యనారాయణ, ఎం ఎల్లారావు, చెక్కరామయ్యమ్మ, మాకవరపు అఖిల, తోకల నాగేశ్వరరావు, కె శ్యామలరావు, చల్లా సాంబశివరావు, దాగర లక్ష్మి కాంతం, వాసిరెడ్డి చంద్రరావు కె దుర్గ, వీరకోట నారాయణమ్మ, బచ్చల సరస్వతి ఇలా 250 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి జాయిన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల సమయంలోనే ఎప్పటినుండో రోడ్డు సదుపాయం సక్రమంగా లేని అడ్డతీగల మండలం డి భీమవరం మీదుగా రాజవొమ్మంగికి వెళ్లే రహదారికి తారు రోడ్డును మంజూరు చేయించడంతో ఇలా చాలా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం చూసి అడ్డతీగల మండలం లోని ఈ మూడు పంచాయతీల ప్రజలు పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా నేను మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, తోడుగా ఉంటూ కష్టాల్లో కూడా నావంతు సహాయంగా ఉంటానని అన్నారు. గత వైసీపీ పార్టీ లాగా అరాచకాలు, అన్యాయాలకు తావు లేకుండా పరిపాలన చేస్తానని అన్నారు. ఇంకా ఎవరైనా పార్టీలో జాయిన్ అవ్వాలి అనుకుంటే రావాలని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మరియు విజయ భాస్కర్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను బాధపెట్టినట్టు మేము మా పాలనలో ఎవరికీ ఇబ్బంది పెట్టమని వారిలాగా హత్య రాజకీయాలు చేయమని అన్నారు. ఈ మధ్య ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మీడియా ముందుకు వచ్చి పార్టీ ఓటమిని చూసినవారు మతిస్థిమితం కోల్పోయి కల్లబొల్లి కబుర్లు చెబుతూ మీడియాలో మాపై అబద్ధపు ప్రచారాలు చేయడం ప్రజలు చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ తక్కువ కాలంలోనే ఎమ్మెల్యేగా శిరీష దేవి చేస్తున్న మంచి పనులకు ప్రజలందరూ మద్దతు పలుకుతూ ఈరోజు ఇంతమంది మా పార్టీలో జాయిన్ అవ్వడం మా మంచి పనులకు, మా పార్టీ విధానానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బీర బాలయోగి, రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, సలాది బాపురాజు, మాజీ సర్పంచ్ వై నిరంజని దేవి, కంభం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై నైపుణ్య శిక్షణ తరగతులు



చింతపల్లి జనవరి 2 ప్రభాతవార్త

సేంద్రీయ వ్యవసాయంపై నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం లో ఆరు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని సహ పరిశోధన సంచాలకు డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి గురువారం ప్రారంభించారు. మాట్లాడుతూ కేంద్ర వ్యవ సాయ శాఖ పథకం, ఆంధ్రప్రదేశ్, ఆత్మ విశాఖపట్నం వారి సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశోధన స్థానం శాస్త్ర వేత్తలు డా.కె.బయ్యప్పరెడ్డి, సందీప్ నాయక్, డాక్టర్. వెంకటేష్ బాబు, జోగారావు, పాలిటెక్నిక్ కాలేజీ సిబ్బంది, గ్రామీణ యువత పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



డుంబ్రిగుడరూరల్, జనవరి2, ప్రభాతవార్త

మండల కేంద్రం డుంబ్రిగుడలో పీఆర్టీయూ, యూటీఎఫ్ సంఘాల నాయకులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. పీఆర్టీయూ క్యాలెండర్ను బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎంఈవో సుందర్రావు ఆవిష్కరించగా, యూటీఎఫ్ క్యాలెండర్ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేశ్వర రావు, జిల్లా కార్యదర్శి కన్నయ్య ఆవిష్కరించారు. పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, పీఆర్టీయూ, యూటీఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మయ్య, బాలక్రిష్ణ, కార్యదర్శులు రాజారావు, రాంప్రసాద్, పాల్గొన్నారు.

## చిచ్చడి బాబురావును సన్మానించిన యూ.టి.ఎఫ్ నేతలు



వి.ఆర్.పురం, జనవరి 2, ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండల విద్యాశాఖ అధికారి-2 చిచ్చడి బాబురావును గురువారం యూ.టి.ఎఫ్ మండల కమిటి దుశ్శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వి.ఆర్.పురం జిల్లా పరిషత్ పిజి హెచ్.ఎంగా పనిచేస్తున్న బాబూరావును ఇటీవలే ఉన్నత స్థాయి అధికారులు విద్యాశాఖ అధికారి-2గా అదనపు బాధ్యతలు అప్పగించారు. చింతూరు ఎం.ఇ.ఒ వివి.లక్ష్మీనారాయణ వి.ఆర్.పురం ఎం.ఇ.ఒగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వీరి నియామకం పట్ల మండలంలోని ఉపాధ్యాయులు సంఘాలకు అతీతంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. యూ.టి.ఎఫ్ నేతలు ఎస్.నాగేశ్వర రావు, ఎన్.రామకృష్ణ, బి.రవికుమార్, ఎం.బాబు, ఎస్.అజయకుమార్, ఎ.రాము, ఎన్.ప్రసాద్, ఎం. వీరయ్య, ఎస్.బాలారెడ్డి, పి.గురుసాయి, నవీన్, రజినికుమార్ రెడ్డి, ఎన్.చిన్నబొజ్జి, జె.బాబురావు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులకు క్యాలెండర్- డైరీలు అందజేసిన ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



చింతూరు, జనవరి 2 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకెసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ చింతూరు సబ్ కలెక్టర్, ఐటిడిఏ పిఓ అపూర్వ భారత్, చింతూరు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనాలను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ట్రస్ట్ క్యాలెండర్, డైరీలను అందజేశారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ఉన్నత ఆశయాలతో ప్రజా సంక్షేమ దిశగా అందరం కలిసి పని చేయాలని కొత్త ఒరవడితో ముందుకు పోవాలని శాంతి భద్రతలు కాపాడుతూ ప్రజా క్షేమమే ధ్యేయంగా మునుముందుకు నడవాలని అధికారులకు జమాల్ ఖాన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

## పీసా ఎన్నికల్లో ఆదివాసియేతర నేతల ప్రమేయం తగదు



కొయ్యూరు, జనవరి 2, ప్రభాతవార్త

పీసా ఎన్నికల్లో ఆదివాసియేతరపార్టీ నేతల ప్రమేయం తగదని, పీసా చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆదివాసీ జెఏసి, ఆదివాసీ పార్టీ నేతల హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్, భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ పీసా చట్టం గురించి తెలిసినవారు పీసా కమిటీలో ఉంటే పీసా చట్టం సక్రమంగా అమలౌతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి నాయకులు పాడిలోవరాజు, శ్యామల వరలక్ష్మి, మాకాడ బూరుగులయ్య, బూరుగు వెంకట్రావు, రీమెలపాలు, లకే రామచంద్రుడు, కొర్రు బాబురావు, లోత పద్మ శ్రీను, అశోక్ లాల్, వంజరి శంకురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో జిల్లా మరోసారి మొదటి స్థానం

పాడేరు,జనవరి2,ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లా మరోసారి మొదటి స్థానంలో నిలిచింది. గత నాలుగు నెలల నుండి వరుసగా మొదటి స్థానం సాధించిన జిల్లా ఈసారి ఐదవ సారి కూడా మొదటి స్థానం సాధించడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్‌కు డి ఆర్ డి ఏ పి డి వి.మురళి ని, ఎంపీడీవోలను, ఫీల్డ్ ఫంక్షనరీలను అభినందించారు.

## మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు నిరసిస్తూ ప్రజాసంఘాల ఆందోళన



పాడేరు,జనవరి2,ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు నిరసిస్తూ' నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, తల్లితండ్రులు, కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలు స్కూలు ముందు ఆందోళన నిర్వహించారు. తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు మాట్లాడుతూ: విద్యార్థులకు రక్షణగా ఉండవలసిన అధికారుల లే మైనర్ బాలికను చూడకుండా అసత్య ఆరోపణలు చేయటం చాలా దుర్మార్గమని, స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని, ఈ విషయంపై అధికారుల చుట్టూ తిరిగిన, తమకు న్యాయం చేసే పరిస్థితిలో అధికారులు లేకపోవడం తల్లితండ్రులుగా మేము ఏం తప్పు చేశామని, కుటుంబాలు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సంఘం నాయకులు లత కుమారి, కెజియరాని, విమల, రవణమ్మ, గిరిజన సమాఖ్య జిల్లా సహకారదర్శి సభ్యుల సెగ్గే లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ. సిహెచ్ మత్యరాజు గోవిందరావు, గోపాల్. తదితరులు పాల్గొన్నారు.


## కాఫీ పండ్ల నాణ్యత ఆధారంగా రైతులకు బోనస్‌లు..



చింతపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

కాఫీ పండ్ల నాణ్యత ఆధారంగానే రైతులకు బోనస్‌లు చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయన ఎకో పల్పింగ్ యూనిట్, పట్టు పరిశ్రమ కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత ఎకో పల్పింగ్ యూనిట్‌లో కాఫీ పల్పింగ్, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మ్యాక్స్ ద్వారా నాణ్యమైన కాఫీని ఉత్పత్తి చేయాలన్నారు. ప్రతి రైతు బాగా పండిన పండ్లను మాత్రమే సేకరించి మ్యాక్స్ కు అందజేసేలా లైజెన్ వర్కర్లు కృషి చేయాలన్నారు. నాణ్యమైన కాఫీ ఉత్పత్తికి తీసుకోవలసిన మెలకువలను ఉద్యాన శాఖ ఉద్యోగులు లైసెన్ వర్కర్లు రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమేష్, కాఫీ ప్రాజెక్ట్ ఏడి అప్పలనాయుడు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి కే అప్పారావు, పట్టు పరిశ్రమ అధికారి సన్యాసి, ఉద్యాన శాఖ అధికారి కంట బాలకర్ణ, మ్యాక్స్ చైర్మన్ సెగ్గే కొండలలో పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న సినీనటుడు సత్య సాయి శ్రీనివాస్



పాడేరు,జనవరి2,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత, మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారిని ప్రముఖ సినీ నటుడు పూర్వ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సత్యసాయి శ్రీనివాస్ దర్శించుకున్నారు. గురువారం ప్రముఖ సినీ నటుడు సత్యసాయి శ్రీనివాస్ అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా రావడంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భగుడిలోకి తీసుకు వెళ్ళి ఆయా పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను సినీ నటుడు సత్యసాయి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీఎల్ పి ఓ పి.రమేష్ కుమార్, ఇఓఅర్డీరమేష్ పాల్గొన్నారు.

## జీకేవీధిలో కిశోరి వికాసం శిక్షణ కార్యక్రమం



గూడెంకొత్తవీధి జనవరి 2 ప్రభాతవార్త

బాల్య వివాహాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. గురువారం జీకేవీది కేంద్రంగా సిడిపిఓ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 11 నుండి 18 సంవత్సరాల గ్రామాలలో పాఠశాల వసతి గృహాలలో ఉన్నటువంటి బాలికలకు విద్యకు దూరమైన బాలికలకు వేరువేరుగా కిశోరి సమూహాలు ఏర్పాటు చేసి విద్య ఆరోగ్యం ఋతు పరిశుభ్రత పోక్సో చట్టాలు స్వీయ సంరక్షణ మొదలగు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలని శిక్షణ ఇచ్చారు. గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది విధులు నిర్వహించాలని అవగాహన లేమితో సాంప్రదాయాల పేరిట బాల్యవివాహాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఎస్సై అప్పలసూరి,ఎంఈఓ రామన్న,మెడికల్ ఆఫీసర్ అచ్యుత్, ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సచివాలయ ఏఎన్ఎం లు అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి పోటీలలో రాజవొమ్మంగి విద్యార్థులు ప్రతిభ



రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి క్రియ పిల్లల పండుగలో రాజవొమ్మంగీ జిల్లాప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సుమారు 60 మంది విద్యార్థిని, విద్యార్థులు చిత్రలేఖనం, జానపద నృత్యం , స్పెల్లింగ్, మ్యాప్ పాయింటింగ్, కథ చెప్పడం, కదా రచన, ఏకపాత్రభినయం, వ్యాసం రాయటం, మట్టి బొమ్మలు చేయుట, కోలాటం, అంతర్జాలంలో అన్వేషణ, క్విజ్, పోటీలలో పాల్గొని కోలాటంలో రాష్ట్రస్థాయిలో కన్సులేషన్‌లో ద్వితీయ స్థానం గెలుపొందారు. ప్రధానోపాధ్యాయులు డి.వి. గోపాల కృష్ణ, ఉపాధ్యాయులు సి.హెచ్.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, సి.హెచ్. శివకృష్ణ, ఎం.కొండబాబు, వి.రాజమ్మ, పి.పోసిబాబు, కె.సత్యంబాబు, ఎస్.అప్పారావు, విఘ్నేశ్వరరావు, శాంతి ప్రియ, కె.జయలక్ష్మి, ఇ.ఏసు కుమారి, ఆర్.వెంకటరమణ, జి.సూర్యనారాయణ, జి.వెంకట రమణ, ప్రసాద్ రెడ్డి, గంగాభవాని, ఏ.అప్పారావు, పాల్ బాబు, రేష్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన జనసేన మండల కమిటీ సభ్యులు..



ఎటపాక, జనవరి 2, ప్రభాతవార్త

ఎటపాక నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అప్పల రాజును జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ అలాగే మండల కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో జనసేన పార్టీ ఉపాధ్య క్షులు మోల సతీష్ ఎడ్ల లోకేష్ గోవింద్ వెంకట్ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్ కార్యదర్శి కుంజా అర్జున్, సాయి, ఎడ్ల సాయి, గుంజ. రాజు, మేడపాటి. చిన్న వెంకన్న,కొట్టె ప్రశాంత్,గ్రామ కమిటీ అధ్యక్షులు రామ్ తేజ గడ్డం నవీన్ ఉన్నారు.

## వట్టిగడ్డలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, జనవరి 2, ప్రభాతవార్త

వట్టిగడ్డ గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 65 మందికి ఎం.ఎల్.హెచ్.పి లక్ష్మణ్ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. హెచ్ వి.రమాబాయి, ఏ.ఎన్.ఎం. సన్యాసమ్మ, 104డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థి



చింతపల్లి, జనవరి 2, ప్రభాతవార్త

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు మరో విద్యార్థి ఎంపికైనట్టు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.విజయభారతి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 12 వరకు పంజాబ్ గురుకసి విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. తాజాగా కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సిహెచ్ మహేష్‌ను జాతీయ స్థాయి రెజ్లింగ్ గ్రీకు రోమన్ స్టైల్‌కి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు మెయిల్ పంపించారన్నారు. రమేష్ ఇప్పటికె విశ్వవిద్యాలయం సౌత్ జోన్ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు అన్నారు. విద్యార్థులు జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని, విద్యార్థులను ప్రతిభావం తులుగా తీర్చిదిద్దిన కోచ్ నూకరాజు, పిడి శివరాం కుమార్, కళాశాల అధ్యాపకులను అభినందిస్తున్నమని ఆమె తెలిపారు.

## డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఆ ప్రాంత ట్రైబల్ అభ్యర్థులతోనే చేయాలి....!



కూనవరం, జనవరి 2, ప్రభాతవార్త

త్వరలో ప్రకటించే డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతాల్లో 100% ఏజెన్సీ ప్రాంత ట్రైబల్ అభ్యర్థులతోనే చేయాలని ఆటా (ఏటిఏ) జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు. కూనవరం మండలం విద్యా వనరుల కేంద్రం వద్ద ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటిఏ) క్యాలెండర్ను, స్టిక్కర్ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారులు వివి లక్ష్మీనారాయణ, తుర్రం లక్ష్మయ్యలచే ఆవిష్కరించడం జరిగింది. జిల్లా సహాయ కార్యదర్శి చట్టం వీరయ్య, మండల అధ్యక్షులు జితేంద్ర, మహిళా కార్యదర్శులు సోడే దుర్గ, పాయల భవాని, సోడే జయమ్మ, మడకం సుజాత, కుంజ జితేంద్ర, బొడ్డు శ్రీను, కుంజా సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మండల శాఖ అధికారులు



హుకుంపేట. జనవరి 2. ప్రభాతవార్త

హుకుంపేట మండలంలోని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలోని యూనియన్ డైరీలు మరియు క్యాలెండర్లను ఎంపీడీవో రమాదేవి, మండల శాఖ విద్యాధికారి చెల్లయ్యలు గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని కోరారు. ఉపాధ్యాయులు సంఘాలు వారు నిత్యం వారి సమస్యల పరిష్కారానికి చేస్తున్నామని, నూతన పిఆర్సి ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఏ పిటిఎఫ్ నూతన అధ్యక్షులు మెస్య సత్యారావు, చిన్నారావు ,వెంకటరమణ దొర,ప్రభాకర్ రావు, నీలకంఠం పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2025- డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



పాడేరు,జనవరి2,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2025 - డైరీ మరియు క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పీఓ అభిషేక్,ఎమ్మెల్సీ కుంభ రవిబాబు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా (అల్లూరి జిల్లా) ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు కంబిడి నీలకంఠం, ఎం.శోభన్‌బాబు, జిల్లా ముఖ్య సలహాదారులు టి.లింగ మూర్తి, అడపా నాగం నాయుడు, ఉపాధ్యక్షులు సాగారి రమణ, కే.నాగేశ్వరరావు, చిరంజీవి ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రభుదాస్, కే.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డి.మల్లవరంలో రెవెన్యూ గ్రామసభ



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

గురువారం తంటికొండ పంచాయితీ డి.మల్లవరం గ్రామంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభ జరిగింది. 17 అర్జీలను రెవిన్యూ ఇన్ స్పెక్టర్ ఎన్. చెల్లయ్యమ్మ స్వీకరించారు. మ్యుటేషన్, ఇ.పాస్ బుక్, ఎఫ్ లైన్ సర్వే చేయించాలంటూ అర్జీలల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి యం.భారతి, గ్రామ సర్వేయర్ కె. అప్పన్నరెడ్డి పాల్గొన్నారు

## సబ్సిడీపై బిందుసేద్య పైపులను వినియోగించుకోవాలి



రాజవొమ్మంగి, డిసెంబరు 2, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతీ నీటి బొట్టు సాగుకి ఉపయోగపడాలనే లక్ష్యంతో 50శాతం రాయితీపై ఉద్యానవన శాఖ ద్వారా అందించే స్ప్రింక్లర్ పైపులను వినియోగించుకోవాలని మం డల తెలుగుదేశం పార్టి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. రాజవొమ్మంగి శ్రీరామ్ నగర్ కార్యక్రమంలో పెద్దిరాజు రైతులకు పైపులు పంపిణీ చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని ప్రభుత్వ లక్ష్యమ న్నారు. రూ.30 వేలు విలువైన పైపులు రూ.12,331లకు అందించడం జరుగుతుందని ఉద్యానవన సహాయకులు రామరాజు అన్నారు. గొల్లపూడి పెద్దిరాజు, జెట్టి మధు, రైతులు పాల్గొన్నారు. నెల్లిమెట్ల, గింజర్తి గ్రామాల్లో రైతులకు పైపులు పంపిణీ జరిగింది. మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తాము సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.

# అవసరాన్ని బట్టి ఎరువులు వినియోగించాలి

పాచిపెంట, జనవరి 2 ప్రభాతవార్త :



అవసరాన్ని బట్టి ఎరువుల వినియోగించుకో వాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి సూచించారు. ఇష్టారాజ్యంగా ఎరువుల వినియోగించినట్లయితే భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని ఆయన అన్నారు. మండలంలో గురువారం పొలంపిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా తాడూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నత్రజని ఎరువు యూరియా రూపంలో వేస్తున్నారని పెరుగుదలకు ఉపయోగపడుతుంది కాబట్టి మూడు దశలలో సిఫార్స్ చేసిన మోతాదులో యూరియాను వేసుకోవాలని బాస్వరం ఎరువు వేరు వ్యవస్థ వృద్ధికి ఉపయోగపడుతుందని కాబట్టి విత్తనంతో పాటు ఆఖరి దుక్కిలో విత్తనం నాటిన వారం రోజులు లోపు మాత్రమే డిఏపి 20,20,0,13 వంటి కాంప్లెక్స్ ఎరువులను వేసుకోవాలని పోటాష్ ఎరువు పంట ఆరోగ్యానికి దిగుబడి, నాణ్యతను సంబందించిన ఎరువు కాబట్టి నిర్ణీత మోతాదును రెండు భాగాలుగా చేసి విత్తనంతో పాటు ఒక భాగం పూత దశలో రెండవ భాగం వేసుకోవాలని తెలిపారు. విచక్షణ రహితంగా ఎరువులు వాడితే ఖర్చు పెరిగి దిగుబడి తగ్గడమే కాకుండా భౌతిక, రాసాయనక స్వభావం దెబ్బతింటుందని తెలిపారు. ఏక పంట విధానాన్ని విడిచిపెట్టి వేసుకోవాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

# 2025 టీబీని ఎలిమినేట్ చేయాలి

కొత్తవలస, జనవరి 2 ప్రభాతవార్త



వరల్డ్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రియదర్శిని కన్సల్టెంట్ డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలోని నిమ్మలపాలెం గ్రామంలో గురువారం జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వంద రోజులు టీబీ ఎలిమినేషన్ ప్రొగ్రాంలో భాగంగా వైద్యాదికారి డాక్టర్ గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు సర్పంచ్ కె.నిర్మలసాయి అధ్యక్షతన వైద్య సిబ్బంది 85 మందికి ఎక్స్ రేట టెట్స్ చేసినట్లు ఈఓ నరసింహారావు తెలిపారు. వరల్డ్ హెల్త్ కన్సల్టెంట్ వంద డేస్ టీబీ కాంపెయిన్ నిమ్మలపాలెం సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం పరిధిలో అన్ని గ్రామాలలో దగ్గు, కఫం, ఆయాసం, చాతిలో నొప్పి, ఆకలి మందగించడం, బరువు తగ్గడం టీబీ వ్యాధులకు గురవుతారని, దగ్గినప్పుడు, చీదినప్పుడు ఒకరి నుంచి ఇంకొకరికి సోకుతుందని తెలిపారు. మద్యం, పొగాకు, ఖైనీ సేవించవారికి రోగ నిరోధకశక్తి క్షణించిన వారు టీబీ వ్యాధికి గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలాసాయి, పంచాయతీ సెక్రటరీ వెంకటలక్ష్మి, స్కూల్ హెచ్,ఎం పార్వతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎంఎల్‌హెచ్‌పి పావని, ఎ.ఎస్.ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి

సాలూరు, జనవరి 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడును గురువారం అమరావతిలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మర్యాదపూర్వకంగా కిలిసి బోకే అందించి న్యూ ఇయర్ విషెస్ తెలియజేశానని సెల్‌ఫోన్ వాట్సప్ ద్వారా స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేసేజ్‌లో వివరాలు ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న చర్యలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అలాగే గత ఏడాది రాష్టానికి వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని స్మరించుకుంటూ ఈ కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించేందుకు ఆయనకు శక్తి, ఆరోగ్యం ఆయుస్సు ప్రసాదించమని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సంధ్యారాణి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ఎంసి కమిటీ సభ్యు శిక్షణ కార్యక్రమం

బలిజిపేట, జనవరి 2 ప్రభాతవార్త



బలిజిపేట మండలంలోని స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ సభ్యుల ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏంఈఓ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీలు బాగస్వామ్యం వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన కె.రమేష్‌బాబు, బి.ధర్మారావు, జి.రామారావులు మాట్లాడుతూ శిక్షణలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన పరీక్ష ఫలితాలు, మౌలిక వసతి సౌకర్యాలు తదితర అంశాలపై వివరిస్తూ పాఠశాల అభివృద్ధిలో సమాజ బాగస్వామ్యం ఉంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎస్ఎంసి సభ్యులకు, హెచ్ఎంలకు తెలియజేశారు. పాఠశాలకు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లోనూ ఎస్ఎంసి సభ్యులు సహకరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల నుంచి ఎస్ఎంసి చైర్మన్లు, హెచ్ఎంలు, సిఆర్ఎంటిలు, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వృధా కన్నా.... ఉపయోగం మిన్న

చీపురుపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :



చీపురుపల్లి పట్టణ నడిబొడ్డున సుమారు రెండు ఎకరాల స్థలం వృదాగా పడి ఉంది. గతంలో సుమారు వంద మంది పోలీసులతో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు సొంత క్వార్టర్స్ కూడా ఇదే స్థలంలో ఉండేవి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చురుకుగా పనిచేసే కాలంలో నిర్మించిన ఈ కాలనీలో పోలీసు కుటుంబా నివాసాలు ఉండేవి. సుమారు పదేళ్ళగా కాలనీలను వాడకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. చీపురుపల్లి పోలీస్టేషన్ సర్కిల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ఈ స్థలంలో పుట్టలు పొదలు పెరగడంతో విష సర్పాలకు నిలయంగా మారింది. గతంలో పలుమార్లు పోలీస్ క్వార్టర్స్‌లను మరమ్మతులు జరిపి వినియోగంలోనికి తీసుకొచ్చినప్పటికీ కాలక్రమే కాలనీలు శిథిలావస్థకు చేరుకోవడంతో చీపురుపల్లి పోలీస్టేషన్‌లో పని చేస్తున్న సిబ్బంది కుటుంబాలతో సహ చీపురుపల్లిలోని పలు ప్రాంతాలు అద్దె గృహాల్లో నివాసం ఉంటూ ప్రభుత్వం నుంచి అద్దె డబ్బులను పొందుతున్నారు. ఇదిలా ఉండగా చీపురుపల్లి పోలీసేట్షన్ పరిధిలో సర్కిల్ ఇన్‌ఫ్పెక్టర్, ఎస్.ఐలతో పాటు సుమారు 50 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రానికి డిఎస్పీ కార్యాలయం కూడా మంజూరు కావడంతో ప్రస్తుతం గరివిడిలోని ఓ ప్రైవేటు భవనంలో డిఎస్పీ కార్యాలయాన్ని అద్దెకు తీసుకుని అక్కడి నుంచ విదులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం చీపురుపల్లి పోలీస్టేషన్ పక్కన ఖాళీగా ఉన్న ఈ స్థలంతో పాటు శిథిలావస్థకు చేరుకున్న పోలీస్ క్వార్టర్స్‌లను తొలగించి ఆ ప్రాంతంలో పోలీసులకు ఉపయోగపడే సముదాయాలు నిర్వహించాలని సంబందిత శాఖాధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే డిఎస్పీ కార్యానికి సొంతభవనం నిర్మాణంకై ఇదే ప్రాంతంలో పరిశీలన జరిపి పోలీసు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు సమాచారం. ఈ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావడం వల్ల పలు రకాల క్రీడా మైదానంతో పాటు పోలీస్ శాఖకు అవసరమైన స్టోరేజ్ సౌకర్యాలు కూడా ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోగలరని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే గతంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చురుకుగా పని చేసినప్పటికీ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న భవనాల తొలగింపు సమస్యపై దృష్టి సారిస్తుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రక్షక భటులకు అవసరమైన క్రీడా మైదానంతో పాటు, పునరాకల స్టోరేజి నిర్మానాలు చేపట్టుటకు అవసరమైన నిధులను సంబందిత అధికారులు ఏ విధంగా సేకరిస్తారో వేచి చూడాల్సిందే.

# రామతీర్థం హుండీ ఆదాయం రూ.18.32 లక్షలు

నెల్లిమర్ల,జనవరి 2 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం 18,32,397 రూపాయలు లభించింది. దేవస్థానంలో గురువారం ఇఓ వై.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. విజయనగరం పైడిమాంబ సేవా సంఘం ప్రతినిధులు, రామతీర్థం దేవస్థానం సిబ్బంది, ఎపిజివి బ్యాంకు సిబ్బంది లెక్కింపులో సహకరించారు. లెక్కింపునకు పర్యవేక్షణ అధికారులుగా విజయనగరం ఎసి కార్యాలయం ప్రతినిధి జి.శ్యామ్ ప్రసాద్, గ్రూపు దేవాలయాల ఇఓ కె.పద్మావతి వ్యవహరించారు.

# టిడ్కో కాలనీలో మౌలిక సదుపాయాలు - ఎమ్మెల్యే అదితి

విజయనగరం, జనవరి 2 ప్రభాతవార్త



ఏపి టిడ్కో కాలనీలో వీలైనంత త్వరగా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తామని విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతి రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. విజయనగరం ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతి రాజు, కలెక్టర్ అంబేద్కర్ గురువారం టిడ్కో కాలనీలను పరిశీలించారు. ముందుగా సోనియా నగర్ టిడ్కో కాలనీని సందర్శించారు. విద్యుత్ సదుపాయం, రోడ్లు, తాగునీటి వసతులపై టిడ్కో, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ దాదాపు 90 శాతం మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. సుమారు 411 ఇళ్లకు విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే వీధి లైట్లు వేయాలని, ఇళ్ళ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, ఆర్చ్ నిర్మించాలని ఆదేశించారు. కాలనీలో దొంగతనాల నివారణకు పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫిబ్రవరి 1వ తేదీ కల్లా లబ్దిదారులంతా ఇళ్ళల్లో నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సారిపల్లి టిడ్కో కాలనీలో ఇళ్ళను పరిశీలించారు. ఇక్కడ 2,880 ఇళ్లను నిర్మించారు. లబ్దిదారులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ.19 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిలో ఇప్పటివరకు రూ.11 కోట్లు వరకు ఖర్చు చేసి పనులను పూర్తి చేశామని తెలిపారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు విలేకర్లతో మాట్లాడుతూ టిడ్కో కాలనీల్లో వీలైనంత త్వరగా కనీస సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. లబ్దిదారులు నివాసం ఉండే విధంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు సమీపంలో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను శుక్రవారమే ప్రారంభిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో లబ్దిదారుల జాబితాలను కూడా మార్చేశారని, జాబితాలు తనిఖీ చేసి, వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేర్లను తొలగించిన లబ్దిదారులు అప్పట్లో ప్రభుత్వం అందజేసిన మంజూరు పత్రాలను తీసుకుని తమను సంప్రదించాలని అదితి కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యా శాఖల అధికారులతో పాటు టీడీపీ నాయకులు ఐవిపి రాజు, బొద్దుల నర్సింగరావు, అవనాపు విజయ్, కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

శృంగవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త



గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాగస్వామ్యం కావాలని సర్పంచ్ వబ్బిన త్రినాధమ్మ తెలిపారు. గురువారం మండలంలోని తిమిడి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు పాల్గొని మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధి పనులు, భవిష్యత్‌లో చేయాల్సిన అభివృద్ధి పనులకు పలు సూచనలు చేశారు. ఎస్ఆర్జీసీ గ్రాంట్ గ్రాంట్ గ్రామానికి 15 లక్షలు మాత్రమే వచ్చింది, సెకెండ్ ఫేజ్‌లో ఎక్కువ గ్రాంట్ తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కోళ్ల దృష్టికి తీసుకెళదామన్నారు. మండల పంచాయతీ అధికారి లక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు ఎలా తయారు చేసుకోవాలి, పారిశుద్ధ్యం కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బంగరు నాయుడు, ఎంపిటిసి పడాల దర్మారావు, వైస్ ప్రెసిడెంట్ భర్ల స్వామినాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు వబ్బిన కాటమయ్య సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పిసా ఎన్నికలు మొండెంఖల్

కురుపాం, జనవరి 2 ప్రభాతవార్త



గిరిసీమ పంచాయతీలో జరుగుతున్న పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం జరిగిన ఎన్నికల్లో కురుపాం మండలం మొండెంఖల్లు గ్రామం పీసా ఉపాధ్యక్షుడు ఇంటి కుప్పల రామకృష్ణరావు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు గ్రామ సర్పంచ్ ఇంటి కుప్పల గౌరీశంకర రావు అధ్యక్షతన ఎన్నికల అధికారిగా కృష్ణారావు పర్యవేక్షణగా పీసా ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన రామకృష్ణరావు, గిరిజన నాయకుడు ట్రైబుల్‌రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు నిత్యం గిరిజనులకు అందుబాటులో ఉండి గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నటువంటి రామకృష్ణారావును పీసా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఎప్పుడో అందుబాటులో ఉంటూ గిరిజన హక్కులు కాపాడుతూ గిరిజన అందాల్సిన ప్రతి ఒక్కటి అందే విధంగా చూస్తామనని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యదర్శిగా గౌడు సుదర్శనరావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న గిరిజనులందరూ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మక్కువ, జనవరి 2 ప్రభాతవార్త

మక్కువ సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని 11 కె.వి వెంకట బైరిపురం, మక్కువ, శంబర, దుగ్గేరు పీడర్లలో విదు యత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి రెండు గంటల వరకు అంతరాయం కలుగుతుందని మన్యం జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.గోపాలరావు నాయుడు వెల్లడించారు. త్రీఫేజ్ సప్లయి ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు తిరిగి రెండు నుంచి ఆరు గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సబ్‌స్టేషన్ మెయింటెన్స్ కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

# షాపుల పన్నులు చెలించండి - మున్సిపల్ కమిషనర్

బొబ్బిలి, జనవరి 2 ప్రభాతవార్త



బొబ్బిలి పురపాలక పరిధిలో షాపులు అన్నిటికి పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్‌అభివృద్ధికి సహాకరించాలని మున్సిపల్‌కమీణర్ ఎల్ రామలక్ష్మి కోరారు.పట్టణపరిదిలో ఉన్న ఇంటిపన్ను ,ఖాలీ స్థలాలు పన్నులు, కులాయి పన్నులు, అగురువీది కోరాడ వీదిలో ఉన్న సచివాలయ పరిదిలో ఉన్న షాపు లకు, ఖాలీ స్థలాలకు పన్నులు చెల్లించ మని మున్సిపల్ సిబ్బంది,కమీషనర్ మూకుమ్మడిగా వెల్లి ప్రజలను తనదైన శైలిలో చెల్లింపుల చేసేవిధంగా ప్రదేయ పడుచున్నారు. హరిప్రియ టెక్స్‌టైల్‌షాపు నుండి 37వేలరూపాయిలు పన్ను వసూళ్ళచేసారు. పట్టణప్రజలు పన్నులు చెల్లించి అభివృద్దికి సహకరించాలని కోరారు.

# జడ్పీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విజయనగరం, జనవరి 1 ప్రభాతవార్త



జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ మజ్జి శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ పట్నం జిల్లాల నుంచి పలువురు జడ్పీటీసీలు, ఎంపిపిలు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు, మాజీ డిఎసిఎంఎస్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేటర్లు, ఎంపిపిటిసిలు, అన్ని శాఖల అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, వైసీపీ కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మజ్జి సిరి సహస్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సత్యనారాయణ,జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలి

నెల్లిమర్ల,జనవరి 2 ప్రభాతవార్త



క్షయ వ్యాధి (టిబి) నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రెడ్‌క్రాస్ మేనేజర్ డాక్టర్ సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. నెల్లిమర్లలోని సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గురువారం టిబి వ్యాధి లక్షణాలు, నియంత్రణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టిబి వ్యాధి లక్షణాలను ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని, వ్యాధికి గురైన రోగికి సత్వరచికిత్సలు అందించాలని సూచించారు. వ్యాధి లక్షణాలను ముందునుంచే గుర్తిస్తే నివారించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓలు లెంక సంధ్య, ఎన్.అప్పారావు,అధ్యాపకులు డివిడి ప్రసాద్, రెడ్ క్రాస్ ప్రతినిధులు కె.సత్యం,డి.గౌరి, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

# పొరాది విద్యార్థులు జాతీయ పోటీలకు..

బొబ్బిలి, జనవరి 2 ప్రభాతవార్త



మండలంలో పారాధి ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్దులు జాతీయ షాఫ్ట్ ట్బాల్ పోటీలకు వెళ్ళు చున్నారని పిడి వెంకట నాయుడు, సత్యనారాయణ తెలియజేసారు. ఈపోటీలు మహారాష్ట్రలో జలగాంలో జరుగు అండర్ 17 షాఫ్ట్ బాల్ జాతీయ పోటీలకు బెల్లాన సుప్రియ, బువనేశ్వరి, పాండిచ్చేరిలో 9-13 తేదీలు జరుగు సౌత్ జోనల్, సాఫ్టుబాల్ టోర్నమెంట్‌కు అల్లాడ తేజస్విని, చైతన్య కుమారి ధుర్గా, యమున,మౌనిక పోటీలకు వెళ్ళుచురన్నారని తెలియజేసారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే, ఆర్ఎస్‌కెకె రంగారావు, సుంకరిసాయి రమేస్ తదితరులు అభినందించారు.

# జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు

బలిజిపేట, జనవరి 2 ప్రభాతవార్త :



జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమలు అక్షయపాత్ర వాళ్లకు ఇవ్వాలని ప్రతిపాదన ప్రభుత్వం విరమించాలని బలిజిపేట తహశీల్దార్ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయాల వద్ద దర్నా చేసి వినతి పత్రాలు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇచ్చారు. మధ్యాహ్నభోజన యూనియన్ నాయకులు లక్ష్మమ్మ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో కూడా జూనియర్ కళాశాలలో అక్షయపాత్ర వారికి ఇవ్వాలని ఆలోచన ప్రభుత్వం చేస్తుంది అన్నా క్యాంటీన్లకు అక్షయపాత్ర వారే భోజనం సప్లయి చేస్తున్నారు. కళాశాలకు దగ్గరల్లో ఉన్నటువంటి స్కూల్ కూడా అక్షయపాత్ర వారికి ఇచ్చేటువంటి అవకాశం ఉంది. ఇదే జరిగితే వేడివేడిగా అక్కడే వండి పెట్టేటటువంటి బోజనం పౌష్టికాహారం అందరు. అక్కడ పని చేసే కార్మికులు నష్టపోతారు. మిడ్డేమీల్స్ కార్మికులకు ఉపాధి పోతుంది కాబట్టి తంలో జూనియర్ కళాశాలకి మధ్యాహ్న బోజన కార్మికులే మూడు నెలలు పాటు భోజనం వండి పెట్టారు. అదేవిధంగా ఇప్పుడు ప్రభుత్వ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ భోజన పథకంలో అనేక మారుపలు చేస్తున్నారన్నారు. జూనియర్ కళావాలకి భోజన సదుపాయం కల్పించాలని నిర్ణయించడం చాలా సంతోషమే గాని మధ్యాహ్నభోజన పథకాన్ని అక్షయపారతకి అనన క్యాంటీన్లకు అప్పజెప్పే ఆలోచన విరమించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి యమ్మల మన్మధరావు, భవాని, శ్రీదేవి, చంద్రమ్మ, కళావతి, ఈశ్వరమ్మ, పాల్గొన్నారు.

# పేకాట రాయళ్ళు అరెస్టు

చీపురుపల్లి, జనవరి 2 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణ పరిధలో గల వంగపల్లిపేట గ్రామ శివారులో గురువారం నలుగురు పేకాటరాయళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 32 వేల 990 పట్టు పడినట్లు చీపురుపల్లి ఎస్.ఐ ఎల్ దామోదరరావు విలేకర్లకు తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు పరిశ్రలన జరుపగా వారి వద్ద నుంచి నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు.

# సమిష్టికృషితో ఎనిమీయాని దూరం చేద్దాం : ఏడి

మక్కువ, జనవరి 2 ప్రభాతవార్త



ఎనీమియా యాక్షన్ కమిటీలు గ్రామస్థాయిలో ఏర్పాటు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఫిసరీస్ ఏడి తిరుపతయ్య అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో రక్తహీనతను అదిగమించాలన్న అంశాలపై పలువురు మండలస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు ఎంపిడివో డిడి స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రతి గ్రామంలోనూ గర్భిణీస్త్రీలను రక్తహీనత లోపించకుండా పర్యవేక్షించే కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించే మందులతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికామార కిట్లు అందరికీ అదేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మక్కువ వైద్యాధికారి నిఖిల, శంబర వైద్యాధికారి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు

లక్కవరపుకోట, జనవరి 2 ప్రభాతవార్త



గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడిందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. మంగళవారం ఎల్.కోట మండలలో దొడ్డి ఆదిబాబు కళ్ళాలు నుంచి బిసి కాలనీ వరకు రూ.20 లక్షలు వ్యయంతో నిర్మించనున్న రోడ్లు, డ్రైనేజీలు సహ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రజలతో మాట్లాడుతూనే కూటమి ప్రభుత్వం మేలు రకమైన పథకాల అమలుకు కృషి చేస్తుందని ఈ పథకాలు పనులను అందుబాటులో ఉన్న లబ్దిదారులు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామంలో మరికొన్ని సమస్యలను ప్రజలు ప్రస్తావించగా వాటిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ల రామకృష్ణ ఎల్.కోట మండల పార్టీ అద్యక్షుడు చొక్కాఉల మల్లునాయుడు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జి పుట్టా శ్రీను పాల్గొన్నారు.

# సెంచూరియన్ ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి శిక్షణ

## త్వరలో ఎగుమతి ఆధారిత యూనిట్ సీడాప్‌తో సెంచూరియన్ ఒప్పందం

## -సెంచూరియన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డిఎన్ రావు

నెల్లిమర్ల,జనవరి 2 ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో త్వరలో ఎగుమతి ఆధారిత యూనిట్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి.ఎన్.రావు వెల్లడించారు. యూనివర్శిటీలోని తన చాంబర్‌లో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. దేశంలోనే ఒక విశ్వవిద్యాలయంలో ఎగుమతి ఆధారిత యూనిట్ నెలకొల్పనుండడం ఇదే ప్రథమమని అన్నారు ఇక్కడ నుంచి ఆస్ట్రేలియా, ఇతర దేశాలకు ఎగుమతులు చేపడతామని అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒకరు వ్యవస్థాపకునిగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని అన్నారు. అందులో భాగంగా ఇటీవల రాష్ట్ర విదా యశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంటు జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజె డెవలప్‌మెంటు ఇన్ ఆంధ్రప్రదేశ్) తో అవగహన ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఎంటర్‌ప్రైజ్ డెవెలప్‌మెంటు , స్వయం ఉపాధి, ఆర్థికంగా వెనుకవడిన కుటుంబాల ఆదాయాన్ని పెంపడం, అదనపు ఆదాయాన్ని కల్పించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి సంబంధించి యువతకు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. ప్రస్తుతం సెంచూరియన్‌లో డ్రోన్‌ల తయారీ, డ్రోన్‌ల పరిశోదన, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్‌లు నెలకొల్పామన్నారు. దాంతో పాటు స్మార్ట్ అగ్రికల్చర్‌లో భాగంగా డ్రాగన్ పండ్ల మొక్కల పెంపకం, వెనిలా సాగు చేపట్టనున్నామని అన్నారు.సెంచూరియన్ ద్వారా యువతకు , మహిళలకు తక్కువ కాలంలో శిక్షణనిచ్చి వారికి ఉపాధి కల్పించడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇదిలా ఉండగా నేషనల స్కిల్ డెవెలప్‌మెంటుతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం అద్యక్షులు ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ఎన్ రాజు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, డాక్టర్ పి.పల్లవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బూరగాం గ్రామ సంఘం 2 నెలవారీ షెడ్యూల్ సమావేశం



కంచిలి, జనవరి 2 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామ సంఘం 2 నెలవారి షెడ్యూల్ సమావేశానికి హాజరవ్వడం జరిగింది. గ్రామ సంఘం యొక్క గ్రేడింగ్ 31 సంఘాలకు 30 సంఘాలు ఎ గ్రేడ్‌లో ఉన్నాయి. అన్ని రకాల రుణాలు (శ్రీనిధి, సీఐఎఫ్, ఉన్నతి, బ్యాంకు లింకేజీ) రికవరీ 100%ఉన్నాయి. ఎస్‌హెచ్‌జి పుస్తక నిర్వహణ సక్రమంగా చేయవల్సి ఉంది. సహకార చట్టం 1995 నిబంధన ప్రకారం ప్రతిసంఘం ప్రతి సంవత్సరం సభ్యత్వం, వాటాధనం చెల్లించాలి. గ్రామ సంఘానికి పొదుపులు చెల్లించవల్సి ఉంది. ఈ విషయమై సభ్యులందరికీ అవగాహన కల్పించడమైంది. అభయహస్తం పథకం గురించి వివరాలు తెలియపర్చడం జరిగింది. సోంపేట పరిధిలో ఉన్న గ్రూపులకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం (ఎస్ఎల్‌బిసి) అలాగే ఎల్‌డిఎం అధ్యక్షతన జరిగే (జెఎల్ఎంబిసి) సంఘ సభ్యులు వారు చేసుకున్న పొదుపులు సంఘ సభ్యులు వారు చేసుకున్న పొదుపులు సంఘ సభ్యులకు అవసరానికి అంతర్గత అప్పులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సంఘం పొదుపు నుంచి అంతర్గత అప్పులు ఇవ్వడం లేదని సభ్యులందరూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై సోంపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడటం జరిగింది. ఈ సమావేశంలో ఏపీఎం ఎస్.ప్రసాదరావు, సీసీ బి.పాపారావు, విఓఏ హైమావతి, గ్రామసంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, లీడర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును రద్దు చేయాలంటూ నివగాంలో రాస్తారోకో

కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త




కొత్తూరు మండలం నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఇదే విషయమై గురువారం సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో వంశధార నదీ తీర గ్రామం నివగాంలో రాస్తారోకో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజును రద్దు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులకు ప్రయాణీకులు ముఖ్యమా? లేక ప్రైవేటు వ్యక్తుల లాభాలు ముఖ్యమా? అని ప్రశ్నించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లీజు రద్దు అయ్యే వరకు పోరాటాలను ఆపే ప్రసక్తే లేదన్నారు. అవసరమైతే పోరాటాలను మరింత చేస్తామని ఆయన హెచ్చరించారు. అదే మాదిరిగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ కొత్తూరు మండలం నివగాం గ్రామ పంచాయతీ కేంద్రంలో ప్రజలు, ప్రయాణీకుల సౌకర్యార్థం 1995 సంవత్సరంలో నిర్మించిన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పదేళ్ల పాటు ప్రైవేటు వ్యక్తులకు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు లీజు మంజూరు చేయడం వల్ల ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రా, ఒరిస్సా రాష్ట్రాలకు సరిహద్దు గ్రామంలో ప్రజలకు, ప్రయాణీకులకు విలువ లేకుండా చేయడం దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తూరు నుంచి పలాస, పలాస నుంచి మాతల ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారని ప్రైవేటు బస్సులు, ఒడిశా ఆర్టీసీ బస్సులు వస్తుంటాయని అన్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణీకులు వేచి ఉండే ప్రభుత్వ ఆర్టీసీ కాంప్లెక్స్‌ను శ్రీకాకుళం జిల్లా ఆర్టీసీ అధికారులు 10 సంవత్సరాలు లీజుకు ఇవ్వడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్‌లను పునరుద్ధరణ చేసి అభివృద్ధి చేయాల్సిన ఆర్టీసీ అధికారు లు లీజుకు ఇవ్వడాన్ని ఆయన అధికారుల తీరును తప్పుబట్టారు. నివగాం పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే ఈ కాంప్లెక్స్‌ను స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ప్రజలు, ప్రయాణీకులు సౌకర్యార్థం అధికారులు ఇచ్చిన లీజును రద్దు చేసి నివగాం కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల మద్దతుతో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో ఆలవెల్లి రాంబాబు, పూర్ణచంద్ర పట్నాయక్, బి.చిన్నారావు, బూరాడ ధర్మారావు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్య కమిటీల పాత్ర ఎంతో కీలకం

కొత్తూరు, జనవరి 2 ప్రభాతవార్త



పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల పాత్ర ఎంతో కీలకమని మండల విద్యాశాఖాధికారులు చందక గోవింద, ఎన్.శ్రీనివాసరావు లు సంయుక్తంగా అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో కొత్తూరు ఎంఈఓల ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుల విధులు, బాధ్యతలు గురించి ఆయన వివరించారు. పాఠశాలల అభివృద్ధిలో ఇరువురూ కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద కుటుంబాలకు చెందినవారు అధికంగా ఉంటారు. ఆటువంటి కుటుంబాలకు చెందిన పిల్లల తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్మి మీకు చైర్మన్, వైస్‌చైర్మన్లుగా ఎన్నుకున్నారన్న సంగతిని ఆయన గుర్తు చేశారు. కావున తల్లిదండ్రుల నమ్మకాన్ని మీరందరూ నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూల్స్‌కి ధీటుగా నిలబెట్టడంలో ఎంతో శ్రమించి పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం కొత్తూరు మండల విద్యాశాఖాధికారులు సిహెచ్.గోవింద, ఎన్.శ్రీనివాసరావులు మాట్లాడుతూ స్కూల్ పిల్లల మధ్యాహ్న భోజన పథకం, పాఠ్యపుస్తకాలు, బోధన, పాఠశాల, మౌలిక సదుపాయాలు అంశాల గురించి అడిగి తెలుసుకుని వాటిపై చైర్మన్లకు ఉన్నాయని తెలియజేశారు. స్కూల్ కమిటీ చైర్మన్లు అందరూ కూడా ఎంతో బాధ్యతతో స్కూల్స్‌ని అభివృద్ధి చేయడంలో తమవంతు కృషి చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

## టీడీపీకి ఓటు వేయలేదని ఇంటి పునాదులు కూల్చివేత

### గ్రామస్తులు అడ్డుకోవడంతో మధ్యలో వదిలేసిన రెవెన్యూ సిబ్బంది

కోటబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదని కక్ష సాధింపుతో మండలం యలమంచిలి పంచాయతీ మామిడివానిపేట గ్రామానికి చెందిన ఇరఘట్టపు రజనికి సంబంధించిన ఇంటి పునాదులను గురువారం రెవెన్యూ సిబ్బంది కూల్చి వేస్తుండగా పెద్దఎత్తున గ్రామస్తులు అడ్డుకోవడంతో మధ్యలో వదిలి వెళ్లిపోయారు. వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో ఇరఘట్టపు రజనికి మండల రెవెన్యూ అధికారులు జగనన్న ఇంటి పట్టా ఇచ్చి వెంటనే ఇల్లు నిర్మాణం చేపట్టాలని అధికారులు ఆదేశించడంతో రజని ఆ స్థలంలో ఫిల్లర్లతో కూడిన పునాదులు వేసుకుంది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో ఆ సమయంలో ఇల్లు నిర్మాణం చేపడితే బిల్లులు మంజూరు కావని అక్కడితో ఇల్లు నిర్మాణం చేపట్టలేదని, సంక్రాంతి తర్వాత ఇల్లు నిర్మాణం పనులు ప్రారంభిస్తానని అనుకున్న సమయంలో తీరా ఇప్పుడు రెవెన్యూ అధికారులు పునాదులను ప్రోక్లయిన్‌తో కూల్చేస్తున్నారు. ఎంత చెప్పినా జగనన్న ఇచ్చిన పట్టా చూపించినా కనికరించకుండా కూల్చేస్తుండడంతో నేను లబోదిబో మనడంతో గ్రామస్తులు వచ్చి వారికి ప్రశ్నించడంతో వారు కూల్చుతూ నిలుపుదల చేశారని రజని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు ఉంటే పెద్దవాళ్ళు చూసుకోవాలి గాని పేదవారితో ఏమి రాజకీయాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. మా పై అధికారులు చెప్పిన మేరకే మేము ఇక్కడ వచ్చామని వారు గ్రామస్తులకు తెలిపారు. ఈ సంఘటన తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, సర్పంచ్ కవిటి రామరాజు తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలుకు అండగా నిలిచారు. ఈ విషయంపై ఆర్ఐ పవిత్రకు వివరణ కోరగా ఇరఘట్టపు రజిని పేరునా ఈ జగనన్న లేఅవుట్‌లో పేరు లేకపోవడం వల్లనే ఆ పునాదులను కూల్చి వేయాలని సంబంధిత వీఆర్వో దాలెప్పకు ఆదేశాలు ఇచ్చామని ఆమె తెలిపారు.

## అప్పుల ద్వారా సంపద సృష్టిస్తోన్న చంద్రబాబు!

### తాజాగా ఏపీఎండీసీ ద్వారా 5000 కోట్లు అప్పు -వైకాపా సమన్వయకర్త చింతాడ

ఆముదాలవలస, జనవరి 2 ప్రభాతవార్త



సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానంటూ బీరాలు పలికి ఓట్లు దండుకున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే లక్ష కోట్లు అప్పు చేశారని, తాజాగా ఏపీఎండీసీ ద్వారా 5000 కోట్లు అప్పు చేయడానికి కార్పొరేషన్‌కు అనుమతి మంజూరు చేశారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. గురువారం వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ 2019-24 మధ్య జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కార్పొరేషన్ల ద్వారా లక్షల కోట్లు అప్పులు తెచ్చారని ఊరూరా తిరిగి తన ఎల్లో మీడియా ద్వారా విష ప్రచారం చేయించిన చంద్రబాబు ఇప్పుడు వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా కనీసం 5వేల కోట్లు అప్పు చేయమని జీఓ నెంబర్ 97, తేదీ 26-12-2024 ద్వారా సంస్థకు చంద్రబాబు అనుమతులు జారీచేశారని అన్నారు. ఇలా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి పేదవాడికి ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఈ డబ్బునంతా అమరావతిలో పెట్టి చంద్రబాబు తన రియల్ ఎస్టేట్ సామ్రాజ్యాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారని రవికుమార్ అన్నారు. చంద్రబాబు విజనరి అని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మిన మేధావులు, విద్యావంతులు ఇప్పటికైనా చంద్రబాబు మోసాన్ని అర్ధం చేసుకోవాలని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఇంటెలెక్చుయల్ విభాగం అధ్యక్షులు కొప్పుల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా వెలుగునిచ్చే దేవుడు సూర్యభగవానుడు

### రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు అభిప్రాయ సేకరణ -భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు : శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్



శ్రీకాకుళం, జనవరి 2 ప్రభాతవార్త:

ప్రపంచం మొత్తానికి వెలుగు నిచ్చే దేవుడు సూర్యభగవానుడని, ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత శ్రీసూర్యనారాయణస్వామి వారి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని అభిప్రాయ సేకరణ నిర్వహించడానికి ముఖ్య కారణమని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం భక్తుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించే కార్యక్రమానికి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అధ్యక్షత వహించారు. భక్తుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడం కోసమే ఈ కార్యక్రమమని అన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అరసవిల్లి రథసప్తమి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, దేవాదాయశాఖామంత్రి రామ్‌నారాయణరెడ్డికి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడుకు ఈ ఘనత దక్కిందన్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో రథసప్తమి జరగనున్న నేపథ్యంలో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడమైంది. ఫిబ్రవరి 2వ తేదీ శోభాయాత్రతో ఉత్సవ వేడుకలు ప్రారంభం కానున్నాయి. నిర్వహణకు అందరి సలహాలు సూచనలు తీసుకోవడం జరుగుతుందని, ఆ శోభాయాత్రలో శ్రీకాకుళం జిల్లాలో ఉన్న సంస్కృతి, సంప్రదాయం ఉంటుందని, సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 3వ తేదీన సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో సౌర యాగం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, షాప్‌లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యుత్ అలంకరణ చేయాలన్నారు. నగర సుందరీకరణకు సంబంధించి మున్సిపాలిటీకి రెండు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించి రథసప్తమి వేడుకలు పండుగ వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. పుష్కరిణి పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముందుగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన వేడుకల్లో విధులు నిర్వహించిన అధికారులు, భక్తుల నుంచి సలహాలు, సూచనలు తీసుకుని మరింత ఘనంగా వేడుకలు నిర్వహించాలన్నదే ప్రధాన లక్ష్యం అన్నారు. భక్తుడు నరసింహ మాట్లాడుతూ సింహద్వారం దగ్గర ప్రక్క జిల్లాల నుంచి అధికారులకు నియమించాలని తద్వారా ఎటువంటి సమస్యలు ఉండవన్నారు. జిల్లా అధికారులకు పాస్‌లు ఇవ్వాలని కోరారు. ఎక్స్ సర్వీస్‌మెన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దర్శనానికి వచ్చిన భక్తుల మార్గం సుగమం చేయాలని, మాజీ సర్వీస్‌మెన్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు సూచనలు, సలహాలు విన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు అందించిన ప్రతి సలహా, సూచనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, సామాన్య భక్తునికి సులభతరంగా దర్శనమయ్యేలా చర్యలు చేపట్టడమే లక్ష్యమన్నారు. మీడియా పాయింట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మీడియాకి లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని, ఆ ఒక్కరోజు భక్తులు చెప్పులు లేకుండా వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దర్శనానికి వచ్చిన భక్తులకు వాహనాలు పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, అలాగే వాష్‌రూంలు, త్రాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే భక్తులకు ఆలయ ప్రాంగణంలో ప్రసాదం లడ్డు అందజేయడం జరుగుతుందని అందు నిమిత్తం 2లక్షల పైచిలుకు లడ్డు తయారు చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ అభిప్రాయసేకరణ కార్యక్రమానికి ఈఓ భద్రాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి పథకం సంచాలకులు కిరణ్‌కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.శ్రీధర్ రాజ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల నిర్వహణలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ కీలకం

కవిటి, జనవరి 2 ప్రభాతవార్త



మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు మండలస్థాయిలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించి వారి విధులు మరియు బాధ్యతల గూర్చి మండల విద్యాశాఖాధికారులు ధనుంజయ మజ్జి, కె.చిట్టిబాబు వివరించారు. పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాల అమలు, గ్రామంలో ఉన్న బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మధ్యాహ్న భోజన అమలు, పరిశీలన, విరాళాల సేకరణ, నిధుల వినియోగం, బాలల రక్షణ, సోషల్ ఆడిట్, మౌలిక వసతులు సమకూర్చడంలో ప్రధానపాత్ర పోషించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ తెలియజేశారు. పాఠశాల ప్రగతికి, విద్యాహక్కు చట్టం అమలుకు, బాలల హక్కుల పరిరక్షణ ఏర్పాటు చేయబడిన చట్టబద్ధ వ్యవస్థ పాఠశాల కమిటీ అని వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి త్రిలోచన బిసాయి, సీతంనాయుడు, మనోజ్ మరియు భారతిలు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్లు, డైట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి జోనల్ లెవల్ గ్రిక్స్ పోటీలు ప్రారంభం

కవిటి, జనవరి 2 ప్రభాతవార్త



కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జనవరి 2, 3 తేదీల్లో జరగనున్న ఇచ్ఛాపురం నియోజకవర్గం జోనల్ స్థాయి గ్రిక్స్ పోటీలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు ప్రారంభించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అన్ని పాఠశాలల్లో గల క్రీడాకారులైన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటారు. క్రీడాజ్యోతిని వెలిగించి ఈ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్‌బాబు విద్యార్థులలో క్రమశిక్షణను, ఐక్యతను, క్రీడాస్ఫూర్తిని నెలకొల్పడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ప్రసంగించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీలలో బాలురు, బాలికల విభాగాలలో ఈ పోటీలు జరుగుతాయి. ఎంపీడీఓ కె.శ్రీనివాసరెడ్డి, ఎమ్మార్వో, మేజర్‌పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, మాజీ జెడ్పీటీసీ రమేష్, హెచ్‌ఎం మల్లేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ మోహనరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం, నాలుగు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హానర్స్ డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలి

సీతంపేట, జనవరి 2 ప్రభాతవార్త



హానర్స్ డిగ్రీ మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సూర్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఐటీఐలో సీతంపేట ఎస్ఎఫ్ఐ మండల మహాసభలు నిర్వహించడం జరిగింది. 11 మందితో మండల కమిటీ వేసి మండల కమిటీతోనే అధ్యక్ష, కార్యదర్శులుగా తేజ, మంజు ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు టి.అచల్ మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా హానర్స్ డిగ్రీ మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, అదే విధంగా సీతంపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ల ఉన్నప్పటికీ మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ఉన్నతాధికారులు స్కూల్, కాలేజీలను పరిశీలించాలని, లేని పక్షంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. అలాగే ఈ మహాసభలు భవిష్యత్తు కర్తవ్యాలు వేదికగా ఉపయోగించుకోవాలి. విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మత్తు పదార్ధాలకు బానిస అవుతున్నారు. దాని వలన విద్యార్థులు కుటుంబాలకు దూరం అవుతున్నారని, దొంగతనాలకు అలవాటు పడి హత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడడం లేదని, దీని వలన వాళ్ల జీవితాలను కోల్పోతున్నారని అన్నారు. సీతంపేట మండల కమిటీ సభ్యులు దిలీప్, అచల, పృధ్వీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

సీతంపేట, జనవరి 2 ప్రభాతవార్త

10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతంపేటలో ఉన్న శ్రీవెంకటేశ్వర తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి అవసరమైన ఏర్పాట్లును ఆలయ అధికారులు దృష్టి సారించారు. పదివేల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిదో తేదీ అర్ధరాత్రి నుంచే ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తుల దర్శనానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## వేరుశనగలో జిప్సం వాడాలి : ఏఓ అప్పారావు

సంతబొమ్మాళి, జనవరి 2 ప్రభాతవార్త




వేరుశనగ పంటలో తొలి గొప్పు ముందు జిప్సం వాడితే అధిక దిగుబడులు వస్తాయని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు సూచించారు. మండలంలోని ఆకుల సతివానిపేటలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు రైతులకు పలు సూచనలు చేశారు. రబీ పంటకాలపు ఆరుతడి పంటగా సాగు చేస్తోన్న వేరుశనగ పంట పూతకు ముందు చేసే అంతరసేద్యం (గొప్పు)లో జిప్సం వేయడం వలన నేల గుల్లబారి ప్రతి ఊడ సులువుగా నేలలోకి చొచ్చుకుపోయి కాయ దిగుబడి పెంచడంతో పాటుగా గింజల్లో నూనె శాతం పెరగడానికి దోహదం చేస్తుందన్నారు. ఎకరానికి 200 కేజీల చొప్పున జిప్సం వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మెండ పావని, అభ్యుదయ రైతులు ఎర్నాగుల ప్రసాద్, ఎర్నాగుల సూర్యనారాయణ, బొల్ల చిన్నవాడు, బొమ్మాళి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన ఉండాలి : మన్యం జిల్లా అధ్యక్షులు ముద్ద వెంకటరమణ

వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం 2005పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని పార్వతీపురం మన్యం జిల్లా సమాచార హక్కు చట్టం ప్రచార కమిటీ అధ్యక్షులు ముద్ద వెంకటరమణ అన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సమాచార హక్కుచట్టం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకు రావడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని పొందడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని ఆయన అన్నారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం 2005 కోసం తెలుసుకోవాలన్నా, మీకు కావల్సిన సమాచారం పొందే హక్కు సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చునని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, సమాచార హక్కు చట్టంపై అవగాహన, ఆసక్తి ఉన్న వారు స్వచ్ఛందంగా చేరాలని ఆయన కోరారు. వివరాలకు 9441415593 ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి ఇతర వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

## టూరిజంలో రైల్వే ప్రత్యేక ప్యాకేజీలు

ఆముదాలవలస, జనవరి 2 ప్రభాతవార్త

టూరిజంలో రైల్వేలో ప్రత్యేక ప్యాకేజీలు కల్పించనున్నట్లు ఐఆర్‌సిటిసి టూరిజం మానిటర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. జనవరి 24 నుంచి 30 వరకు ఆరు రాత్రులు ఏడు పగలు సుందరమైన కేరళ నగరంతో పాటు కొచ్చి డచ్ ప్యాలెస్, సెయింట్ ఫ్రాన్సిస్ చర్చి మరియు సాంటర్ క్రాస్ బాసిలిక, మున్నార్, కొమరం, అలీఫ్, తెక్కడి పెచియర్ వన్యప్రాణులు అభయారణ్యం ప్లస్ ప్లాంటేషన్‌తో పాటు త్రివేండ్రంలో శ్రీపద్మనాభ స్వామి ఆలయం, అజీమల ఆలయం, కోవలం బీచ్ తదితర సుందరమైన నగరాలు పలు సుందరమైన ఆలయాలు చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడు రోజులకు ఒక మనిషికి రూ.64,520లు, ఇద్దరు అంతకంటే ఎక్కువైతే తగ్గుతుందని వివరించారు. బయలుదేరు నుంచి వచ్చినంత వరకు మొత్తం ఖర్చు టూరిజం శాఖ భరిస్తుందని తెలిపారు. అలాగే మ్యాజికల్ మేఘాలయ ఆరు రాత్రులు ఏడు పగలు ఫిబ్రవరి 12 నుంచి 18 వరకు పలు పుణ్యక్షేత్రాలు ప్రత్యేక టూరిజం రైలు బయలుదేరుతుందని వివరించారు. మేఘాలయలో గౌహతిలో కామఖ్య టెంపుల్, బాలాజీ టెంపుల్, చిరపుంజి జలపాతం, గుహలో, ఎలిఫెంటా జలపాతం, లివింగ్ రూట్ బిజీ డాకి సరస్సు, నేషనల్ పార్కుతో పాటు పలు పుణ్యక్షేత్రాలు చూపించబడునని వివరించారు. ఈ ఎయిర్ ప్యాకేజ్ విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. ఈ ఏడు రోజుల టూర్ కోసం రూ.63,635లు నిర్ణయించడం జరిగిందని, ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది అయితే చార్జీలో మినహాయింపు ఉంటుందని వివరించారు. మిగతా వివరాల కోసం చందన్‌కుమార్ 9550166168, 9281495847 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

## మండల స్థాయి ఎస్ఎంసి శిక్షణ కార్యక్రమం

ఇచ్ఛాపురం, జనవరి 2 ప్రభాతవార్త



ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసి చైర్మన్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖాధికారులు కె.అప్పారావు, ఎస్.విశ్వనాధంల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 70 మంది ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్‌లు పాల్గొన్నారు. ఎస్ఎంసి చైర్మన్లు పాఠశాలలకు, విద్యార్థులు తల్లిదండ్రులకు వారధిగా ఉండాలని ఎంఈఓలు కోరారు. ఎస్ఎంసి సభ్యులకు కమిటీ ఏర్పాటు, విధులు, బాధ్యతలు, బాలలు హక్కులు పరిరక్షణ, సమావేశాలు నిర్వహణ, విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌పి కె.సాయిరాం, డిఆర్‌పిలుగా బి.శంకరం, బి.సత్యానందం, కె.చంద్రశేఖర్, ఎస్ఎంసి, డిఆర్‌పిలుగా జి.వెంకటరమణ, బి.దొరబాబులు వ్యవహరించారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషి చేయండి

వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త



పాఠశాల అభివృద్ధికి ప్రణాళికలతో ముందుకెళ్లి కృషి చేయాలని డిఆర్‌పిలు ఎ.వెంకటరావు, ఎ.శ్రీహరినాయుడు, ఆర్.ధనుంజయనాయుడులు అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసి చైర్మన్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. బాలల హక్కులను పరిరక్షించాలని పాఠశాలలో సామాజిక తనిఖీలు నిర్వహించాలని, పాఠశాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యాన్ని కల్పించాలని, సమకాలీన సమస్యలను పరిష్కరించాలని వారన్నారు. ఈ సందర్భంగా పాటశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు విధులు, బాధయతలు గురించి శిక్షణ కార్యక్రమంలో విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ కె.గోవిందరావు కె.జనార్ధనరావులు సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 62 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్లు, ఎంఆర్‌సి, సిఆర్‌ఎంటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రోగాలు బారిన పడకుండా చూడాలి

రేగిడి, జనవరి 2 ప్రభాతవార్త



మండలంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించి టాయిలెట్ మెటీరియల్‌లను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో గురువారం మండల విద్యాశాఖ అధికారులు వరప్రసాదరావు, ఎరకయ్యలు పంపిణీ చేపట్టారు. మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం వీటిని పంపిణీ చేయడం జరిగిందని వీటిని అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండడం వలన విద్యార్థులు రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాఉలు ఆనందరావు, ఉపాధ్యాయులు వీరబబ్రహ్మం, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ పోస్టుల ఎంపికకు ధరఖాస్తులు స్వీకరణ

### -ధరఖాస్తుల స్వీకరణకు ఆఖరు తేదీ జనవరి 23 -జనవరి 31న హాల్ టికెట్ జారీ, ఫిబ్రవరి 5న రాత పరీక్ష -ఫిబ్రవరి 9న మౌఃక పరీక్ష -107 పోస్టులకు నోటిఫికేషన్ జారీ -రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష వెల్లడి

శ్రీకాకుళం, జనవరి 2 ప్రభాతవార్త



శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ పరిధిలో చౌక ధరల దుకాణాల డీలర్ పదవికి అభ్యర్థుల ఎంపికకు ధరఖాస్తులు స్వీకరిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సాయి ప్రత్యూష గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 107 చౌక ధరల దుకాణం డీలర్ పదవికి 2వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయగా ధరఖాస్తులు స్వీకరణకు జనవరి 23న సాయంత్రం 5 గంటల్లోపు అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. హాల్ టిక్కెట్లు జనవరి 31న జారీ చేయడం జరుగుతుందని, రాతపరీక్ష ఫిబ్రవరి 5న ఉంటుందన్నారు. రాత పరీక్ష ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (పురుషుల) ఉంటుందని, ఫిబ్రవరి 9న మౌఖిక పరీక్ష/ఇంటర్వ్యూ ఆర్డీఓ, శ్రీకాకుళం కార్యాలయంలో ఉంటుందని వెల్లడించారు. రాత పరీక్ష ఇంటర్వ్యూ చౌక ధరల దుకాణాలలో నిర్వహించే రికార్డులు ఈ-పిడిఎస్, ఎస్‌సి, ఈ-పిఓఎస్, ఎండియు తదితర వాటిపై ఉంటుందని చెప్పారు. మౌఖిక పరీక్షకు ఇంటర్వ్యూకు 100మార్కులు ఉంటాయన్నారు. ఎంపికైన అభ్యర్థికి పైన పేర్కొన్న విధంగా కనీసం 40/100 మార్కులు సాధించాలని పేర్కొన్నారు. రాత పరీక్ష 80 మార్కులకు ఉంటుందని వివరించారు. కనీసం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ నిర్వహించిన ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణత పరిగణించబడుతుందన్నారు. కనీస సాధారణ విద్యార్హత కలిగిన అభ్యర్థి ఎవరూ ధరఖాస్తు చేయని యెడల బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ నిర్వహించిన పరీక్షలో విఫలమైన అభ్యర్థులను ఖాళీకి ధరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు 18 సంవత్సరాలు వయసు నిండి ఉండాలి, ధరఖాస్తు తేదీ నాటికి 40 ఏళ్లు దాటకూడదని, చౌక ధరల దుకాణం ఉన్న గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ పరిధిలోనే అభ్యర్థి నివాసమై ఉండాలని పేర్కొన్నారు. పిహెచ్ అభ్యర్థి అయినచో చౌక ధరల దుకాణం ఉన్న మండలంలో నివాసి అయి ఉండాలని వివరించారు. మొత్తం 112 పోస్టులు ఖాళీ ఉండగా ఆముదాలవలస మండలంలో 8 పోస్టులు, బూర్జ మండలంలో 3 పోస్టులు, ఎచ్చెర్ల మండలంలో 5 పోస్టులు, జి.సిగడాం మండలంలో 5 పోస్టులు, జలుమూరు మండలంలో 3 పోస్టులు, లావేరు మండలంలో 15 పోస్టులు, నరసన్నపేట మండలంలో 12 పోస్టులు, పోలాకి మండలంలో 12 పోస్టులు, పొందూరు మండలంలో 16 పోస్టులు, రణస్థలం మండలంలో 10 పోస్టులు, సరుబుజ్జిలి మండలంలో 4పోస్టులు, శ్రీకాకుళం మండలంలో 14 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. మొత్తం 107 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. 5పోస్టులు కోర్టులో ఉన్నట్లు వివరించారు.

3-1-TERA PAGE 8.qxd:3-1-TERA PAGE 8.qxd 1/1/02 6:43 AM Page 1



# మలయాళంలో భారీ ప్రాజెక్ట్ అనౌన్స్

గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా మలయాళంలో ఓ హ్యూజ్ మూవీని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ఆవేశం ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్‌తో మంజుమ్మెల్ బాయ్స్ చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా, నిర్మాత వెంకట్ కె నారాయణ మాట్లాడుతూ, భాషలకు అతీతంగా ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనేది మా సంస్థ లక్ష్యం.



ఈ క్రమంలోనే మల యాళ చిత్ర పరిశ్రమ లోకి భారీ చిత్రాన్ని తీసుకురాబోతు న్నాం. మా సంస్థ నుంచి ప్రేక్షకులు ఆశించే హై క్వాలిటీ మూవీని టాలెంటెడ్ టీమ్‌తో కలిసి నిర్మించనున్నాం అన్నారు. డైరెక్టర్‌చిదంబరం మాట్లాడుతూ, ఇలాంటి గొప్ప మూవీ కోసం నేను ఎదురు చూస్తు న్నాను. ప్యాషనేట్ టీమ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. మా విజన్‌ను త్వరలోనే ప్రేక్షకులకు చూపించేందుకు సిద్ధమవుతున్నాం అన్నారు. స్క్రిప్ట్ అందించిన జితూ మాధవన్ మాట్లా డుతూ, నా మనసుకు దగ్గరైన కథ ఇది. ఇలాంటి బ్యూటి ఫుల్ టీమ్‌తో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ప్రేక్షకులకు ఒక మంచి మూవీని అందిస్తామని చెప్పగలను అన్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంధించిన కాస్టింగ్, రెగ్యులర్ షూటింగ్ వివరాలు మూవీ మేకర్స్ వెల్లడించనున్నారు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: వివేక్ హర్షన్, డీపీవో: షైజు ఖాలిద్, మ్యూజిక్: సుషిన్ శ్యామ్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), రచన: జితూ మాధవన్, నిర్మాతలు: వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్, దర్శకత్వం: చిదంబరం.

# యూట్యూబ్‌ని షేక్ చేస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సాంగ్స్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. విడుదలైన మూడు పాటలు సెన్సేషన్ క్రియేట్ చేశాయి. భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేసిన గోదారి గట్టు, మీను, బ్లాక్ బస్టర్ పొంగల్ ట్రాక్స్ యూట్యూబ్, అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్‌లో మోత మోగిస్తున్నాయి. బ్లాక్‌బస్టర్ పొంగల్ సాంగ్ ప్రస్తుతం 3వ స్థానంలో ఉంటూ పండగ వైబ్ ని రెట్టింపు చేసింది. మీను సాంగ్ 6వ స్థానంలో ఆడియన్స్ అలరిస్తోంది. విడుదలైనప్పటి నుంచి టాప్ ట్రెండింగ్‌లో వున్న గోదారిగట్టు సాంగ్10వ స్థానంలో అదరగొడుతోంది. ఈ మూడు పాటలకు 85 మిలియన్ల వ్యూస్ దాటాయి, ఈ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్ పాటలకున్న పాపులారిటీని తెలియజేస్తున్నాయి. సాంగ్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఫ్యాన్స్ డ్యాన్స్ కవర్‌లు, రీల్స్‌లో కూడా టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. ఈ మూడు పాటలు 100 మిలియన్ వ్యూస్‌కి చేరువయ్యాయి. సెన్సేషనల్ హిట్‌గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం ఆల్బమ్ ఈ సీజన్‌లో మోస్ట్ సెలబ్రేటెడ్ ఆల్బమ్‌గా అదరగొట్టింది. ఈ మూవీలో వెంకటేష్ ఎక్స్ కాప్ గా, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియో గ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.



తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్ మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్ సంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ: సమీర్ రెడ్డి.



# 'పినాక' టైటిల్ టీజర్ లాంచ్

గోల్డెన్ స్టార్ గణేష్ అప్ కమింగ్ మూవీ 'పినాక' మోస్ట్ అవైటెడ్ టీజర్ రిలీజైయింది. టీజర్ అభిమానులను, ప్రేక్షకులను ఆశ్చర్య పరిచే విజువల్ ట్రీట్‌ను అందిస్తోంది. ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, గోల్డెన్ స్టార్ గణేష్ క్షుద్ర, రుద్రగా స్టన్నింగ్ న్యూ అవాతర్‌లో తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ బి. ధనంజయ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మైల్ స్టోన్ 49వ ప్రాజెక్ట్ (పిఎంఎఫ్49) కన్నడ సినిమాని రీడిఫైన్ చేయనుంది. కన్నడ సినిమాలో మునుపెన్నడూ లేనివిధంగా గ్రిప్పింగ్ స్టోరీలైన్, విజువల్ స్పెక్లింగ్‌తో బ్లాక్ మ్యాజిక్ ఎలిమెంట్స్‌తో కూడిన గ్రాండ్ పీరియాడిక్ డ్రామాని టీజర్ పరిచయం చేసింది. బ్రెత్ టేకింగ్ వీఎఫ్ఎక్స్, అత్యాధునిక విజువల్స్‌తో, పినాక ఒక కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేసింది, రాంపేజ్ ఆఫ్ క్షుద్ర పోస్టర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో ప్రసిద్ధి చెందిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, హై క్యాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను నెక్స్ట్ లెవల్‌కి చేర్చాలనే విజన్‌కి ఈ ప్రాజెక్ట్ నిదర్శనంగా ఉండబోతోంది.

# '1000 కోట్లు' రీ రికార్డింగ్

మోహన్ లాల్ హీరోగా శ్రీకర్ మూవీ మేకర్స్ పతాకంపై కాసుల రామకృష్ణ (శ్రీధర్), శ్రీకరగుప్త, సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం '1000 కోట్లు'. గతంలో 100 కోట్లు వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన కాసుల రామకృష్ణ ప్రస్తుతం '1000 కోట్లు' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుత ఈ చిత్రం కేరళలో డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం రీ రికార్డింగ్





జరుపుకుంటుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత కాసుల రామకృష్ణ మాట్లాడుతూ, మలయాళంలో సూపర్ హిట్ అయిన చిత్రాన్ని తెలుగులో 1000 కోట్లు పేరుతో విడుదల చేయుటకు సన్నాహాలు చేస్తున్నాము. మోహన్ లాల్ సరసన కావ్య మాధవన్ హీరోయిన్‌గా నటిస్తుంది. మరో విశేషమేమిటంటే ప్రముఖ సీనియర్ ఆర్టిస్ట్ నాగ మహేష్ మోహన్ లాల్‌కు వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఈ చిత్రానికి ప్రముఖ పీఆర్ ఓ వీరబాబు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. రీ రికార్డింగ్ కార్యక్రమాలు ముగించుకుని చిత్రాన్ని జనవరి ఎండింగ్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం. అని అన్నారు. మోహన్ లాల్, కావ్య మాధవన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాతీష్ వేగ, డిఓపి: ప్రదీప్ నాయర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాసింశెట్టి వీరబాబు, నిర్మాతలు: కాసుల శ్రీకర్ గుప్తా, కాసుల రామకృష్ణ, దర్శకత్వం: జోషి.




# 'హిట్: ది థర్డ్ కేస్' పోస్టర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్, యాక్షన్ థ్రిల్లర్ హిట్: ది థర్డ్ కేస్. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నాని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు, కొద్ది రోజుల క్రితం కాశ్మీర్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన న్యూ ఇయర్ పోస్టర్‌లో నాని రా అండ్ పవర్‌ఫుల్ లుక్ లో కనిపించారు. ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ నాని పోషిస్తున్న అర్జున్ సర్కార్ పాత్ర ఫెరోషియస్ నేచర్‌ని తెలియజేస్తుంది. అర్జున్ బొటన వేలుపై కనిపించే గాయం అతని బాటిల్స్‌ని సూచిస్తుంది, నెరిసిన జుట్టు క్యారెక్టర్‌ని డెప్త్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈఅద్భుతమైన పోస్టర్ అర్జున్ సర్కార్ జర్నీ, అతని ట్రాన్స్ పర్మేషన్‌పై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో శ్రీనిధిశెట్టి కథానాయికగా నటిస్తోంది. ఈ మూవీకి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సానుజాన్‌వర్గీస్ డీవోపీ, మిక్కీ జె.మేయర్ సంగీతం, కార్తీక శ్రీనివాస్ ఆర్, ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. ఈ మూవీ మే1, 2025న థియేటర్లలోకి రానుంది.



# పెద్ద విజయాన్ని అందుకుంటున్న 'డ్రింకర్ సాయి'

ఇయర్ ఎండ్‌లో చిన్న చిత్రంగా రిలీజై పెద్ద విజయాన్ని సాధించింది డ్రింకర్ సాయి మూవీ. ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మంచి వసూళ్లు దక్కుతున్నాయి. ప్రేక్షకుల ఆదరణ చూసి స్మాల్ ఫిల్మ్ బిగ్ హిట్ అంటూ అటు ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. డ్రింకర్ సాయిలోని కథా కథనాలు మేకింగ్ అటు మాస్, ఇటు క్లాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్నాయి. సినిమాలోని ఎమోషన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది. తెలంగాణతో చూస్తే ఏపీలో ఈ మూవీకి ఎక్కువగా కలెక్షన్స్ వస్తున్నాయి. రూరల్ ఏరియాల్లో సైతం ఇంప్రెసివ్ కలెక్షన్స్ అందుకుంటోంది డ్రింకర్ సాయి సినిమా. ఫన్ ఎలిమెంట్స్, లవ్ స్టోరీ, సూపర్ హిట్ మ్యూజిక్, ఫైట్స్..ఇవన్నీ ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటున్నాయి. డ్రింకర్ సాయి చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. గత నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన డ్రింకర్ సాయి సినిమా యునానమస్‌గా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్: రాజు వైజాగ్, వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్ ఆర్ట్: లావణ్య వేములపల్లి కొరియోగ్రఫీ: భాను, మోయిన్ డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్, లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమల శెట్టి.



# 'పాంచ్ మినార్' ఫస్ట్ లుక్ రిలీజ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో ఓ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ రూపొందుతోంది. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్ పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. అందరికీ న్యూ ఇయర్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు. ఈ మూవీకిపాంచ్ మినార్ అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు. టైటిల్ ఫాంట్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. హీరో రాజ్ తరుణ్ కార్ టాప్‌పై రిలాక్స్ అవుతున్నట్లు ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. చెక్ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి ఎనర్జిటిక్ లుక్ లో కనిపించారు రాజ్ తరుణ్. కార్ పై ఓపెన్ చేసి సూట్ కేస్ నుంచి డబ్బు గాల్లోకి ఎగరడం ఇంట్రస్టింగ్‌గా వుంది. మోషన్ పోస్టర్ లో ప్రజెంట్ చేసి థీమ్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో రాశి సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి ఆదిత్య జవ్వాది డీవోపీ. ప్రవీణ్ పూడి ఎడిటర్. బేబీ సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: రాజ్ తరుణ్, రాశి సింగ్, అజయ్ ఘోష్, బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి, నితిన్ ప్రసన్న, రవి వర్మ, సుదర్శన్, కృష్ణ తేజ, నంద గోపాల్, ఎడ్విన్ లక్ష్మణ్ మీసాల, జీవా, అజీజ్ తదితరలు, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: కనెక్ట్ మూవీస్ ఎల్ ఎల్పి, సమర్పణ: గోవింద రాజు రచన, దర్శకత్వం: రామ్ కడుముల నిర్మాతలు: మాధవి, ఎంఎస్ఎం రెడ్డి, సంగీతం: శేఖర్ చంద్ర, డీవోపీ: ఆదిత్య జవ్వాది,ఎడిటర్: ప్రవీణ్ పూడి, ఆర్ట్ డైరెక్టర్: బేబీ సురేష్ భీమగాని, డైలాగ్స్: గోరిజాల సుధాకర్, కోడైరెక్టర్స్: పుల్లారావు కొప్పినీడి, టి రాజా రమేష్, పీఆర్వో: వంశీ శేఖర్.



# బ్లాక్ డ్రెస్‌లో కృతి మెస్మరైజింగ్

హిందీలో ఈమె చేసిన సినిమాలు కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నటిగా ఈమెకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి.

బ్లాక్ డ్రెస్‌లో కృతి మెస్మరైజింగ్ సరిగ్గా పదేళ్ల క్రితం మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. తెలుగులో మొదటి సినిమా నిరాశపరచడంతో పెద్దగా ఆఫర్లు సొంతం చేసుకోలేక పోయింది. ఆ తర్వాత చేసిన సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అయితే లక్కీగా ఈ అమ్మడికి బాలీవుడ్‌లో సూపర్ హిట్ సినిమాలు పడ్డాయి. హిందీలో ఈమె చేసిన సినిమాలు కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నటిగా ఈమెకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి. అందుకే బాలీవుడ్‌లో గత పదేళ్లుగా వెనక్కి తిరిగి చూసుకోకుండా దూసుకు పోతుంది. తెలుగులో చాలా సంవత్సరాల తర్వాత ప్రభాస్‌కి జోడీగా ఆదిపురుష్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆదిపురుష్ సినిమా హిందీలో రూపొందినా తెలుగు ప్రేక్షకుల ముందుకు ఆ సినిమాతో మరోసారి కృతి సనన్ వచ్చింది. సీత పాత్రలో ఆమె నటించడం ద్వారా ఆమెపై చాలా మంది మరింత గౌరవంను అభిమానంను పెంచుకున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడికి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హాలీవుడ్ స్టార్స్‌కి ఏమాత్రం తగ్గకుండా సోషల్ మీడియాలో ఫాలోయింగ్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు అందాల ఆరబోత విషయంలోనూ అదే కొనసాగిస్తూ దూసుకు పోతుంది. మరో వైపు ఈ అమ్మడు ఆకట్టుకునే అందంతో ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో కృతి సనన్ అందమైన ఫోటో వైరల్ అవుతోంది. ఒక పార్టీలో సన్ సెట్ సమయంలో తీసుకున్న ఈ ఫోటోలో కృతి మెరిసి పోతుంది. బ్లాక్ డ్రెస్‌లో కృతి సనన్ కనీసం చూపు తిప్ప నివ్వడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే, నిజంగా కృతి మెస్మరైజింగ్ బ్యూటీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన సూర్యాస్తమయం సమయంలోనూ ఈ అమ్మడు అంత కంటే ఎక్కువ అందంగా కనిపించడం ఈమెకే చెల్లింది. విభిన్నమైన మేకోవర్‌తో కృతి గతంతో పోల్చితే మరింత అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుంది అంటూ కొందరు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. 2024లో మూడు



సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతిసనన్ కొత్తగా ప్రస్తుతం చేస్తున్న సినిమాలు ఏమీ లేవు. కానీ కచ్చితంగా ఈ యేడాదిలోనూ ఆమె నుంచి మూడు నాలుగు సినిమాలు వస్తాయంటూ ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ప్రస్తుతం చర్చలు జరుగుతున్న సినిమాలను వెంటనే మొదలు పెట్టి ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తుందా అనేది చూడాలి. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌లను తన కెరీర్‌లో దక్కించుకున్న ఈ అమ్మడు.

# సిడ్నీ మ్యాచ్‌కి వరుణుడి అడ్డంకి

## నేడు టెస్ట్ మ్యాచ్ భారత్‌కు కీలక పరీక్ష




**ఢిల్లీ:** వర్షం ప్రభావంతో సిడ్నీ టెస్ట్ కష్టాల్లో పడే అవకాశం ఉంది. సిడ్నీ టెస్ట్ వేదికపై వాతావరణం గడ్డు పరీక్షగా నిలుస్తుందని తెలుస్తోంది. ప్రధానంగా నాల్గవ, ఐదవ రోజులు ముఖ్యంగా ఆటకు ఆటంకం కలిగించనున్నాయి. ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో టీమ్‌ఇండియా, ఆస్ట్రేలియా మధ్య చివరి టెస్టు ఈ నెల 3వ తేదీన ప్రారంభమవుతోంది. ఈ టెస్ట్ భారత్‌కు కీలకమైనది. ఈ మ్యాచ్ గెలవడమే వారికి సిరీస్‌ను డ్రా చేయడమేకాక, వచ్చే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవడానికిటీమ్‌ఇండియాకు చావో రేవో సమరం అవుతుంది. కానీ ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. వరసగా నాల్గవ, ఐదవ రోజులు వర్షం ప్రభావానికి గురయ్యే అవకాశముందని విజ్డెన్ నివేదిక తెలిపింది. ఈ మ్యాచ్ జేన్ మెక్‌గ్రాత్ డే సందర్భంగా ప్రత్యేకంగా జరగనుంది, ఇది క్యాన్సర్ అవగాహనకు మద్దతుగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం. బిబిసి వాతావరణ నివేదికల ప్రకారం, తొలి రోజు తక్కువ మేఘాలు ఉండగా, రెండవ రోజు ప్రకాశవంతమైన ఆకాశం కనిపిస్తుంది. అయితే నాల్గవ రోజున సాయంత్రం నుంచి వర్షం ప్రారంభమవుతుందనీ, ఐదవ రోజు ఇది మరింత తీవ్రంగా ఉండనుందని అంచనా. ఇదిలా ఉండగా, భారత్ జట్టు ప్రధాన బ్యాటర్లయిన రోహిత్, కోహ్లి, రిషబ్ పంత్ రాణించడంలో విఫలమవడంతో, జస్ప్రీత్ బుమ్రా అద్భుత బౌలింగ్ చేసినప్పటికీ, జట్టు మొత్తం ప్రదర్శన లోపించింది. మరోవైపు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. అలాగే టీమ్ ఇండియా మూడో స్థానంలో నిలిచింది. ఈ మూడు జట్లలో రెండు జట్లు ఈసారి ఫైనల్ ఆడడం దాదాపు ఖాయం. ప్రధానంగా భారత్ జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది.

# శ్రీలంకకు తప్పిన క్లీన్‌స్వీప్ గండం

## నామమాత్రపు మ్యాచ్‌లో కివీస్‌పై గెలుపు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో క్లీన్‌స్వీప్ గండం నుంచి శ్రీలంక తప్పించుకుంది. గురువారం నెల్సన్ వేదికగా జరిగిన నామమాత్రమపు మ్యాచ్ లో ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠ రేపింది. చివరకు ఏడు పరుగుల స్వల్ప తేడాతో శ్రీలంక విజయం సాధించింది. కుశాల్ పెరీరా విధ్వంసక శతకంతో దుమ్ము లేపగా, చరిత్ అసలంక ఆల్ రౌండ్ ప్రదర్శనతో రాణించడంతో లంక గట్టెక్క గలిగింది. మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడేందుకు శ్రీలంక న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా మొదట టీ20లు జరుగగా, తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన న్యూజిలాండ్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో నామమాత్రపు మ్యాచ్‌లో పర్యాటక లంక ఆతిథ్య కివీస్ జట్టుకు ఊహించని షాకిచ్చింది. సాక్స్‌టన్ ఓవెల్ మైదనాంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించిన ఓపెనర్లు పాతుమ్ నిసాంక (14), కుశాల్ మెండిస్ (22) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. అయితే, వన్డౌన్ బ్యాటర్ కుశాల్ పెరీరా మాత్రం ఆకాశమే హద్దుగా చెలరేగి కివీస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడు. కేవలం 46 బంతుల్లోనే 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 219కి పైగా స్ట్రైక్‌రేటుతో 101 పరుగులు సాధించాడు. తద్వారా శ్రీలంక తరఫున అంతర్జాతీయ టీ20లలో ఫాస్టెస్ట్ సెంచరీ (44 బంతుల్లో) నమోదు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఇక మిడిలార్డర్‌లో అవిష్క ఫెర్నాండో (17) విఫలమైనా, చరిత్ అసలంక (46) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మిగిలిన వాళ్లలో భనుక రాజపక్స, చమిందు విక్రమసింఘే చెరో ఆరు పరుగులతో ఆఖరివరకు అజేయంగా నిలిచారు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి శ్రీలంక 218 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ, జాకబ్ డఫీ, జకారీఫౌల్క్స్, మిచెల్ సాంట్నర్, డారిల్ మిచెల్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఘనంగానే ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. ఓపెనర్లలో టిమ్ రాబిన్సన్ (37) ఫర్వాలేదనిపించగా, రచిన్ రవీంద్ర (69) అర్ధ శతకంతో రాణించాడు. కానీ వీరిద్దరు ఔటయిన తర్వాత కివీస్ ఇన్నింగ్స్ గాడి తప్పింది. వన్‌డౌన్‌లో వచ్చిన మార్క్ చాప్మన్ (9), గ్లెన్ ఫిలిప్స్ (6) పూర్తిగా విఫలమయ్యారు. అయితే డారిల్ మిచెల్ (35) ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా, నువాన్ తుషార అతడికి చెక్ పెట్టాడు. మిగతా వాళ్లలో మిచెల్ హే (8), మైకేల్ బ్రాస్వెల్ (1) విఫలమయ్యారు. ఆఖర్లో సాంట్నర్ (14), జకారీ ఫౌల్క్స్ (21) మెరుపులు మెరిపించినా విజయానికి కివీస్ ఏడు పరుగుల దూరంలో నిలిచిపోయింది. 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 211 పరుగులే చేయగలిగింది.




# ఆసిస్ టెస్టు తర్వాత ప్రక్షాళన!

## కెప్టెన్, ప్రధాన కోచ్‌లపై కీలక నిర్ణయం

### గౌతమ్ గంభీర్‌కు బిసిసిఐ డెడ్‌లైన్



**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో చివరి టెస్టు తర్వాత టీమ్‌ఇండియాలో ప్రక్షాళన సీజన్ ప్రారంభంకానుంది. రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్‌ల జోడీ సంయుక్తంగా టీమ్‌ఇండియా నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు గెలిచిన దానికంటే ఎక్కువగా ఓడిపోయింది. వీరిద్దరి నాయకత్వంలో టీమిండియా ఇప్పటి వరకు చరిత్రలో ఇంత చెత్త పదర్శన ఎప్పుడు చేయలేదు. లంకలో వన్డే సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌ను చవిచూసిన రోహిత్ సేన, న్యూజిలాండ్‌పై స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఆస్ట్రేలియాలో టీమిండియా చెత్త ప్రదర్శనపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) గరం గరంగా ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో టీమిండియా జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాడు. మెల్‌బోర్న్ టెస్టు సందర్భంగా రోహిత్ శర్మ కెప్టెన్సీ రిటైర్‌మెంట్ గురించి ఆయన చర్చించినట్లు తెలిసింది. ఈ నెల 3 నుండి ప్రారంభమయ్యే సిడ్నీ టెస్టులో రోహిత్ టీమిండియా కెప్టెన్‌గా కనిపిస్తాడు. అతను జట్టులో ఆడటం ఖాయంగా కనిపిస్తుంది. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత రోహిత్ సారథ్యంలో జట్టు ప్రదర్శన, టెస్టు జట్టులో అతని స్థానం, రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతుంది. అయితే ఇంతటి కీలకమైన ఈ సిరీస్ మధ్యలో తొందరపడి ఎలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని అందరూ సిరీస్ ముగిసే వరకు వేచి చూస్తున్నారని సమాచారం. రాహుల్ ద్రవిడ్ తర్వాత టీమిండియా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్ నాయకత్వంలో భారత జట్టు శ్రీలంకలో వన్డే సిరీస్‌ను కోల్పోయింది. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్ విజయంతో పాటు, గెలిచిన దానికంటే ఎక్కువ ఓడిపోయింది. అంతే కాకుండా ఆస్ట్రేలియా టూర్ మధ్యలో టీమిండియా అనుభవజ్ఞుడైన స్పిన్నర్ అశ్విన్ హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడంతో జట్టులో ఏది సరైనదో అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిజిటి టెస్ట్ సిరీస్‌కు జట్టు ఎంపికపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. అయితే అశ్విన్ నిర్ణయంలో భారత జట్టు ప్రధాన కోచ్ పాత్ర లేదని తెలుస్తుంది. గంభీర్‌ను పరిమిత ఓవర్లకు కోచ్‌గా కొనసాగిస్తూనే టెస్టు ఫార్మాట్‌కు మరొకరిని తీసుకొచ్చే పనిలో బీసీసీఐ ముందుకు వెళ్లే అవకాశం ఉందని సమాచారం. త్వరలో బోర్డుకు శాశ్వత సెక్రటరీ రాబోతున్నాడని, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ప్రదర్శన మెరుగుపడకుంటే గంభీర్‌ను తొలగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమై మార్చి 9 వరకు కొనసాగుతుంది. అంటే జనవరి 1 నుంచి మార్చి 9 వరకు పరిస్థితిని మార్చేందుకు గంభీర్‌కు ఇంకా 68 రోజుల సమయం మాత్రమే ఉంది.







# ఇంగ్లండ్‌తో టి20 సిరీస్


## భారత్ జట్టులో స్వల్ప మార్పులు

**ఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఈ నెల 3 నుంచి ఆస్ట్రేలియాతో భారత్ ఆఖరి టెస్టు ఆడనుంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్ టీమ్ ఇండియా టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్‌లో భాగంగా ఇరు జట్లు మొత్తం 5 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ ఆడుతోంది. ఆ తర్వాత స్వదేశానికి చేరుకుంటుంది. ఆ తర్వాత స్వదేశానికి వచ్చి ఇంగ్లండ్ తో తలపడనుంది. భారత పర్యటనలో భాగంగా ఇంగ్లండ్ టీమ్ టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. టీ20 సిరీస్ లో మొత్తం 5 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనుంది. ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 2 వరకు టీ20 సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు జరిగే వన్డే సిరీస్ జరగనుంది. కాగా డిసెంబర్ 22న భారత పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. రెండు సిరీస్‌లకు జోస్ బట్లర్ ఇంగ్లండ్‌కు నాయకత్వం వహించనున్నాడు. అయితే ఇంగ్లండ్ తో సిరీస్ కోసం భారత్ క్రికెట్ బోర్డు సెలక్షన్ కమిటీ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ టీ20 జట్టుకు రెగ్యులర్ కెప్టెన్. కాబట్టి టీ20 సిరీస్‌కు అతనే సారథిగా ఉండనున్నాడు. అయితే సెలక్షన్ కమిటీ ఏ కొత్త ముఖాలకు అవకాశం ఇస్తుంది? ఎవరు పునరాగమనం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వచ్చే వారంలో భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఇందులో నితీశ్ కుమార్, తిలక్ వర్మలకు కచ్చితంగా స్థానం లభించే అవకాశముంది. ఇక ఇంగ్లండ్‌తో జరిగే మొదటి మ్యాచ్ ఈ నెల 22నఈడెన్ గార్డెన్స్‌లోను, రెండవ మ్యాచ్ 25న చెన్నై, మూడవ మ్యాచ్, 28న రాజ్‌కోట్, నాల్గవ మ్యాచ్ 31న పూణె, ఐదవ మ్యాచ్ ఫిబ్రవరి 2న ముంబైలో జరగనున్నాయి. కాగా ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌కు భారత జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అవేష్ ఖాన్, యష్ దయాల్ ఉండే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్ (కెప్టెన్) రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్స్, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, జేమీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, మార్క్ వుడ్ ఉంటారు.

# వాణిజ్యం

# అన్య పాలిటెక్ బంపర్ లిస్టింగ్

**ముంబై, జనవరి 2:** అన్య పాలిటెక్ అండ్ ఫెర్టిలైజర్ ఎస్ఎమ్ఈ కేటగిరీలో ఐపీవో కంపెనీ షేర్లు గురువారం ఎన్ఎస్ఈలో 22శాతం ప్రీమియం లిస్టింగ్ నమోదు చేశాయి. దీంతో ఒక్కో షేరు రూ.17.10 రేటు వద్ద గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాయి. అయితే లిస్టింగ్ తర్వాత కూడా కంపెనీ షేర్లను కొనుగోలు చేయటం కోసం ఎగబడటంతో స్టాక్ 5 శాతం అప్పర్ సర్క్యూట్ ధర రూ.17.95కి ఇంట్రాడేలో తాకింది. ఈ ఐపీవో ఇష్యూ నుంచి భారీగా సబ్ స్క్రిప్షన్ చూసింది. పెట్టుబడిదారుల కోసం తెరచి ఉన్న మూడు రోజుల కాలంలో 440 కంటే ఎక్కువ రెట్లు దరఖాస్తులను పెట్టుబడిదారుల నుంచి అందుకుంది. అన్యా పాలిటెక్ కంపెనీ ఐపీవో డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 30 వరకు పెట్టుబడిదారులకు బెట్టింగ్ వేసేందుకు అందుబాటులో ఉంచబడింది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.44.80 కోట్లను విజయవంతంగా సమీకరించింది. పూర్తిగా ఫ్రెష్ ఇష్యూగా వచ్చిన కంపెనీ ఐపీవో ఇందుకోసం 320 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేసింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.1314గా నిర్ణయించింది. లాట్ పరిమాణాన్ని 10,000 షేర్లుగా నిర్ణయించటంతో రిటైల్ పెట్టుబడిదారులు ఒక లాట్ కొనుగోలు కోసం కనీసం రూ.1.40 లక్షల షేర్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఇదేక్రమంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.12.74 కోట్లను సమీకరించింది. ఐపీవో బిడ్డింగ్ సమయంలో రిటైల్ భాగం 321.53 సార్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమ కోసం కేటాయించిన 45.68 లక్షల షేర్లకు వ్యతిరేకంగా 502.81 కోట్ల షేర్లకు బిడ్స్ వచ్చాయి. కంపెనీ వ్యాపారం.. అన్య పాలిటెక్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కంపెనీ 2011లో స్థాపించబడింది. కంపెనీ ప్రధానంగా ఎరువులు, సంచుల తయారీ వ్యాపారంలో నిమగ్నమై ఉంది. దీనికి తోడు పర్యావరణ పరిష్కారాలను కూడా అందిస్తుంది. కంపెనీ అధిక నాణ్యత గల హై డెన్సిటీ పాలిథిలిన్ పాలీప్రొఫైలిన్‌సంచులు, జింక్ సల్ఫేట్ ఎరువులను తయారు చేస్తోంది.




# రూ. 6 లక్షల కోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

**ముంబై, జనవరి 2:** చాలారోజుల తర్వాత దలాల్ స్ట్రీట్ కళకళలాడింది. అయితే నష్టాలు.. లేదంటే ఓ మోస్తరు లాభాలకే పరిమితమైన సూచీలు.. చాలా రోజుల తర్వాత భారీ లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ ఆటో, ఐటీ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. సెన్సెక్స్ ఓ దశలో 1500 పాయింట్ల మేర పెరగగా.. నిఫ్టీ దాదాపు 45లో పాయింట్లు రాణించి 24,200 మార్కుకు చేరు కుంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒకేరోజు రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.450 లక్షల కోట్లకు చేరింది. చివరికి 1400 పాయింట్లు పెరిగి 66,380 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 450 పాయింట్లు పెరిగి 24,188.65 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ బ్రాడ్ బ్యారెల్ ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారు ఔన్సు 2649 డాలర్ల వద్ద కొనసాగింది. డిసెంబర్ నెలకు సంబం ధించి ఆటోబైల్ టోకు విక్రయాలు ఇన్వెస్టర్లను మెప్పించాయి. సాధారణంగా డిసెంబర్ విక్రయాలు నెమ్మదిస్తుంటాయి. అందుకు అంచనాలు మించి విక్రయాలు నమోదు కావడం సానుకూల సెంటిమెంట్‌కు కారణమైంది. ఐషర్ మోటార్స్ 25 శాతం వార్షిక వృద్ధిని నమోదు చేయగా, మారుతీ సుజుకీ 30 శాతం వృద్ధిని కనబరిచింది. దీంతో ఐషర్ మోటార్స్ 8శాతం మేర రాణించగా, మారుతీ సుజుకీ షేరు విలువ ఐదు కంటే ఎక్కువ పెరిగింది. డిసెంబర్ త్రైసికంతో పాటు 2025లోనూ ఐటీ కంపెనీలు అనూహ్యంగా ప్రోద్బలమైన వృద్ధిని కనబరచే అవకాశం ఉందన్న సీఎస్ఏ, సిటీ బ్రోకరేజీ సంస్థల అంచనాలు ఐటీ స్టాక్‌స్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. దీంతో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా షేర్లు గురువారం రాణించాయి. డిసెంబర్ నెలకు సంబంధించి విడుదలైన జీఎస్టీ కూడా ఇన్వెస్టర్లను మెప్పించాయి. డిసెంబర్ రూ.7 శాతం వృద్ధితో 1.77 లక్షల కోట్లుగా జీఎస్టీ వసూళ్ల నమోదు కావడం, ఆర్థిక వ్యవస్థ మెరుగవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ బలంగా పుంజుకోవడంతో సూచీలు రాణిం చాయి. ముఖ్యంగా బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్‌తో పాటు హెచ్ఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది.




# మార్కెట్‌కు హ్యుండాయ్ క్రెటా 'ఇవి'

**ముంబై, జనవరి 2:** ప్రముఖకార్ల తయారీ కంపెనీ హ్యుండాయ్ మోటార్ ఇండియా క్రెటా విద్యుత్ కారును ఆవిష్కరించింది. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025 వేదికగా దీన్ని జనవరి 17న విడుదల చేయనుంది. ఈ క్రమంలో కారు రూపాన్ని, ఇతర వివరాలను వెల్లడించింది. క్రెటాఈవీ ద్వారా ఈవీ సెగ్మెంట్‌లో టాటా కర్వ్, మహీంద్రా బీఈ 6, ఎంజీ జడ్ఎస్ ఈవీ వంటి కార్లకు హ్యుండాయ్ పోటీ ఇవ్వనుంది. దేశంలో పాపులర్ కార్లలో హ్యుండాయ్ విక్రయిస్తున్న క్రెటా ఒకటి. ఇదే పేరుతో ఈవీ వెర్షన్‌ను హ్యుండాయ్ తీసుకొస్తోంది. సాధారణ క్రెటాను పోలిన డిజైన్‌తోనే క్రెటా ఈవీని తీసుకొస్తుండడం గమనార్హం. అందుబాటు ధరలో దీన్ని తీసుకొస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ కారుకు ముందువైపు ఛార్జింగ్ తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారుకు ముందు వైపు ఛార్జిర్‌పోర్ట్ ఇస్తున్నారు. డిజిటల్ కీ లెవెల్ 2 ఎడిఎఎస్, 360 డిగ్రీ కెమెరా వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్, స్మార్ట్, ప్రీమియం, ఎక్స్‌లెన్స్ వంటి నాలుగు వేరియంట్లలో ఈ కారు రానుంది. ఇక ఈ కారు ఛార్జింగ్ విషయానికొస్తే.. ఇది రెండు రకాల బ్యాటరీ ప్యాక్స్ వస్తోంది. 23 బ్యాటరీతో వస్తున్న కారు సింగిల్ ఛార్జ్390 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇక 514 బ్యాటరీ ప్యాక్ వస్తున్న కారుతో 473 కార్లు కొనుక్కోవచ్చు. డీసీ ఛార్జర్‌తో కేవలం 28 నిమిషాల్లో 10శాతం నుంచి 80 శాతం వరకు చార్జ్ చేయొచ్చు.


# ప్యాసివ్ ఫండ్స్‌పైసెబి కార్యాచరణ

**ముంబై, జనవరి 2:** ప్యాసివ్ ఫండ్స్‌ను ప్రోత్సహించే విధంగా సినీ మ్యూచువల్ ఫండ్స్ లైట్ (ఎంఎఫ్ లైట్) నిబంధనల కార్యాదరణను ప్రకటించింది. ప్యాసివ్ ఫండ్స్ విభాగంలో కొత్త సంస్థల ప్రవేశాన్ని, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల వైవిద్యాన్ని విస్తుతం చేయడమైన లక్ష్యాలు ఇందులో ఉన్నాయి. ఇండెక్స్ ఎండ్స్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫ్రెండ్స్ (ఈటిఎవిలు), ఫండ్స్ ఆఫ్ ఫండ్స్ (ఎఫివోఎఫ్) సహా ప్యాసివ్ పథకాలకు ఈ కార్యాచరణ అమలవుతుందని సెబి తెలిపింది. ప్యాసివ్ ఫండ్స్‌ను మాత్రమే నిర్వహించే సంస్థలకు అవరోధాలను తొలగించడం, మార్కెట్లో లిక్విడిటీని పెంచడం, కొత్త సంస్థల ప్రవేశాన్ని సులభతరం చేయడం ఇందులో లక్ష్యాలని పేర్కొంది. ఎంఎఫ్ లైట్ నిబంధనలు 2025 మార్చి 16 నుంచి అమల్లోకి రానున్నట్టు తెలిపింది. ప్రైవేటు ఈక్విటీ ఫండ్స్ సైతం ఎంఎఫ్ లైట్ సంస్థలకు మద్దతుగా (స్పాన్సర్) నిలవొచ్చని ప్రకటించింది. కాకపోతే కీలక స్థానాల్లోని ఉద్యోగులకు 20 ఏళ్ల అనుభవాన్ని అర్హతగా ఖరారు చేసింది. స్పానర్లకు సంబంధించి భిన్నమైన అర్హత ప్రమాణాలను నిర్ణయించింది. ఎంఎఫ్ లైట్ కార్యావరణ తొలుత దేశీ ఈక్విటీ సూచీల ఆధారిత ప్యాసివ్ ఫండ్సకు వర్తిస్తుందని తెలిపింది. యాక్టివ్ ఫండ్స్, ప్యాసివ్ ఫండ్స్ అందించే ప్రస్తుత సంస్థలు సైతం నూతన కార్యాచరణ కింద తమ ప్యాసివ్ ఫుడ్స్ పోర్ట్‌ఫోలియాను మరొక సంస్థ కింద నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. **ప్యాసీన్ ఫండ్స్ ఏమిటి?** నిఫ్టీ 50 లేదా ఎస్ అండ్ పీ 500 వంటి ఒక నిర్దిష్ట మార్కెట్ ఇండెక్స్ పనితీరును ప్రతిబింబించడాన్ని ఉద్దేశించిన పెట్టుబడి సాధనాల ప్యాసివ్ ఫండ్స్, యాక్టివ్ పండ్ల(ప్రత్యేకంగా ఫండ్ మేనేజర్ ఉండే మ్యూచువల్ ఫ్రెండ్స్) కాకుండా, ప్యాసివ్ ఫండ్స్ మార్కెట్ ఇండెక్స్‌లు ఉన్నాయి. వీటికి ఎక్కువగా నిర్వహణ ఖర్చులు అవసరం లేదు. కాబట్టి కొంత యాక్టివ్ పండ్లతో ప్రస్తుత పాసివ్ ఫండ్లు మారవచ్చు. ఇవి ఇండెక్స్‌లను అనుసరిస్తూ ఆయా విభాగాల్లోని మెరుగైన స్టాక్‌లను కలిగి ఉంటుంది. దాంతో డైవర్సిఫికేషన్ ఎక్కువగా ఉంటుంది. నష్టభయం తక్కువగా ఉంటుంది. ఎక్స్‌పెన్స్ రేషియో తక్కువగా ఉంటుంది.



# వొడాఫోన్ ఐడియా 5జి మొబైల్ సేవలు!

**ముంబై, జనవరి 2:** ప్రైవేటురంగ వొడాఫోన్ ఐడియా ఎట్టకేలకు 5జి బ్రాండెడ్ సేవలు అందించేందుకు సిద్ధమ వుతోంది. ఈ ఏడాది మార్చిలో 5జీ సేవల్ని తీసుకొస్తు న్నట్లు వొడాఫోన్ ఐడియా ప్రతినిధి ఒకరు తెలిపారు. తద్వారా దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ సేవల్ని అందిస్తున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌కు పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. మెరుగైన నెట్‌వర్క్ అనుభవంతో, తక్కువ ధరలో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని సమాచారం. టెలికాం రంగంలో నెలకొన్న త్రిముఖపోరులో మొదటినుంచి అంతంత మాత్రంగానే ఉన్న వొడాఫోన్ ఐడియా కు తేజ్ రూపంలో గట్టి సవాలు ఎదురైంది. 5జి స్పెక్ట్రమ్ను దక్కించుకున్న ఆ కంపెనీ, నిధుల కొరత కారణంగా 5జీని విస్తరించడంలో ఆలస్యం చేసింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ సేవల్ని వేగంగా విస్తరించి మరింత మంది యూజర్లను ఆకర్షించాయి. దీంతో విఐ పెద్దసంఖ్యలో యూజర్లను కోల్పోయింది. ఇప్పుడు కాస్త ఆలస్యంగానైనా 5జీ సేవల్ని తీసుకొచ్చి తన ఉనికిని కాపాడుకోవడానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఎయిర్‌టెల్,జియోతో పోలిస్తే ఎంట్రీ లెవల్ ప్లాన్లు 15 శాతం చౌకగా తీసుకురానున్నట్లు సంబంధితవర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా ప్రీపెయిడ్ యూజర్లను ఆకర్షించేందుకు డీలర్ కమీషన్లు, ప్రచార ఖర్చుల్ని పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తొలుత 75 నగరాల్లో 5జీ నెట్వర్క్ పరిచయం చేయాలని వొడాఫోన్ ఐడియా యోచిస్తోంది. అధిక డేటా వినియోగించే పారిశ్రామిక కేంద్రాలపై దృష్టిసారించనుంది.




## ఐపిఒకు రిలయన్స్ జియో

**ముంబై, జనవరి 2:** బిలియనీర్, ఇండియాలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి చెందిన టెలికాం కంపెనీ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒ ఎంట్రీకి సన్నాహాలు ప్రారంభించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో ఐపిఒ ద్వారా 35,000నుండి 40,000 కోట్ల రూపాయలను సమీకరించగలదని అంచనా. చరిత్ర సృష్టించనున్న రిలయన్స్ జియో ఐపిఒ రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒ భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపిఒగా నిరూపించనుంది, దీనిని ముఖేష్ అంబానీ 2025లో తీసుకురావచ్చు. ఈ ఐపిఒ కేవలం ఆఫర్ ఫర్ సేల్ కాంపో నెంట్ మాత్రమే కాదు, కొత్త షేర్లను జారీ చేయడం ద్వారా కూడా ఫండ్స్ సమీకరించ నుంది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ 2025 ద్వితీయార్ధంలో ఐపిఒని తీసురావాలని టార్గెట్‌గా పెట్టుకుంది. నివేదికల ప్రకారం ప్రీఐపిఒ ప్లేస్‌మెంట్‌కు సంబంధించి చర్చల దశ ప్రారంభమైంది. ప్రస్తుతం 2024 అక్టోబర్‌లో ఐపిఒ ద్వారా రూ.28000 కోట్లు సేకరించిన హ్యుండాయ్ మోటార్ ఇండియా పేరిట అతిపెద ఐపిఒ రికార్డు ఉంది. ఐపిఒలో పెట్టుబడిదారుల ఎగ్జిట్ రిలయన్స్‌జియోలో ఇన్వెస్ట్ చేసిన చాలా మంది ఇన్వెస్టర్లు ఐపిఒ నుండి ఎగ్జిట్ కావచ్చు కాబట్టి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఐపిఒలో ప్రైమరీ ఆఫర్ ఫర్ సేల్ కాంపోనెంట్ ఉండవచ్చు. రిలయన్స్ జియోలో విదేశీ పెట్టుబడిదారులకు దాదాపు 33 శాతం వాటా ఉంది. 2020లో కరోనా మహమ్మారి సమయంలో రిలయన్స్ పెట్టుబడి దారు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, కెకెఆర్ అండ్ సిల్వర్ లేక్ వంటివి కంపెనీలో సుమారు 18 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టాయి. గ్లోబల్ బ్రోకరేజ్ హౌస్ జెఫరీస్ రిపోర్ట్‌లో 2025 సంవత్సరంలో రిలయన్స్ జియోలో లిస్టింగ్ చేసే అన్ని అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. HSD/337/12-14.